Vol. VII
No. 2

28th August, 1978.
(Monday)
6 Bhadra, 1900 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 153 |
| Written Answers to Questions. (Starred) | .. 172 |
| Written Answers to Questions. (Unstarred) | .. 173 |
| Matters under Rule 329 : | |
| (1) Glut in the tobacco market. | .. 185 |
| (2) Hunger strike by Sri P V. Chalapathi Rao, M.L.C.. in support of the demands of workers of the Bharat Heavy Plates and Vessels Factory, Visakhapatnam. | .. 189 |
| Business of the House. | .. 191 |
| Calling Attention Matters : | |
| (1) Non-availability of non-language text books in Tamil, in the State. | .. 191 |
| (2) Non-availability of seats in colleges in Visakhapatnam to Intermediate Course. | .. 194 |
| Business of the House. | .. 194 |
| Papers placed on the Table : | |
| Statement on L.A.Q. *117. | .. 195 |
| Business of the House. | .. 197 |
| Annual Financial Statement (Budget) for 1978-79. | .. 199 |
| Matters under Rule 329 : | |
| (3) Law and order situation in Visakhapatnam. | .. 236 |
| (4) Law and order situation in Sabzimandi and other areas of the old city. | .. 247 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1980

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker : | .. | Sri D. Kondiah Chowdary |
| Deputy Speaker : | .. | Sri K. Prabhakar Reddy. |
| Panel of Chairmen: | .. | 1. Sri A. Eswara Reddy |
| | | 2. Smt. M. N. Vijayalakshmi Devi |
| | | 3. Sri S. Alwar Das |
| | | 4. Sri K. B. Siddayya |
| | | 5. Sri S. Sambiah |
| | | 6. Sri K. Govinda Rao |
| Secretary : | .. | Sri K. Sriramachari |
| Joint Secretary: | .. | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretary: | .. | Sri D. L. Narasimham |
| Assistant Secretaries : | .. | 1. Sri M. Ramanadha Sastry |
| | | 2. Sri S. Purnananda Sastry |
| | | 3. Sri R. N. Sharma |
| | | 4. Sri Md. Ghouse Khan. |
| | | 5. Sri T.L. Balaram |
| | | 6 Sri M. Viswanatham |
| | | 7. Sri P. Bashaiah |
| | | 8. Sri A.V.G. Krishna Murthy |
| | | 9. Sri V. S. R. Sarma |
| Chief Reporter : | .. | Sri Habeeb Abdur Rahman |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Eighteenth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 28th August, 1978

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Protected Water Supply Scheme in Villages

312—

*1447 N. Q.— Sri Bhattam Sreerama Murthy (Parvada):— Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether the Council of Ministers of State has taken a decision to implement protected water supply schemes in 3.600 villages in the State ;

(b) if so, the particulars of the Scheme ;

(c) whether the State Government will permit the educated unemployed to take up this programme under self-employment schemes ;

(d) if so, the conditions under which this programme will be carried on ; and

(e) the amount of expenditure to be incurred by the Government for this scheme ?

పంచాయితీరాజ్ శాఖా మంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) :—(ఎ) లేదండి.

(బి) నుండి (ఇ)— ఈ ప్రశ్నలకు తావు లేదు.

---

*An asterisk before the name indicates confirmation by the member.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ పథకాలు అనేక గ్రామాలలో అమలుచేస్తామని పత్రికలలో మంత్రిగారు కూడా ప్రకటించారు. 3,600 గ్రామాలలో యీ పథకం అమలు జరపబోతున్నట్లు వారు చేసిన ప్రకటన మీదనే నేను యీ ప్రశ్న వేసాను. ప్రకటన చేసిన తరువాత, యిప్పుడు లేదు అంటున్నారు, కారణమేమిటి ?

శ్రీ ఎం. బాగా రెడ్డి :—ఈ సంవత్సరం, యిన్ని గ్రామాలలో మేము యీ స్కీమ్స్ తీసుకుందామని నేను చెప్పినట్లుగా నాకైతే జ్ఞాపకం లేదు. ఐనప్పటికి, కొన్ని స్కీమ్స్ యీ సంవత్సరం తీసుకోడానికి ఆలోచిస్తున్నాం. నేను ఆ డిటెయిల్స్ చదువుతాను.

The District Collectors were requested to make such an assessment and they have reported that about 10,000 bore wells and 3,232 open wells will have to be provided at an estimated cost of Rs. 9 crores and that over and above 59 pachayat raj rigs and 89 private rigs 73 rigs will be required additionally. Proposals are under consideration of the Government to purchase rigs worth Rs. 3 crores by the Irrigation Development Corporation utilising the additional allocation of Rs. 1 crore made to the rural water supply sector during the current year as equity share out of which Rs. 2 crores worth of rigs of 4" diametre will be handed over to the panchayat raj Engineering Department for operation and maintenance and Rs. 2 crores worth of rigs of 6" diametre will be retained by Irrigation Development Corporation for attending to the drilling work in the rural areas to be allotted by Panchayat Raj department from time to time.

అధ్యక్షా, యీ సంవత్సరం సుమారు 8 కోట్ల రూపాయలు యీ డ్రింకింగ్ వాటర్ సప్లయికిగాను-రూరల్-ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయికిగాని, ప్రొవైడ్ చేయాలని అనుకుంటున్నాం. దీనితో బాటుగా యీ ఫ్లోరిన్ ఎఫెక్టెడ్ ఏరియాలో ప్రకాశం డిస్ట్రిక్టులో 126 గ్రామాలు, గుంటూరు డిస్ట్రిక్టులో 21 గ్రామాలు నల్గొండ డిస్ట్రిక్టులో 14 గ్రామాలు ! కరీంనగర్ డిస్ట్రిక్టులో 3 గ్రామాలు యీ విధంగా కొన్ని గ్రామాలలో నెదర్లండ్ గవర్నమెంట ఎయిడ్‌తో 8కోట్ల రూపాయలు-స్కీమ్స్ తీసుకోవాలని ఆలోచిస్తున్నాం వరల్డ్ బ్యాంకు నుంచి కూడా 80 కోట్ల రూపాయలు లోన్ తీసుకుని రూరల్ వాటర్ సప్లయ్ స్కీమ్సుకు ప్రొవైడ్ చేయాలని ఆలోచిస్తున్నాం.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— ముందు ప్రశ్న వేస్తే లేదు అన్నారు. తరువాత సప్లిమెంటరీకి జవాబు చెబుతూ యీ సంవత్సరం 8 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం అంటున్నారు. ముందు లేదు అనడానికి కారణమేమిటి ? తరువాత రూ. 8 కోట్లు అని సప్లిమెంటరీకి జవాబు చెప్పడానికి గల కారణ మేమిటి ?

అవిగాక, పత్రికలలో ప్రకటనలు వచ్చాయి. వాటి తాలూకు కటింగ్స్ నా వద్ద వున్నాయి. 3,600 గ్రామాలలో యీ స్కీములు చేయబోతున్నామని, రెండు వేల కోట్లు దీనికి ఎలాట్ చేయబోతున్నామని ప్రకటన చేశారు.

అవన్నీ చేసిన తరువాత, అసెంబ్లీలోకి వచ్చి యివి మేము చెప్పలేము అని అంటే ఏమి సబబు ? ఈ రకంగా ప్రజలను, శాసనసభ్యులను తప్పుదారి పట్టించడం ఏమి బాగున్నది ! యిది ఏమి మర్యాద ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇప్పుడు అన్ని గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ ప్రొవైడ్ చేయాలనే వుద్దేశం ప్రభుత్వానికి వుంది. అది ఒక సంవత్సరంలో అవుతుందా, రెండు సంవత్సరాలలో అవుతుందా అనేది చెప్పలేను ! ప్రొవైడ్ చేయాలనే వుద్దేశం ప్రభుత్వానికి వుంది. వరల్డ్ బాంక్ లోన్ రూ. 80 కోట్లు గాక రూ. 8 కోట్లు నెదర్లండ్ ఎయిడ్‌గాక, యింకా ఏ ఏ సోర్సెస్ నుంచి సంపాదించి, బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసి, యుటిలైజ్ చేసి ఎక్కువ గ్రామాలకు యివ్వాలని వుద్దేశం ప్రభుత్వానికి వుంది. ఆ ప్రయత్నం కూడా సీరియస్‌గానే చేస్తున్నాం.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :—నీటి సదుపాయం కలుగజేయడమనేది ఒక సమస్య. రక్షిత నీటి పథకం అనేది రెండవది. ఈ రెంటినీ కలగాపులగం చేయవద్దు. ఈ రక్షిత నీటిని సరఫరా చేసే విషయంలో ఎన్నిరకాల స్కీమ్సు యిప్పుడు అమల్లో వున్నవి ? రెండవది—గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఒక్కొక్క సమితికి 10, 15, 20 యీ రకంగా రక్షిత నీటి సరఫరా స్కీమ్సు క్రింద పంపించారు, ప్లాన్స్ తయారుజేసి, అవి ఎప్రూవ్ అయి రాలేదని మాకు లేటెస్ట్‌గా సమాధానం వస్తున్నది వాటిని ఎప్రూవ్ చేసే వారు ఎవరు ?

శ్రీ ఎం. బాగారెడ్డి : - ఓంకార్ గారు సరియైన కొశ్చనే అడిగారు, ఈ 3.600 గ్రామాలకు రక్షిత నీటి సరఫరా చేస్తామని అనలేదు. నీటి యిబ్బంది వున్న గ్రామాలలో ఆ యిబ్బందిని ఏ విధంగా తీర్చాలి అనే విషయం వుంది. మిని—క్లస్టర్ స్కీము ద్వారా నా. మిని ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ స్కీమ్సు ద్వారానా, లేక యింకొక విధంగా పైప్డు వాటర్ స్కీమ్సు ద్వారానా, ఓపెన్ వెల్స్ ద్వారా నా యివన్నీ ఆలోచించి వీటి ద్వారా చేయాలని ప్రభుత్వ ఉద్దేశం కొన్ని సంవత్సరాల నుంచి కొన్ని స్కీమ్సు పెండింగులో వున్న మాట వాస్తవం వీటన్నింటికి యిప్పుడు ఎస్టిమేట్సు ఫైనలైజ్ చేయాలని ప్రయత్నిస్తున్నాం. ఈ సంవత్సరం కొంత డబ్బు పెంచుకున్నాం కాబట్టి కొన్ని పాత స్కీమ్సు, వాటితో బాటు కొన్ని కొత్త స్కీమ్సు కూడా తీసుకోవడానికి అవకాశముంటుందని అనుకుంటున్నాం.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—మంత్రిగారు యీ మంచి నీటి పథకం అమలు చేయబోయే జిల్లాల వివరాలు చదివారు. అందులో మెదక్ జిల్లా లేదు. మెదక్ జిల్లాకు కూడా యీ మంచినీటి సప్లయ్ పథకాన్ని విస్తరింప జేయడానికి ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—అన్ని జిల్లాలలో చేస్తాం.

శ్రీ పి. వెంకటరావు (నూజువీడ్) —మొన్న కూడా తమకు మనవి చేశాను. సెపరేట్ హెడ్స్ క్రింద సెపరేట్ స్లైప్‌లో పెడుతున్నారు, ఇది పెద్ద కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నాయి జిల్లాలలో, అలాగాక జిల్లాలో వున్న అవసరాలను బట్టి మేము పాడుకుంటాము, మీరు యిచ్చే డబ్బు యిన్ని హెడ్స్, యిన్ని స్లైప్స్ క్రిందగాక ఫర్ డ్రింకింగ్ వాటర్ సప్లయ్ అని ఎలాట్ చేస్తారా? ఈ విషయంలో కలెక్టర్సుకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వాలి. లేకపోతే కన్‌ఫ్యూజన్ వేస్ట్ ఆఫ్ మనీ ఇదంతా జరుగుతున్నది. నేను సూచించినట్లు చేస్తారా?

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఇదివరకు సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద కొంత ఎమౌంట్ వచ్చింది నార్మల్‌లో కొంత, ప్లాన్, నాన్-ప్లాన్స్‌లో కొంత యీ రకంగా వుంది. కలెక్టర్సును రిపోర్టు అడిగారు మీకు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ క్రింద ఎంత కావాలి? అని. ఓపెన్ వెల్స్ క్రింద ఎంత కావాలి? అని. సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద వారు ఫిక్స్ చేశారు, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు, తెలంగాణా డెవలప్‌మెంట్ బోర్డు కోస్టల్ ఆంధ్ర డెవలప్‌మెంట్ బోర్డు వారు అంతా యీ ఎమౌంట్ దీనికి రకు అంతా కలెక్టరు చైర్మన్, సభ్యులు ఫిక్స్ చేసి పెట్టారు. దానిని గవర్నమెంటు ఫాలో అయింది, గౌరవ సభ్యులు చెప్పిన సూచనను కూడా దృష్టిలో వుంచుకుంటాము.

శ్రీ పి. సన్యాసినాయుడు (ఎలమంచిలి) :—వెయ్యి రెండు వేలు యీ మాదిరిగా తక్కువ ఆదాయం వచ్చే పంచాయితీలున్నాయి వారు 50 శాతం కట్టాలంటే స్థోమతు ఉండదు. అటువంటి గ్రామాల విషయంలో ప్రభుత్వమే శ్రద్ధ తీసుకుని వైవ్ చేసి ప్రభుత్వమే భరిస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—50 శాతం కట్టాలనేది స్ట్రిక్టుగా ఫాలో కావడం లేదు పంచాయతీల ఆదాయం బట్టి స్లాబ్స్ ఏర్పాటు చేసినాము. దానిని బట్టి కంట్రిబ్యూషను కట్టవలసి వస్తుంది. పంచాయతీకి ఆదాయం లేకుండా ఉండి ఏ మాత్రం కట్టలేని పరిస్థితి ఉంటే కలెక్టర్ రికమెండ్ చేస్తే వైవ్ చేసిన కేసులు కూడా ఉన్నాయి.

శ్రీ వి. రంగారావు (బందరు) :—మంత్రిగారు చెప్పిన సమాధానాలు
8-30 a.m. నాలుగు రకాలుగా ఉన్నాయి. ఉప్పెన వచ్చిన గ్రామాలలో మంచినీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి గ్రామాల విషయం ఏమైనా ఆలోచిస్తున్నారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : —రక్షిత నీటి సరఫరా పథకాలకు మంచి నీటి సరఫరా క్రింద చేర్చి ప్రాముఖ్యత బట్టి చేస్తుంటారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—ఈ సంవత్సరం బడ్జెటులో పైప్డు వాటర్ సప్లయి స్కీము కొరకు రు. 3.9 కోట్లు ప్రొవైడ్ చేశాము. రూరల్ వాటర్ సప్లయి క్రింద రు 3.67 కోట్లు ప్రొవైడ్ చేయబడింది.

శ్రీ జి. వెంకటేశ్వరరావు (చింతలపూడి) :—చింతలపూడి వంటి మెట్ట తాలూకాలలో వర్షాలు లేనిచోట చాలా సంవత్సరాలుగా పథకాలు వేస్తున్నారు. అటువంటి చోట్ల ప్రత్యేకించి అవకాశం కలుగచేస్తారా ?

శ్రీ ఎమ్ బాగారెడ్డి :—ఈ సంవత్సరం ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది, వర్షాలు ఉన్నప్పటికి లేనప్పటికి కంటిన్యుయస్ ప్రాసెస్‌గా ట్రీట్ చేయాలని అనుకున్నాం

## FINALISATION OF SENIORITY LIST OF EXTENSION OF OFFICERS IN TELANGANA AREA

313—

*1389-Q. Sri M. Omkar :– Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the seniority list of Extension Officers (Panchayats) of Telangana area has not been finalised even after 18 years;

(b) whether it is also a fact that though the High Court of Andhra Pradesh has ordered three years back for finalisation of seniority list the same has not been finalised so far;

(c) whether the post of B. D. Os' which are in the quota of Divisional Panchayat Officers are being filled up by Managers on the plea that the seniority of the E. Os. of Panchayats is not finalised; and

(d) the number of posts of Divisional Panchayat Officers which have been vacant for the last 8 years ?

శ్రీ ఎమ్. బాగా రెడ్డి : —

(ఎ) మరియు (బి) :—అవునండీ. తెలంగాణా ప్రాంతంలోని పంచాయతీయల విస్తరణాధికార్ల తాత్కాలిక సీనియారిటీ జాబితా 1976, ఆగస్టులో జారీ చేయబడింది. ఆ విస్తరణ అధికారుల నుండి అందిన ఆక్షేపణలు పరిశీలించబడ్డాయి. పబ్లిక్ సర్వీసు కమీషనును కూడా ఈ విషయమై సంప్రతించడం జరిగింది. ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది.

(సి) లేదండీ, 5వ మండలంలో బ్లాకు అభివృద్ధి అధికారిగా నియమించడానికి అర్హులైన డివిజనల్ పంచాయతీ అధికారి ఎవరూ ఉన్నట్లు కనిపించడం లేదు. అందుచేత డివిజనల్ పంచాయతీ అధికార్ల కోసం ఉద్దేశించిన మూడు బ్లాకు అభివృద్ధి అధికార్ల పదవులలో పంచాయతీ సమితుల మేనేజర్ల వర్గంలోని వారిని తాత్కాలికంగా భర్తీ చేయడం జరిగింది.

(డి) 1971 నుండి తెలంగాణా ప్రాంతంలో ఒక పదవి ఖాళీగా ఉంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :— ఎప్పటిలోగా ఆలోచన పూర్తి అవుతుంది ? నెలా రెండు నెలలా ? ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల నుంచి బిడివోల కోటా గురించి నిర్దిష్టమైన సంఖ్య ఏమైనా ఉందా ? ఐదవ జోన్ గురించి చెప్పారు. తెలంగాణాలోనే మిగతా జోన్స్ విషయం ఏమిటి ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— ఈ విషయం చాలా జాప్యం జరిగిన మాట వాస్తవమే. గౌరవ సభ్యులు ఓంకార్ గారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. దీనిపై ఫైలు తెప్పించి జాప్యం జరుగకూడదనే వత్తిడి చేసి పబ్లిక్ సర్వీసు కమిషను నుంచి లీగల్ డిపార్టుమెంటు నుంచి జిఏడి నుంచి ఒపీనియను తెప్పించాను. సెప్టెంబరు ఆఖరుకు ఇది తప్పకుండా పరిష్కారం చేస్తానని ఓంకార్ గారికి హామీ ఇస్తున్నాను.

## High Court Judgement on Equalisation of the Cadres of Diploma In Ayurvedic Medicine of Madras & Kerala

315--

*1503-Q.—Sri Nallapareddi Sreenivsul Reddi (Venkatgiri) :-- Will the Minister for Technical Education be pleased to state :

(a) whether the High Court of Andhra Pradesh has given a Judgement in W. P. Nos. 3506 and 3507 of 1969 that the Diploma in Ayurvedic Medicine of Kerala is equivalent to G. C. I. M. and L. I. M. of Madras;

(b) whether the Judgement has been implemented by the Government of Andhra Pradesh regarding the pay scales and the Medical staff members having D.A.M of Kerala are being paid salaries equal to the salaries of the employees having G. C. I. M. and or L. I. M of Madras ;

(c) if not the reasons for the anamoly ; and

(d) when will the salaries be paid as per the Judgement in the above writ petitions ?

సాంకేతిక విద్యా శాఖా మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి):–(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) కేరళ విశ్వవిద్యాలయం ఆయుర్వేద వైద్యంలో ఇచ్చే డిప్లొమాను జి.సి.ఐ.ఎం. మరియు ఎల్.ఐ.ఎం.లతో సమానంగా పరిగణించడం లేదు. అందుచేత వ్యత్యాసం చూపడం అన్న ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమైనా గుర్తించి జిసిఐఎమ్, ఎల్ఐఎమ్ లతో సమానంగా వేతనాలు ఇవ్వడానికి సిద్ధపడతారా

శ్రీ టి. హయగ్రీవాచారి:—ఎ-క్లాసు రిజిష్ట్రేషనుగా రికగ్నైజ్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద బోర్డు ఒప్పుకోలేదు. కోర్టుకు పోయిన తరువాత ఎ-క్లాసు క్రింద రికగ్నైజ్ చేయడం జరిగింది. రు 430-800లు స్కేలు ఇచ్చారు, వారు రు. 530-1050 లు స్కేలు కావాలని ట్రిబ్యునల్‌కు పోవడం జరిగింది. వారు డిస్మిస్ చేశారు. వారిని ఎల్ ఐ ఎమ్, జిసిఐఎమ్ లతో సమానంగా చూడడానికి వీలులేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— కోర్టుకుపోయినారని ట్రిబ్యునల్‌కు పోయినారని కోపగించుకోకుండా సానుభూతితో పరిశీలించి సహాయం చేయడానికి పరిశీలిస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి:—పరిశీలిస్తాము.

## Filling up of the Posts of Medical Record Officers Etc., In Medical & Health Dept.

316—

* 1671 Q,—Smt. M. Swarajyam (Thengathurthi) :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of posts of Medical Record Officers & Medical Record Technicians existing in Medical & Health Department in the state;

(b) the number of posts filled up and the number of them kept unfilled;

(c) whether there are any trained candidates available and waiting for posting in the above categories;

(d) whether any adhoc rules are adopted;

(e) if so, whether they have been approved by Government;

(f) if not, the reasons for keeping the rules pending;

(g) whether there is in any proposal for upgrading the posts of Medical Records Officer in the state on par with that of other states; and

(h) if so, the action taken by the Government in the matter?

ఆరోగ్య, వైద్య శాఖా మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్) :—

(ఎ) రాష్ట్రంలో వైద్య, ఆరోగ్యశాఖలో ప్రస్తుతం 9 మెడికల్ రికార్డు ఆఫీసర్ల ఉద్యోగాలు, 24 మెడికల్ రికార్డు టెక్నీషియన్ల ఉద్యోగాలు ఉన్నాయి.

(బి)

| | భర్తీ చేసిన ఉద్యోగాలు. | ఖాళీగా ఉన్న ఉద్యోగాలు. |
|---|---|---|
| మెడికల్ రికార్డు ఆఫీసర్లు. | 2 | 7 |
| మెడికల్ రికార్డు టెక్నీషియన్లు. | 9 | 15 |

(సి) మెడికల్ రికార్డు ఆఫీసర్ల శిక్షణ కోర్సులో 11 నెలలపాటు శిక్షణ పొందిన శాఖీయ అభ్యర్థులు ముగ్గురు ఉన్నారు. మెడికల్ రికార్డు టెక్నీషియన్ల శిక్షణ కోర్సులో 6 నెలలపాటు శిక్షణ పొందిన శాఖీయ అభ్యర్థులు ఇద్దరు ఉన్నారు.

(డి) & (ఇ) లేదండీ.

(ఎఫ్) మెడికల్ రికార్డు ఆఫీసర్ల ఉద్యోగాలు, మెడికల్ రికార్డు టెక్నీషియన్ల ఉద్యోగాలు 1976 వరకు తాత్కాలిక ప్రాతిపదికపై కొనసాగింపబడి, 1976లో ఖాయం చేయబడ్డాయి. వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరు, పై తరగతికి చెందిన ఉద్యోగాలను ఇతర ఉద్యోగాలను మెడికల్ సబార్డినేటు సర్వీసు క్రింద ఉద్యోగాలకు వర్తించే ప్రత్యేక నియమావళిలో చేర్చేటందుకు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

(జి) లేదండీ.

(హెచ్) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎమ్. ఓంకార్ :—పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణసంకటం అన్నట్లున్నది ఇంతా. ప్రొవిసిజర్ ఎంత కంబర్సం ఐనప్పటికీ అనేకమైన వ్యత్యాసాలున్నాయనేది స్పష్టం. పంచాయతీ రాజ్ మంత్రిగారు సెప్టెంబరు లోపల చేస్తానని హామి ఇచ్చినట్లే వైద్య శాఖా మంత్రిగారు కూడా అక్టోబరు నాటికైనా చేస్తామని హామీ స్పష్టంగా ఇస్తారా ?

శ్రీ ఎ. మదనమోహన్ :—గౌరవ సభ్యులు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. విచారకరమైన విషయం ఇన్ని సంవత్సరాల పాటు ఎందుకు పాశీగా పెట్టారనేది. ఎడ్ హాక్ రూల్సు కూడా లేవు. కారణం ఏమనేది నేను చెప్పలేను కాని సానుభూతితో మాత్రమే కాకుండా అతి త్వరలో దీనిని తీసుకుంటాను. నేను వచ్చిన తరువాతనే, ఎడ్ హాక్ రూల్సు ఫ్రేం చేయాలని జిపిడి వారికి చెప్పడం జరిగింది. వారికి ఉన్న తొందర నాకు కూడా ఉందని చెబుతున్నాను.

## Providing of Medical aid in the Villages through Mobile Van.

317—

* 1044 Q.—Sri K. Venkat Ramaiah (Gooty) (Put by Sri M Omkar) :—Will the Minister for Health & Medical be pleased to state

whether the Government are planing to arrange a Mobile Van (consisting of one doctor, 2 nurses) with adequate medicines to visit villages once in a week to provide Medical aid and facilities in the villages where there is lack of rural hospital?

8-50 a.m. శ్రీ ఎ. మదన్ మోహన్ :—ప్రస్తుతానికి ఈ ఉద్దేశంలేదండీ. నిధుల పరిస్థితి మెరుగుపడినపుడు ప్రభుత్వంఈ పథకం పరిశీలిస్తుంది

శ్రీ యం. ఓంకార్:—ట్రైబల్ ఏరియాస్‌లో ఈ రకమైన మొబైల్ మెడికల్ యూనిట్స్ వుండి పని చేస్తున్నాయా?

శ్రీ ఎ. మదన్ మోహన్:—అటువంటి సమాచారం యిపుడు నాదగ్గర లేదు. నేను ఈ మధ్య మద్రాసు వెళ్లినపుడు అక్కడున్న సిబ్బందికి ఎటువంటి సౌకర్యం క్రియేట్ చేశారనేది వారితో మాట్లాడాను. మొబైల్ యూనిట్స్ సక్రమముగా పనిచేస్తున్నట్లు చెప్పారు. నేను యిక్కడకు వచ్చిన వెంటనే ఆ నోట్‌ని మా సెక్రటరీగారికి యిచ్చి ఫేజ్డ్ ప్రోగ్రామ్‌లో చేస్తే ఎన్ని అవసరము వుంటాయి అనేది వర్క్ ఔట్ చేయాలని చెప్పాను. బడ్జెటు క్లియర్ అయిన తరువాత మాకు వున్న పరిధిలో చేయాలని సొంతంగా ఆలోచిస్తున్నాం.

శ్రీ యస్. విజయరామరాజు (భీమవరం):—ఎప్పుడో చేయాలనడం సరి కాదు. ట్రైబల్ ఏరియాస్‌లో కనీస వైద్య సౌకర్యాలు కూడా లేక చాలమంది చని పోవడం జరుగుతోంది. అవన్నీ లైట్‌లోకి రాక ఆందోళన పడ్డము లేదు. అందువల్ల వీలైనంత తొందరలో సంచార వైద్యశాలలను ప్రవేశ పెడతామని మంత్రిగారు చెబుతారా?

శ్రీ ఎ. మదన్ మోహన్:—గౌరవ సభ్యులు చెప్పేదానికి ముందే ప్రభుత్వం ఆలోచించింది. వారు తరువాత తెలిపారు. కనుక వారికంటే ప్రభుత్వానికి ఎక్కువ ఆవేదన వుంది.

శ్రీ పి. సన్యాసినాయుడు:—ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నచోట కూడ ఈ సంచార కార్యక్రమం జరగడం లేదు. దానికి తగుచర్య తీసుకుంటారా?

శ్రీ ఎ. మదనమోహన్:—అది ఏదో వుంటే చూస్తాను.

## Increase in the allotment of funds for the Primary Health Centres.

318—

*1209 Q.—Sri K. Govinda Rao (Anakapally):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether the Government increased the funds for the Primary Health Centres; and

(b) if so, the amount for each centre?

శ్రీ ఎ. మదన్ మోహన్:—(ఎ) అవునండి.

(బి) మందులు, పరికరాలు లినెన్ మొదలగువాటి నిమిత్తం ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సాలీనా ఇచ్చే మొత్తం రూ. 14,000/- నుండి 20,000/- లకు పెంచబడింది.

శ్రీ యం. ఓంకార్ :—వారికి సమితులనుంచి, జిల్లా పరిషత్తుల నుంచి, డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ సర్వీసెస్ నుంచి స్పష్టమైన సూచనలు ఏమైనా వచ్చినవా ? కేటాయించిన డబ్బు జీతాలకే సరిపోవడం లేదు. అందువల్ల మందులకు కేటాయించబడడం లేదు. అందువల్ల సలహాలు యిచ్చేవారుగా మాత్రమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్స్ వుంటున్నారు. ఇప్పుడు కేటాయించిన డబ్బు జీతాలకే కాకుండా మందుల కోసం కూడా యిస్తున్నారా ? వారిచ్చిన ప్రపోజల్స్ ఏమిటి?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—దీనితో జీతాలకు సంబంధం లేదు.

శ్రీ యం. ఓంకార్ :—సమితుల నుంచి, పరిషత్తులనుంచి, డి. యం. హెచ్. యస్. నుంచి ప్రపోజల్స్ ఏమైనా వచ్చాయా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—అటువంటి ఐడియా ఏమీ లేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—అది ఒక్క మందుల గురించే కావచ్చు. ప్రతి సంవత్సరం రూ. 20,000 అన్నారు. ప్రతి సమితిలో 2 లక్షల జనాభాకు తక్కువ లేరు. ఒక్కొక్క మనిషికి 20 పైసలు కూడ పడ్డను లేదు. ఇది చాలా అసంపూర్ణంగా వుంది. కనీసం రూ. 50,000 వరకైనా పెంచకపోతే ఉపయోగం వుండదు, అందువల్ల దీనికి అత్యంత ప్రాధాన్యం యిచ్చి రు. 50 వేల వరకు మందుల కోసము కేటాయించడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎ. మదనమోహన్ :—రు. 20 వేలే కాదు. ప్రతి సెంటరు క్రింద వున్న 10 సబ్ సెంటర్సుకు 2 వేల రూపాయలు చొప్పున మందుల కోసము యిస్తాము. 10 × 2 = 20 + 20 = 40,000 రూపాయలు ఖర్చు పెడుతున్నాము ఎక్కడైనా ప్రత్యేకంగా ప్రైమరీ హెల్తు సెంటరులో అయినా అవసరం వుంటే అపుడున్న పరిస్థితులనుబట్టి ఆలోచించవచ్చు. జనరల్‌గా చేయాలంటే ఇప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వానికి సాధ్య పడదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— ప్రైమరీ హెల్త్ సెంటర్స్ సంఖ్యను పెంచడానికి ఏమైనా ఆలోచన చేస్తున్నారా? ఒక్కొక్క సమితిలో ఒక సెంటరు వుంది. కొన్ని చోట్ల రెండవ సెంటరు పెట్టడానికి అవకాశం వున్నా పెట్టలేదు. అందువల్ల వాటి సంఖ్యను పెంచడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎ. మదనమోహన్ :— గవర్నమెంటు ఆఫ్ ఇండియా కొన్ని యార్డ్‌స్టిక్స్ పెట్టారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ యార్డ్‌స్టిక్స్‌కి మించి హెల్త్ సెంటర్స్ వున్నాయని చెప్పారు. వాటికి ఎన్నోసార్లు డిమాండ్ వుందని వ్రాశాం పూర్తి సబ్ సెంటర్సు వచ్చి సెల్ఫ్ సఫిషియెన్సీ కావడం వరకు ప్రైమరీ హెల్త్ సెంటర్సును యిచ్చే ప్రతిపాదన లేదు. అటువంటి ప్లాన్‌ని తీసుకోము అని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. 419 + 1 = 420 సెంటర్సు వున్నాయి. 420 అని చెప్పడం ఇష్టం లేక అట్లా చెప్పాను. యార్డ్‌స్టిక్‌ని దృష్టిలో పెట్టుకుంటే వేరే రాష్ట్రాలలో కన్న ఇక్కడ ఎక్కువగా వున్నాయి. ఇవి సరిపోతాయని నేను అనడం లేదు. గౌరవ సభ్యులు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను ఎక్కువ

కావాలనే కోరిక వుంది, అవసరం కూడా వుంది. ఈ ప్రస్తావన కేంద్ర ప్రభుత్వం దగ్గర జరిగినపుడు క్రింద వున్న సబ్ సెంటర్స్ దేశము మొత్తము మీద వచ్చిన తరువాత పునఃపరిశీలన చేస్తామని, యిప్పటికి ఇంతే అని వారు ఆదేశించడం జరిగింది.

శ్రీ యం. ఆదెయ్య (పాయకరావుపేట):— మంత్రిగారు చెప్పిన సమాధానం బాగానే వుంది కాని ప్రైమరీ హెల్త్ సెంటర్సులో మందులు లేక చాల యిబ్బంది పడుతున్నారు. డి.యం.హెచ్.యస్. ఎందుకూ పనికి రాని మందులు కొని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వమే స్వయంగా కొని సరఫరా చేస్తారా?

శ్రీ ఎ. మదనమోహన్:—ఇంతవరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ మందులు కొని డిస్ట్రిబ్యూటు చేయడం జరుగుతోంది దీనిలో 2,3 యిబ్బందులు వచ్చాయి: ఎక్కువ ఏ మందు అవసరం వుందో ఆ మందు కొనకుండా బ్లాంకెట్ ఆర్డరు ఇచ్చి మందులు కొనడం జరుగుతోంది. దానితో స్థానిక అవసరాలను తీర్చలేని పరిస్థితి వచ్చింది. సమయానికి మందులు అందక పోవడం జరుగుతున్నది. ఒక్కచోటనే పవర్ కాన్సెంట్రేట్ అయ్యేసరికి కరప్షన్ జరిగే అవకాశం ఏర్పడుతున్నది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని డిసెంట్రలైజ్ చేయడం జరిగింది. డి.యం.హెచ్.యస్. కాకుండా తాలూకా హాస్పిటల్స్ వారు వారి అవసరాలను బట్టి ఇండెంట్ చేయడానికి పవరు యిచ్చాము. అట్లాగే ప్రైమరీ హెల్త్ సెంటరులో కూడ వారికి వున్న అవసరాలను బట్టి ఇండెంట్ చేయడానికి పవర్సు యివ్వడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—మందులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 9-00 a. m
అందించే బాధ్యత, ఖరీదు చేసే బాధ్యత డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరుకు అప్పగించారు. దానివల్ల చాలా ఆలస్యం అవుతున్నది. రెండవది, పూర్తి కాని భవనాలు చాలా వున్నాయి, వాటిని పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటారా? క్వార్టర్స్ లేవు, వాటిని కట్టించడానికి నిర్ణయం తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదనమోహన్:— నాకు తెలిసినంతవరకూ డిసెంట్రలైజ్ చేయడం జరిగింది. డి.ఎమ్.ఒ.కు వుందన్నారు. అటువంటి వ్యత్యాసం వుంటే తప్పకుండా వాటిని పరిశీలిస్తాను. పి. హెచ్. సెంటర్స్‌కు భవనాలు కట్టే విషయం గురించి ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ టి. అమృతరావు (తాడికొండ) :—చాలా హాస్పిటల్స్‌లో డాక్టర్లు మందులు అమ్ముకోవడం, అక్రమ పద్ధతులలో ఎడ్మిట్ చేసుకోవడం జరుగుతున్నది. వాటిని అరికట్టటానికి ప్రభుత్వం ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసికొని మరేదైనా మార్గాల ద్వారా చర్యలు తీసుకుంటుందా ?

Sri A. Madan Mohan :—It is a very serious and wild allegation Sir. With due respects to the Hon'ble Member, if there is any specific allegation against any specific person, I will get it enquired into.

(L. A·Q.No. 319 postponed.)

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్):— మంత్రిగారు సమాధానం చెబుతూ లంచగొండితనం తక్కువ చేయటానికి క్రింద లెవెల్‌లో పర్చేజెస్ చేయటానికి అధికారం ఇచ్చారని చెప్పారు అది సంతోషమే. క్రింది లెవెల్‌లో కూడా లేకుండా చేయటానికి అధికార, అనధికారులతో ఒక కమిటీ వేస్తారా? సమితులకు మందులు కొనటానికి 2 వేల రూపాయలని చెప్పారు. ఏ దామాషా ప్రకారం ఇస్తున్నారు?

శ్రీ ఎ. మదన్ మోహన్:—ఇదివరకు 10 వేల చొప్పున లెక్కవేస్తే ప్రతి వ్యక్తికి 65 పైసలు పడేది. అది 20 వేలు అయిన తరువాత 75 పైసలు అయింది. మనకు వున్న పరిస్థితి బట్టి, జనాభా బట్టి చేయటం జరుగుతున్నది.

## SANCTION OF GRANT-IN-AID TO VIJAYANAGAR COLLEGE OF COMMERCE, HYDERABAD.

320—

* 3-P. Q.—Sri M. Venkaiah Naidu (Udayagiri) :— Will the Minister for Education be pleased to state :

(a) whether there is any proposal before the Government to sanction of grant-in-aid to Vijayanagar College of Commerce (affiliated to Osmania University), Hyderabad ;

(b) whether it is also a fact the college is running on a deficit of Rs. 70,000 and unable to pay even salaries to the Lecturers ; and

(c) if so, when the grant-in-aid will be released ?

విద్యాశాఖామంత్రి (శ్రీ బి. వెంకటరామరెడ్డి):—(ఎ) ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద పెండింగులో లేదు.

(బి) అవునండీ. 1977-78 సంవత్సరం ఈ కళాశాల నికర లోటు రూ. 61,554/-లు.

(సి) బడ్జెటు కేటాయింపుకు లోబడి, అర్హమైన ఇతర కళాశాలలతోపాటు ఈ కళాశాల విషయం కూడ పరిశీలించబడుతుంది.

శ్రీ యం. ఓంకార్:— ఎ కు సమాధానం చెబుతూ "No" అన్నారు అది కరక్టేనా?

శ్రీ బి. వెంకటరామ రెడ్డి:—ఎడ్‌హాక్ గ్రాంటు ఇచ్చే ప్రతిపాదన సేవింగ్స్ నుండి వస్తుంది. సేవింగ్స్ ఎప్పుడు నిర్ణయం అవుతుందంటే ఫైనల్‌గా పాసు అయిన తరువాత. అందువల్ల ఎట్ ది మోమెంట్ లేదన్నాను.

శ్రీ యం. ఓంకార్:—అది పరిశీలించటానికైనా వీలున్నదా?

శ్రీ బి. వెంకటరామ రెడ్డి:—పరిశీలించడం అంటే గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎడ్మిట్ కావడానికి వీలు లేక పోతే ఎడ్‌హాక్ ఎంత ఇవ్వాలి, ఎంత ఇవ్వగలుగుతామో చూడాలి. 61,481 రూపాయల నికర లోటు వుంది. వారు అడిగినంత

ఇవ్వగలుగుతామా. లేక కొంత అయినా ఇవ్వగలుగుతామా అనే విషయం మొత్తం రాష్ట్రంలో కాలేజీలలో ఎన్నిటికి సహాయం చేయ/ లమనేది చూసుకొని ప్రోరేటా బేసిస్‌లో ఎట్లా చేస్తే బాగుంటుందనే ప్రాతిపదిక బట్టి వుంటుంది.

శ్రీ యం. ఓంకార్:—ఎప్పటిలోగా ఈ ఆలోచన పూర్తి అయి అమలు చేస్తారో చెప్పగలరా?

శ్రీ బి. వెంకటరామ రెడ్డి:—ఇవన్నీ ప్లాను, సేవింగ్స్‌లో ఎంత డబ్బు వస్తుందనేది నికరంగా తేల్చుకున్న తరువాత గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎడ్మిట్ అయిన కాలేజీలకు ఇచ్చే డబ్బు నిర్ణయం అయిన తరువాత ఎంత మిగులుతుందో చూసి దానిని బట్టి పంచే వీలుంటుంది. దీనికి బహుశా రెండు మూడు నెలలు కావచ్చు.

STARTING OF POST GRADUATE CENTRE AT KURNOOL

321—

*180 Q.—Sri G. Tirumala Reddy (Allagadda) :—Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that a Post Graduate Centre has been started during the present academic year at Kurnool ;

(b) whether the Government propose to construct a permanent building for accommodation of the Post Graduate Centre ;

(c) if so, where it will be constructed and the cost of the same

(d) whether the Government propose to up-grade it into "TRILANGA UNIVERSITY" to cater the needs of the Mahaboobnagar and Cuddapah districts ; and

(e) if so, when ?

విద్యాశాఖా మంత్రి (శ్రీ బి. వెంకటరామరెడ్డి) : (ఎ) అవునండి.

(బి) మరియు (సి) కర్నూలులో పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రం భవన నిర్మాణానికి 64.71 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించవలసిందిగా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం కర్నూలు కలెక్టరును కోరింది. భూమి కేటాయించి, నిధులు సమకూరిన వెంటనే భవన నిర్మాణం ప్రారంభమౌతుంది.

(డి) ప్రస్తుతానికి అటువంటి సంకల్పం లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. వెంకటరావు :—విజయవాడకు పి.జి. సెంటరు కావాలని అనేక సంవత్సరాల నుండి డిమాండు చేస్తున్నాము. 8 కాలేజీలు చుట్టూ వున్నాయి. అది రైట్ డిమాండు కనుక ఇప్పటికైనా ఆలోచిస్తారా ?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—ఇది కర్నూలుకు సంబంధించిన ప్రశ్న. విజయవాడ గురించి కావాలంటే ప్రత్యేక ప్రశ్న వేయండి.

## U.G.C. SCALES TO COLLEGE TEACHERS

322—

16 Q.—Sarvasri A. Venkateswarlu (Vinukonda), K. Narasimha (Etcherla) and Nallapareddy Sreenivasul Reddy :—Will the Minister for Education be pleased to state :

(a) whether there are any proposals with the Government to allow the U.G.C. scales to the College Teachers ;

(b) if so, the action taken so far in the matter ; and

(c) if not, the reasons therefor ?

బి. వెంకటరామా రెడ్డి :— (ఎ) రాష్ట్రంలో డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేటు కళాశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు యు.జి.సి. వేతనపు స్కేళ్ళు విస్తరింపజేస్తూ ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులను జారీ చేసింది.

(బి) మరియు (సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—జూనియర్ కాలేజీలలో పని చేసే జూనియర్ లెక్చరర్స్‌కు కూడా విస్తరింప చేస్తారా? ఎలాంటి షరతులు లేకుండా యు.జి.సి. స్కేల్స్ అమలు చేయటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ బి. వెంకటరామ రెడ్డి :—యు.జి.సి. స్కేల్స్ అమలుచేసే విషయంలో అంతకుముందు ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన షరతులన్నిటిని ఉపసంహరించుకొంటూ ఆర్డర్ చేసింది. యు. జి. సి. స్కేల్స్ వర్తింపచేయటానికి దానికి సంబంధించినంతవరకూ జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్స్ మినహా, డిగ్రీ కాలేజీలలో వుండే జూనియర్ లెక్చరర్స్ మినహా మిగిలినవారందరకూ వర్తింపచేస్తూ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఇకపోతే గౌరవ సభ్యులు అడిగిన జూనియర్ కాలేజీలలో పనిచేసే జూనియర్ లెక్చరర్ల విషయంలో అన్యాయం జరుగుతున్నదన్న విషయం ప్రభుత్వం గుర్తిస్తున్నది. ఆ విషయం సీరియస్‌గా ప్రభుత్వ కన్సిడరేషనులో వుందని మనవి చేస్తున్నాను. అయితే ప్లస్ రెండు స్టేజిని విశ్వవిద్యాలయ విద్యలో ఒక భాగంగా గుర్తించని కారణాన యు.జి.సి.ని మేము కోరినప్పటికీ వారు ఇంతవరకూ ఆ విషయాన్ని కన్సిడర్ చేయలేదు. యు.జి.సి. స్కేల్స్ ఎక్స్‌టెండ్ చేయము అని చెప్పడం జరిగింది. జూనియర్ కాలేజీలలో పని చేస్తున్న జూనియర్ లెక్చరర్లను ఆవిధంగా గుర్తించాలని నేను, అపొజిషన్‌లో వున్న యజ్ఞనారాయణగారు, జూనియర్ లెక్చరర్స్ రిప్రజెంటేటివ్స్, మాణిక్యరావుగారు అందరం కూడా యు. జి. సి. చైర్‌మన్‌ను, కేంద్ర విద్యామంత్రిని అడిగాము. వారు సానుభూతితో పరిశీలిస్తామని చెప్పారు కాని తుది నిర్ణయం తీసుకోలేదు. దాని విషయంలో ప్రయత్నం జరుగుతున్నది. వారికి వుండే ఇబ్బందుల బట్టి ఎడ్‌హాక్ ఇంటెరిమ్ రిలీఫ్ పి. ఆర్. సి. రిపోర్టు బట్టి ఇవ్వడం జరిగింది. ఈ విషయం గవర్నమెంటు సీరియస్‌గా కన్సిడరేషన్‌లోకి తీసుకున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—యు.జి.సి. వారు ఇవ్వటానికి నిరాకరించినా రాష్ట్ర ప్రభుత్వమే దానిని భరించి జూనియర్ లెక్చరర్స్‌కు యు. జి. సి. స్కేల్స్ ఇవ్వటానికి ప్రయత్నిస్తుందా ?

శ్రీ బి. వెంకటరామ రెడ్డి :—జూనియర్ లెక్చరర్స్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలనే రాష్ట్రప్రభుత్వ ఆకాంక్ష అని మనవిచేశాను. వనరులకు సంబంధించిన విషయం ఇది అని అందరకూ తెలిసిందే. ఈ ప్రభుత్వం రాకపూర్వమే పి.ఆర్.సి.ని ఎప్పాయింట్ చేయడం జరిగింది. జూనియర్ లెక్చరర్స్‌కు సంబంధించినంతవరకూ వారి సమస్యలను కన్సిడర్ చేయటానికి పి. ఆర్. సి. కి రిఫర్ చేయడం జరిగింది. పి.ఆర్.సి. ఇంటెరిమ్ రిపోర్టు ఇవ్వడంతోటే దానిని అంగీకరించి 50 రూపాయలు అదనంగా ఇవ్వడం వల్ల సంవత్సరానికి 30 లక్షలు అదనంగా ఖర్చు అవుతున్నది. పి.ఆర్.సి. ఫైనల్ రిపోర్టు రాగానే ఎనామలీస్ వుంటే రాష్ట్రప్రభుత్వం ఏమిచేయాలనే విషయం కన్సిడర్ చేయడం జరుగుతుంది వారి విషయంలో రాష్ట్రప్రభుత్వానికి సానుభూతి వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, డిగ్రీ కాలేజీలలో జూనియర్ లెక్చరర్స్‌ను డిమాన్‌స్ట్రేటర్సును 1971 లో రిక్రూట్ చేశారు. లోయరు కేడరులో డిమాన్‌స్ట్రేటర్సుకు జీతం తక్కువ పెట్టి వారిని ప్రమోట్ చేసి యు జి.సి. స్కేల్స్ యింప్లిమెంట్ చేశారు. కాని డిగ్రీ కాలేజీలలో పని చేస్తున్నటువంటి జూనియర్ లెక్చరర్సును ప్రమోట్ చేసి—యు జి.సి. కొరకు వేట్ చేయకుండా—యు జి.సి. స్కేల్సును అమలు చేయడానికి అవకాశం వుందిగదా. ప్రభుత్వం యిదివరకు జి. ఓ. యిష్యూ చేసింది. కనీసం అది పరిశీలనలో వుందా ? 9-10 a. m

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎనామలీ వున్నమాట వాస్తవమే ఈ ఎనామలీని వీలయినంత త్వరలో క్లియర్ చేయాలనే వుద్దేశము ప్రభుత్వానికి వుంది. డిగ్రీ కాలేజీలలో పనిచేసే జూనియర్ లెక్చరర్స్‌కు సంబంధించినంతవరకు సీనియారిటీ బేసిస్‌గా వారిని ప్రమోట్ చేసే విషయం ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తుంది. డిమాన్‌స్ట్రేటర్సు ట్యూటర్సుకు సంబంధించినంతవరకు సాధ్యమైనంత త్వరలో రద్దు చేయాలనే ఆలోచన వుంది వారికి ప్రమోషను యిచ్చే అవకాశం ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ కేడరులో అందరకవరు అయ్యే అవకాశం త్వరలో వుంటుందని మనవి చేస్తున్నాను. ఇందుకు సంబంధించిన ప్రతిబంధకమైనటువంటి ఆర్డర్సు ఏమైనా వుంటే యిటీవలనే వాటి అన్నింటిని ప్రభుత్వం పునసంహరించుకుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—యు.జి.సి. స్కేల్స్ వర్తింపజేయకుండా డిగ్రీ కాలేజీలలో జూనియరు కాలేజీలలో వున్నటువంటి జూనియర్ లెక్చరర్సు సంఖ్య ఎంత ? పి.ఆర్.సి. రికమండేషన్సు ఎప్పటివరకు వస్తాయని ఆశిస్తున్నారు ?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—లెక్కలకు సంబంధించిన వివరణ అడిగారు, సబ్జెక్టు టు కరక్షన్ చెప్పగలను. డిగ్రీ కాలేజీలలో యు.జి.సి. స్కేల్స్ వర్తింపకుండా వున్నటువంటివారి సంఖ్య 1296. జూనియరు కాలేజీలలో పని చేస్తున్నటువంటి జూనియరు యు.జి.సి. స్కేల్స్ వర్తింపకుండా పనిచేస్తున్నటువంటి

జూనియర్ లెక్చరర్స్ 4 వేల పై చిలుకు మంది వున్నారు. పి.ఆర్.సి. రిపోర్టు మాకు అర్థం అయినంతవరకు—నవంబరు నెలలో వస్తుందని ఆశిస్తున్నాము. జాప్యం లేకుండా పి. ఆర్. సి. ఫైనలు రిపోర్టు కావాలని అడుగుతున్నాం. దాని విషయములో ఆలస్యం కానివ్వమని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. అమృతరావు :—రాష్ట్రములో జూనియర్ కాలేజీలు ఓపెన్ చేయడానికి అవకాశాలు వున్నవా ? కొలకులూరులో ఒక హరిజనుడు పెట్టుకున్న జూనియర్ కాలేజీని అనుమతించడానికి అవకాశం వుందా లేదా ?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—మేన్ క్వశ్చన్‌కు సంబంధించింది గాదు. సెపరేట్ క్వశ్చన్ వేస్తే బాగుంటుంది.

శ్రీ పి. వెంకటరావు :—యు.జి.సి. రికమండేషన్సు ప్రకారము జీతాలు పెంచారు. స్కేల్స్ పెంచేటప్పుడు ఎకాడమిక్ లైన్స్‌లో ఇంప్రూవ్‌మెంటు వుంటుందనే ఆశ వుంది. యు జి సి. స్కేల్స్ పెట్టేటప్పుడు ఫలానా క్వాలిఫికేషన్స్ వుండాలని వుంది. అవి లేకుండానే వూరకనే జీతాలు పెంచుతున్నారా ?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—ఎకాడమిక్ క్వాలిఫికేషన్సుకు సంబంధించి యు.జి.సి. వారు ఏవైతే కోరారో అవి అన్నీ వర్తింపజేసిన తరువాతనే వారికి యీ రకమైన స్కేల్సు అమలు జరుగుతాయి. కాబట్టి ఎకాడమిక్ కంటెంటుకు సంబంధించినంతవరకు ప్రభుత్వము యు.జి.సి. చెప్పింది ఒప్పుకున్నది, అనుమతించింది.

## INTRODUCTION OF CROP INSURANCE SCHEME

323—

* 3-Q.—Sri P. Sreerama Murthy (Amadalavalasa) :—Will the Minister for Agriculture be pleased to state ;

(a) whether there are any proposals with the Government to introduce crop insurance,

(b) whether it is a fact that crops are affected due to draught and deceases; and

(c) if so, the steps taken by the Government to provide protection to the ryots to save the crops ?

శ్రీ వై. వెంకటరావు (వ్యవసాయ శాఖ మంత్రి) :—(ఎ) అవునండి.

(బి) అవునండి.

(సి) గత సెప్టెంబరులో రాష్ట్రంలో నెలకొన్న అనావృష్టి పరిస్థితులను గురించి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి, తక్షణమే కేంద్ర బృందాన్ని మన రాష్ట్రానికి పంపించవలసిందని కోరింది. 1977 నవంబరులో విపరీతమైన తుఫాను సంభవించడంతో అనావృష్టి సమస్య మరుగున పడిపోయి, తుఫాను సహాయక చర్యలకు ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. అనావృష్టి పరిస్థితిని అంచనా వేసేందుకు కేంద్ర బృందం కూడ రాలేదు. అయినా ఈ విషయం

పరిశీలనలో వున్నది. రాష్ట్రంలోని కొన్ని భాగాలలో ఏర్పడిన ప్రతికూల వాతావరణ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం రూ. 370/- లక్షలు మంజూరుచేసింది

శ్రీ పి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, పంటల భీమా పథకము గురించి గత అయిదారు సంవత్సరాల నుండి ప్రతిసారి అసెంబ్లీలో రావడం తప్పకుండా కన్సిడరు చేస్తామని చెప్పడం జరుగుతుంది. ఆహారధాన్యాలకు సంబంధించిన వ్యవహారం గాబట్టి ప్రభుత్వం వెంటనే స్టెప్స్ తీసుకోవాలి. మొన్న రూ. 25 కోట్లు వరదల క్రింద ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం డ్రౌటు, సైక్లోనుల కొరకు ఎంతో ఎలాట్ మెంటు ఇచ్చి ఖర్చు పెడుతున్నాము. కాని క్రాప్ ఇన్స్యూరెన్సు గురించి పర్స్యూ చేయలేకపోతున్నాము. కేంద్ర ప్రభుత్వము మీద వత్తిడి తీసుకు వచ్చి యీ సంవత్సరము అయినా అమలుచేస్తారా ?

శ్రీ వై. వెంకటరావు :— గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. పంటలు ఫలోన్ముఖానికి వచ్చినప్పుడే పోవడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం జనరల్ యిన్స్యూరెన్సు వారికి ఆదేశాలు యిచ్చారు. ప్రయోగాత్మకంగా గుజరాతు, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో కొన్ని పైలట్ పథకాలు పెట్టి ఏ విధంగా వీలుంటుందో చూడుమని పంపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అభిప్రాయాలు తెలుసుకోడానికి పంపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జూన్ మాసములో ఉన్నతాధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మౌలికంగా వారి అభిప్రాయాలను మూలసూత్రాలను ఒప్పుకుంటూ కొన్ని విలువైన సూచనలు కేంద్ర ప్రభుత్వానికి చేయడానికి ఒప్పుకోవడం జరిగింది. కౌన్సిల్‌లో కూడ నాన్ అఫీషియల్ రెజల్యూషను పాసు చేయడం జరిగింది. మన డిపార్టుమెంటునుండి వ్యూస్ రావాలి. వచ్చిన తరువాత సక్రమమైన రిపోర్టు పంపిస్తే పంటల భీమా పథకము ద్వారా రైతులకు రక్షణ వుంటుందని యీ పథకాన్ని కేంద్రము అమలు చేయాలనే వుద్దేశముతో పంపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ బి. విరంజనరావు (మల్లేశ్వరం) :— వచ్చే ఖరీఫ్ నాటికైనా డ్రేన్స్ వున్నచోట్ల కొన్ని చోట్ల అయినా ప్రవేశపెడుతారా ?

శ్రీ వై. వెంకటరావు :— వాస్తవంగా 1978 ఖరీఫ్ నుండి ప్రయోగాత్మకంగా నాలుగు రాష్ట్రాలలో చేపట్టాలని వుంది. కాని మూల సూత్రాలను మౌలికంగా యాక్సెప్ట్ చేసేప్పుడు కొన్ని సలహాలు అందజేయడములో కొంత ఆలస్యం అయింది. 1978 ఖరీఫ్ నుండి చేపట్టాలని పైనుండి ఆదేశాలు పంపించారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— పంటల భీమా పథకము చాల ముఖ్యమైనటువంటిది. ప్రభుత్వం ఒప్పుకున్న విషయం సంతోషకరం. కాని కేంద్ర ప్రభుత్వం యీ వాస్తవాన్ని ఒప్పుకుంటూ చట్టాన్ని ప్రవేశపెట్టడానికి వెనుకంజ వేస్తున్నది. కొన్ని కమిటీలను పెట్టి రిపోర్ట్సు అనుకూలంగా వున్నవని వాయిదా వేస్తూ వచ్చింది. మూల సిద్ధాంతాన్ని అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏమిటి ?

శ్రీ వై. వెంకటరావు :—మౌలిక సలహాలు మూడు నాలుగు కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. సెలియంట్ ఫీచర్సు ఏమంటే ప్రయోగాత్మకంగా రెండు మూడు సంవత్సరాలలో చేయుమని చెప్పారు. రెండు మూడు సంవత్సరాలు అంటే కుదరదు. కనీసం అయిదు సంవత్సరాలు వుంటే తప్ప వీలు లేదనేది ఒక సూచన. ప్రీమియం నష్టపరిహారం నిర్ణయించడానికి సరాసరి పంట దిగుబడి పది సంవత్సరాలది తీసుకోవాలని చెబితే అయిదు సంవత్సరాలు సరిపోతుందని మనము చెప్పడం జరిగింది. దానికి కారణం గత అయిదు సంవత్సరాలలో మన రాష్ట్రములో హైఈల్డింగు వెరైటీస్ ఎక్కువ వేశాము గాబట్టి ఎక్కువ నష్టపరిహారం క్లెం చేసేదానికి వీలుంటుంది; అని ఆ సూచనచేశాము. రైతుకు రెండు వేల రూపాయలు పరిమితం చేయాలన్నారు. రెండు వేలు గాదు. ఇండివిడ్యువల్ రైతుకున్న ఫార్మ్ అంతా కవరు కావాలి అని చెప్పడం జరిగింది. నష్టపరిహారం యిచ్చేప్పుడు సపోర్టింగు ప్రైస్ యిస్తామన్నారు. మార్కెటు ధర రైతుకు యిస్తే తప్ప గిట్టుబాటు గాదని మేము రికమండు చేయడం జరిగింది.

శ్రీ పి. సన్యాసి నాయుడు :—పంటల భీమా పథకాన్ని రాష్ట్రవ్యాపితంగా అమలుజరపడానికి పథకాన్ని పంపించారా? లేక పాక్షిక పథకాన్ని పంపించారా?

శ్రీ వై. వెంకటరావు :—జనరల్ యిన్స్యూరెన్సు కార్పొరేషనుతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అక్కడక్కడ చేపట్టాలని పథకం తయారు చేశారు. నాలుగు రాష్ట్రాలలో తీసుకున్నారు. దాని మీద మన వ్యూస్ ఆఫర్ చేయమన్నారు. ఆ స్టేజిలో వుంది.

9:20 a.m. శ్రీ పి. వెంకట్రావు:— నాకైతే కొంచెము అయోమయంగా ఉంది. ఈ ప్రశ్న జనరల్‌గా పంటల భీమా పథకం గురించి అడిగినటువంటిది. ఇప్పుడు పైలెట్ స్కీము తీసుకున్నాము అంటున్నారు. ఆ స్కీములో సహజంగా సెల్ఫ్ ఇంటెరెస్టు ఉన్నవారిని తీసుకుంటారు. మీ మౌలిక సూత్రాలను కొంతమందికే కాకుండా మొత్తం అందరికీ అప్లయి చేయాలి, లేకపోతే మానివేయడం చేయాలి, కాబట్టి మొత్తం అందరికీ అప్లయి అయ్యేట్లు చేస్తారా?

శ్రీ వై. వెంకట్రావు:—గౌరవసభ్యులు చెప్పిన సూచన బాగానే ఉంది. కాని ఏవిధంగా రైతాంగానికి ఉపయోగపడుతుందని ఆలోచించాలి కదా? సెంట్రల్ గవర్నమెంటు, ఇన్స్యూరెన్సు కార్పొరేషను ఆ పథకాన్ని మనకు అందజేస్తే అది ముందు ప్రయోగాత్మకంగా చేసి బాగుంటే అందరికి ఎక్స్టెండు చేయవచ్చు.

Sri B. Machinder Rao:— Is it a fact that the Central Government has asked for the representatives of the Agricultural Department of the State Ministry to participate in the Crop Insurance Scheme Meeting? I was told that in the first meeting there was no representative and in the second meeting even though they have called for the meeting, nobody has attended the meeting.

శ్రీ వై. వెంకట్రావు:— గౌరవసభ్యులు అది ఎప్పుడో చెబితే నేను తీసు కుంటాను.

శ్రీ బి. మచ్చేందర్ రావు (సికింద్రాబాదు):— 7–4–1978.

శ్రీ వై. వెంకట్రావు:— ఇక్కడకు వచ్చిన దరిమిలా జూన్ 20వ తేదీన సమావేశం వేసుకున్నారు. ఇంకొక సమావేశం రెవిన్యూ డిపార్టుమెంటులో ఉంది. కౌన్సిలులో కూడా నాన్ అఫీషియల్ రిజల్యూషను పాస్ అయింది. నేను ఏప్రిల్ తరువాత జరిగిన విషయం చెబుతున్నాను.

Sri B Machinder Rao;— I was told that the meeting was held. I was one of the Directors of the General Insurance Company. Nobody repr*sen*ed in the meeting,,whereas Gujarat Government and Maharashtra Government have availed of full facilities;

Sri Y. Venkata Rao;—I do not have that information.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి.— ఈ భీమా పథకం చాలా ముఖ్యమైనది. ఇది సెంట్రల్ గవర్నమెంటు సబ్జక్టు. సెంట్రల్ గవర్నమెంటు ఈ పంటల భీమా పథకాన్ని యాక్టు చేయడానికి కొంత వెనుకాడుతున్నది కాబట్టి ఈ అసెంబ్లీ నుంచి రిజల్యూషను పాస్ చేసి సెంట్రల్ గవర్నమెంటు మీద ఒత్తిడి చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వై. వెంకట్రావు:— యాక్టుచేసి రైతుకు ఉపయోగపడేట్లు చేస్తే సంతోషం, నాకు కూడా ఆదుర్దాగానే ఉంది. కౌన్సిలులో 29-6-1978వ తేదీన నాన్ అఫీషియల్ రిజల్యూషను పాస్ అయింది. తొందరగా దీనిని ఆచరణలో పెట్టి రైతాంగానికి ఉపయోగపడేటట్లు చేయాలని ప్రభుత్వం ఆతృతతో ఉంది.

## Supply of Zetor 5511 Tractor to the Agriculturists by Agro-Industries

324—

*1683 Q.—Sri Y. S. Raja Sekhara Reddy (Pulivendla)—Will the minister for agriculture be pleased to State

(a) whether it is a fact that the Agro-Industries have supplied Zetor 5511 Tractors to the Agriculturists;

(b) whether it is also a fact that the spare parts are not available in the open market for the said tractors;

(c) if so, the action the the Government proposed to take for the supply of spare parts?

శ్రీ వై. వెంకట్రావు: (ఎ) అవునండి.

(బి), (సి) ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను చాల కొన్నింటిని అంటే 175 ట్రాక్టర్లు దిగుమతి చేసుకొనింది. వీటికి అవసరమైన విడి భాగాలు సమకూర్చే టందుకు ఆ కార్పొరేషను 1973–74లో రూ. 98,000/-ల విలువచేసే విడి

భాగాలు దిగుమతి చేసుకొనింది. అందులో రూ. 50,000/- విలువచేసే వి(డి) భాగాలు కార్పొరేషను వద్ద ఇంకా లభ్యమవుతున్నాయి. విడి భాగాలను ఎ(వ)రైనా కోరితే వీటిలో నుండి సరఫరా చేయబడతాయి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— ఈ ట్రాక్టర్లు ఎక్కడ తయారైనాయి ఎక్కడనుంచి దిగుమతి చేసుకున్నారు? ఆ ట్రాక్టర్లు దిగుమతి చేసుకున్నప్పుడు వాటి పరికరాలు తెప్పించడం లేదు. ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకున్నప్పుడు ఎగ్రిమెంట్సు ఉంటాయి కదా? అటువంటప్పుడు ఇవన్నీ సకాలంలో ఎందుక(ు) సరఫరా చేయడం లేదు ?

శ్రీ వై. వెంకట్రావు :— ఈ ట్రాక్టర్లు దిగుమతి చేసుకున్నప్పుడు 99 వే(ల) రూపాయల విలువగల స్పేర్ పార్ట్సు తెప్పించడం జరిగింది. ఫ్రాంకు పార్ట్సు దొరకడం లేదు. 1978 నుంచి ఈ ట్రాక్టర్లను తయారు చేయడం మొదల(ు) పెట్టారు ఇవి ఇంపోర్టెడ్ ట్రాక్టర్లు. దీని పార్ట్సు ఇంటర్ ఛేంజబుల్ గా ఉన్నాయి దొరకనివి కర్నాటక రాష్ట్రాలకు పంపించి తెప్పించడం జరుగుతున్నది. ఇంతవరక(ు) ఈ స్పేర్ పార్ట్సు దొరకడం లేదని ఎవరూ అడగలేదు. ఒక్కరు మాత్రం ఖమ్మ(ం) జిల్లా, మధిర నుంచి స్పేరు పార్ట్సు కావాలని వస్తే కర్ణాటక కార్పొరేషనుక(ు) వ్రాసి తెప్పించడం జరిగింది. ఇవి జెటార్ ట్రాక్టర్లు. వీటిని చెకొస్లోవేకియ(ా) నుంచి తెప్పించడం జరిగింది.

Questions No. 325, 326 and 276 postponed.

## WRITTEN ANSWERS TO QUESTION (STARRED)

### Payment of Salaries to the Rural Medical Practitioners in Panchayat Samithis

314—

*878-Q.— Sri V. Sivaramakrishna Rao (Badvel): —Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that every year rural medical practioner's posts under Panchayat Samithi's management are to be approved by the Indian Medicine Board;

(b) if so, why the posts are not sanctioned on permanent basis; and

(c) the reasons for not paying the salaries of the rural medical practioners regularly every month ?

A.—

(a) No Sir.

(b) Does not arise. The posts are sanctioned on permanent basis only.

(c) Generally there will be no delay in Payment of subsidy to Rural Medical Practitioners. A few cases where the Director of Indian Medicine and Homoeopathy could not release funds for want of proposals have been brought to the notice of Government. In such cases instructions have been issued to the concerned Collectors and Block Development Officers to send the proposals in full shape so as to enable the Director of Indian Medicine and Homoeopathy to release the funds.

## WRITTEN ANSWERS TO QUESTIONS
(Unstarred)

### RICE MILL AT VENKATAGIRI

176—

507 Q.-Sri Nallapareddi Sreenivasul Reddy:—Will the Minister for Co-operation be pleased to state .

(a) whether the rice mill established by the Co-operative Marketing Society at Venkatagiri in Nellore district is functioning;

(b) if not, the reasons therefor:

(c) when will it start functioning;

(d) the expenditure incurred so far on the rice mill:

(e) whether the contractor for the civil works of the said rice mill has complained that his signatures were forged by some persons for drawing work bills:

(f) if so, the action taken; and

(g) whether it is a fact that all the important documents and records were not made available to the enquiry officer and if so, the action taken?

A.—(a) No, Sir.

(b) There is no adequate production of paddy in Venkatagiri taluk as it is a dry area without any assured irrigation facilities. Hence, there is no scope to feed the rice mill at its rated capacity of one tonne per hour.

(c) There is no scope for functioning of the rice mill and the General Body of the society resolved to dispose off the rice mill machinery in public auction.

(d) Rs. 1,69,932.26.

(e) The person in whose name the bills were made denied either execution of the works or receipt of money therefor.

(f) It is not possible to prove the said forgery, as the entire vouchers relating to payments for civil works produced before the enquiry officer were found to have been subsequently removed from the records of the society

(g) The entire vouchers relating to payment of civil works which were produced before the Enquiry Officer were found to have been subsequently removed from records. The Enquiry Officer held the Secretary and President of the Society responsible for not keeping the records under safe custody. The Divisional Co-operative Officer, Gudur is pursuing the question of taking criminal action against the Secretary and the President of the Society for breach of trust.

### WANT OF DRINKING WATER WELL IN THIRUVENGALAYAPALLE IN GUDUR PANCHAYAT SAMITHI

177—

340 Q.-Sri Nallapareddi Sreenivasul Reddy:-Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that there is no drinking water well in Thiruvengalayapalle in Gudur Panchayat Samithi of Nellore district:

(b) if so. the action taken thereon:

(c) whether a trial pit has been dug and proved to be successful:

(d) if so, the reasons for the delay to convert the said trial pit into a drinking water well:

(e) when will it be converted into a well: and

(f) whether there is acute scarcity of drinking water at Thiruvengalayapalle?

A.—(a) No, Sir. There is a drinking water well at the place.

(b) Does not arise.

(c) Yes, Sir.

(d) and (e) The matter is under consideration.

(f) No. Sir.

### WANT OF DRINKING WATER WELL IN PERMIDI GIRIJAN COLONY

178—

360 Q.—Sri Nallapareddi Sreenivasul Reddy:— Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that there is no drinking water well in the Girijan Colony at Permidi in Venkatagiri Panchayat Samithi of Nelloré district: and

(b) if so, when will funds be provided to dig a well there?

A.—(a) No, Sir, there is one drinking water well for a population of 233.

(b) Does not arise.

SUBSIDISED RURAL AYURVEDIC DISPENSARIES IN UDAYAGIRI PANCHAYAT SAMITHI.

179—

871 Q.-Sri M. Venkaiah Naidu:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the Subsidised Rural Ayurvedic Dispensaries of Udayagiri and Vinjamoor Panchayat Samithi of Nellore district were not provided with medicines for the last 10 years:

(b) if so, the reasons thereof: and

(c) the worth of medicines given to each dispensary every year?

A.—(a) The Rural Ayurvedic Dispensary of Vinjamoor Panchayat Samithi were not supplied with medicines during the year 1969-70, 1970-71, 1971-72, 1972-73, 1976-77 and 1977-78 and in respect of the dispensary at Udayagiri Panchayat Samithi, medicines were not supplied during the years 1968-69 to 1973-74 and 1975-76.

(b) Due to lack of general funds of the Panchayat Samithis, Vinjamoor and Udayagiri.

(c) A statement showing the medicines supplied to the dispensaries of Panchayat Samithis, Vinjamoor and Udayagiri year-wise is given below:

(Statement)

Supplies of Medicines made to Vinjamur Panchayati Samithi Subsidised Rural Ayurvedic Dispensaries for the year 1968-69 to 1977-78.

| S. No. | Name of the Dispensary | 1968-69 | 69-70 | 70-71 | 71-72 | 72-73 | 73-74 | 1974-75 | 1975-76 | 76-77 | 77-78 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. |
| 1. | Chakalakonda | 521.40 | Nil | ... | Nil | Nil | 496.80 | 497.00 | 580.80 | Nil | Nil |
| 2. | Varikuntapadu | 519 00 | ,, | ... | Nil | Nil | 496.20 | 496.80 | ... | Nil | Nil |
| 3. | Turpu Yerraballi | 782.80 | ,, | ... | Nil | Nil | 450.80 | 498.20 | ... | Nil | Nil |
| | Total | 1,820.20 | | | | | 1,443.80 | 1,492.00 | 580.80 | | |

Supplies of Medicines made to Udayagiri Panchayati Samithi suqsidised Rural Ayurvedic Dispensaries for the years 1997-68 to 1977-78

| S. No. | Name of the Dispensary | 1967-68 | 68-69 | 69-70 | 70-71 | 71-72 | 72-73 | 73-74 | 1974-75 | 75-76 | 1976-77 | 1977-78 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | Chanchalur | 1,528.15 | Nil | Nil | Nil | Nii | Nil | Nil | 349.85 | Nil | 292.97 | 475.12 |
| 2. | Dattalur | 1,031.35 | Nii | Nii | Nil | Nii | Nil | Nil | 383-05 | Nil | 296.47 | 467.77 |
| 3. | Nandipadu | 1,170.95 | Nil | Nil | Nil | Nii | Nil | NIl | 316.95 | Nil | 212.17 | 572.66 |
| 4. | Peddireddipalli | 929.90 | Nii | Nil | Nil | Nil | Nil | Nil | 463.93 | Nil | 312.24 | 461.60 |
To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/—

To criticise the policy of the Government in trying to impart religious instruction in the so called model schools violating the secular and socialist concepts of our Constitution.

To reduce the allotment of Rs. 171,12,5o,900 for Education by Rs. 100/—

Failure of the Government to introduce job-oriented courses at the Intermediate level.

To reduce the allotment of Rs. 171.12,50,900 for Education by Rs. 100/—

Failure of the Government to supply the nationalsed text books in time and the hardship caused to the students and parents.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/—

To highlight the steep fall in standards of education at the Secondary and Collegiate level.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

Failure of the Government to improve the literacy rate of the people through an accelerated programme of adult education.

To reduce the allotment of Rs. 171,12.50,900 for education by Rs.100/-

For the failure of the State Government in taking earnest steps to increase the education standards particularly at the primary and secondary levels.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/—

For failure to sanction the minimum number of posts of teachers required by the three high schools of Anakapalli, Visakhapatnam district.

To reduce the allotment of Rs.171,12,50.9000 for Education by Rs. 100/—

For failure to sanction the posts of teachers in the various elementary schools in the Kasimkota Panchayat Samithi Visakhapatnam district.

Sarvasri Poola Subbaiah, Ch. Vittal Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/—

రాష్ట్రములో రెకైడ్డు ప్రాథమికోపాధ్యాయులకు యింతవరకు 45 రూపాయల ఫించను డి . ను విడుదల చేయనందుకు నిరసనగా—

Sri M. Omkar:— Sir, I beg to move;

To reduce the allotment of Rs. 171,12.50,900 for Education by Rs. 100/-

Since the Government have not accepted to scrap three language formula, to promote Telugu language making it medium of instruction at University level and for not providing adequate seats in the schools colleges and Universities ard for not taking over the educatioal institutions from the private managements.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

Since the Government have failed in getting completed the Nehru University in Hyderabad City ard providing sufficient funds and other facilities to the Kakatiya University, Warangal and Nagarjuna University, Guntur to make them self-sufficient.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs, 100/-

Since the Government have failed in producing and supplying of text books in time to the students and for its failure in supplying the exercise note books at controlled prices in adequate number this year

Sri Ch. Vittal Reddy:— Sir, I beg to move:

The reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

రాష్ట్రములో విద్యార్థులకు కోర్సు పుస్తకములు, కాపీలు, ఇతర టెక్స్ట్ బుక్స్ బజారులో అధిక ధరలకు విక్రయించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 171.12,50,900 for Education by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలుకాలో గిరిజన బడులకు ఉపాధ్యాయుల యొక్క (పోస్ట్సని) ఇవ్వనందుకు మరియు సమితి నర్సాపూర్ అవసరమైన ఉపాధ్యాయుల పోస్ట్ మంజూరు యివ్వనందుకుగాను నిరసనగా—

Sri A. Lakshminarayana, N. Raghava Reddy :— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 171,12,50,900/- for Education by Rs. 100/-

ఎన్నో పాఠశాలలనుండి పదే పదే కోరుతున్నప్పటికి, స్ట్రెన్తుకు తగినటీచరు పోస్టులను కూడా కేటాయించకుండా చివరికి హరిజనవాడల సైతం పాఠశాలలు పెట్టుటకుగాను టీచర్సును కేటాయించబడని విధానానికి నిరసనగా—

Sri K.B. Siddaiah. B. Machander Rao :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 171,12,50,900/- for Education by Rs. 100/-

గ్రామీణప్రాంతాలలో నిర్బంధ విద్యా విధానమును ఆచరణలో పెట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 171,12.50,900/-for Education by Rs. 100/-

ఏకోపాధ్యాయ విదానం వలన గ్రామీణప్రాంతాలలో విద్యా స్థాయిని తరుగు పరచినందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900/- for Educationby Rs. 100/-

చిత్తూరుజిల్లాలో కార్వేటినగరం సమితిలో అవసరమైనన్ని ప్రాథమికోపాధ్యాయులను నియమించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50.900/-for Education by Rs. 100

పుత్తూరు తాలూకా కార్వేటి గరం సమితిలో రామకృష్ణాపురం, అముదాలకు చెందిన దుర్గాపురం అనే తెలగుండ్లపల్లిలో ప్రాథమికపాఠశాలలు నెలకొల్పనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900/- for Education by Rs. 100/-

పుత్తూరు పంచాయితీ సమితిలో అవసరమైనన్ని ప్రాథమికోపాధ్యాయులను నియమించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

చదువుతోపాటు సంపాదించుకొనుటకు అవసరమైన వృత్తి విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

ప్రాథమిక విద్య స్థాయిలో చాలా పాఠశాలలకు భవనములు సమకూర్చజాలనందుకు ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

టీచర్ :పీపుల్ రేషియో 1:40 ననుసరించి అవసరమైన అధ్యాపక సిబ్బందిని నియమించకపోవుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

ఎస్.జి.బి.టి. మరియు బి.ఎ.బి.యిడి శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఉద్యోగములు ఇచ్చుటలో వైఫల్యాన్ని గురించి-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

రాష్ట్రంలో ప్రతిజిల్లాలో కనీసం జిల్లాకు ఒక పాలిటెక్నిక్ కళాశాలనైనా స్థాపించుటకు నిర్ణయం తీసుకొనుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి—

To reduce the allotment o Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

ప్రభుత్వము నోటు పుస్తకములు సరాఫరా మరియు పాఠ్యపుస్తకములు సరఫరా అవసరమున్న మేరకు సరఫరాకుబదులు పిల్లలను తెచ్చుకొమ్మని వత్తిడి చేయరాదని ప్రభుత్వము ఆదేశములు జారీ చేయనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Re. 1/-

ఇటీవల 1:40 ఉపాధ్యాయ పిల్లల నిష్పత్తి పేరుతో నురియు పొదుపు పేరుతో కొత్త పోస్టులు యివ్వనందులకు మరియు వున్న ఖాళీలను నింపకూడదని ఆదేశము డి. పి ఐ. గారు జారిచేసినందులకు నిరసనగా-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Re. 1/-

ప్రభుత్వము పిల్లలకు కావలసిన ప్రభుత్వ పాఠ్యపుస్తకములను సరియైన సమయమున మార్కెట్టులో విడుదల చేయనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Re. 1/-

1. జూనియర్ కాలేజీలకు నేటి వరకు సరిపడిన స్టాఫ్ యివ్వనందుకు నిరసనగా—
2. N+1 ఫార్ములా ప్రకారముగా పాత హైస్కూలు అయిన శాయంపేట పర్కాల తాలూకా నట్లకాని స్కూల్లకు వరంగల్లు జిల్లాలలో యివ్వనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

For not providing sufficient teaching staff in secondary schools and for detecrioration in the standards.

To reduce the allotment of Rs. 171,12,50,900 for education by Rs. 100/-

For not providing any allotment for establishing a Degree College at Vinukonda, Guntur district.

10-00 a.m. శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, వారు మూవ్ చేసిన తరువాత ఏమైనా చెపుతారా ? ఇక్కడ యిచ్చిన నోట్ కాక యింకేమైనా చెపుతారా ?

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :— గౌరవ సభ్యులు ఏదైనా పాయింట్స్ రెయిజ్ చేస్తే వాటిని క్లారిఫై చేయడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ బి, నిరంజనరావు :—పాయింట్స్ చెప్పమన్నారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అందరికి డ్రెస్ ప్రొవైడ్ చేస్తామన్నారు అది యిందులో లేదు.

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :—గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన పాయింట్స్ అన్నీ నోట్ చేసుకొని చివరలో సమాధానం చెపుతాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, నేను పెట్టిన కట్ మోషన్సును కన్‌సిడర్ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ : — అలాగే. ఇకముందు మెంబర్స్ వారి సీట్స్‌లో లేకపోతే వారు పెట్టిన కట్ మోషన్స్ అనుమతింపబడవు.

శ్రీ పి. సుందరయ్య :— అధ్యక్షా, విద్యామంత్రిగారు 1978-79 సంవత్సరానికి విద్యా శాఖ పద్దుల క్రింద 171 కోట్ల రూపాయల కేటాయింపు పెట్టారు. మన ముందు పెట్టిన వారి నివేదికలో కొన్ని విషయాలు చెప్పారు.

ఈ 171 కోట్ల రూపాయలు ఫలానా దానికన్నా అదనంగా ఖర్చు పెడుతున్నామనే చిన్న చిన్న వివరాలు ఉన్నాయి తప్ప మన విద్యా విధానం ఏ ఆశయాలకు ఏ టార్గెట్స్ కొరకు పెట్టుకొన్నామో దానిలో ఎంతవరకు సాధించామో, సాధించకపోతే ఏ విధంగా దానిని సాధిస్తామో ఆ దృష్టితో ఏ విధానాలు పెట్టలేదు. ఈ 30 ఏళ్లుగా జరిగిన విధంగానే అదనంగా కొద్ది కొద్దిగా పెడుతున్నాము, నత్తనడకగానే ముందుకు పోతున్నాము అని చెప్పే దానికే ఉపయోగిస్తుంది. క్రొత్త ప్రభుత్వం అయినా పాత ప్రభుత్వం లాగే వ్యవహరిస్తూ ఉన్నది గాని యిందులో క్రొత్త సూచనలు గాని, క్రొత్త ఆలోచనా పద్ధతి గాని ఏమి లేదని చెప్పాల్సి వచ్చినందుకు విచారిస్తున్నాను.

( Mr. Deputy Speaker in the Chair )

మన రాజ్యాంగ చట్టంలో 14 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు అందరికీ ప్రాథమిక విద్యను మొత్తం నేర్పుతాము 10 ఏండ్ల లోపల అని వున్నది. 30 ఏండ్లు అయిపోయింది. ఈ నాటికి కూడ మంత్రిగారు చెప్పింది ఏమంటే— మూడవ పేజీలో చెప్పారు—మేము అనుకొన్న రీతిగా చేయలేకపోయాము. కారణం ఆర్థిక పరిస్థితులు లోపంగా వున్నాయి. మధ్యాహ్న భోజనం పెట్టే దానికి తయారైనాము. అనేక రకాలుగా వారికి స్కాలర్ షిప్స్ ఇస్తున్నప్పటికీ కూడ ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులు చాల అధ్వాన్నంగా వున్నాయి. కాబట్టి వారు వారి బిడ్డలను బడులకు పంపడం సాధ్యం కాకపోతే మేము అమలు జరపలేకపోయాము. అందుచేత యికముందైనా 6 నుంచి 11 సంవత్సరాల లోపల వారికి ముఖ్యంగా షెడ్యూల్డ్ కాస్ట్సు, షెడ్యూల్డ్ ట్రైబ్స్, ఆర్థికంగా బలహీనపడిన వర్గాలనుంచి వచ్చిన వారికి విద్య నేర్పడానికి మేము కొన్ని ప్రోత్సాహకరమైన చిన్న చిన్న సహకారాలు చేస్తున్నాము అన్నారు. 30 ఏళ్ళ నుంచి యిటువంటి చిన్న చిన్న సహకారాలు స్కాలర్ షిప్స్, మధ్యాహ్న భోజనం వంటివి యిస్తున్నప్పటికీ సాధించిన విజయం ఏ మాత్రం లేదు. సాధించిన విజయం ఏ రకంగా వున్నదో మంత్రిగారు వారి రిపోర్టులో చెప్పారు. 7, 8 తరగతులలో ఈ రోజు బాలురు, ఆ వయస్సులో వున్న వారు, 40 మంది, బాలికలు 20 మంది, మొత్తంగా చూస్తే నూటికి 30 మంది మాత్రమే ఆ పాఠశాలలలో చదువుకుంటున్నారు. చదువుకొనే దానికి చేరారు అంతటితో ఆగదు. దాని నుంచి ముందుకు వచ్చి ఎంతమంది 7 వ తరగతికి కూర్చుని పాస్ అయినారో 77-78 లెక్కలలో చెప్ప లేదు. 1977 లో వారు యిచ్చిన రిపోర్టు చూసినట్లయితే బాలురు, ఆ వయస్సులో ఉన్న వారు. 18 మంది పాస్ అయ్యారు, బాలికలు 9 శాతం పాస్ అయ్యారు. 30 ఏళ్ళు చదువు చెప్పిన తరువాత, నిర్బంధంగా, ఉచితంగా ప్రాథమిక విద్య ఏర్పాటు చేసిన తరువాత ఏటేటా 7 వ తరగతి పాస్ అయ్యే వారు మొత్తం బాలబాలికలు కలిపితే 14 శాతం అని మంత్రిగారు చెప్పడం జరిగింది. మంత్రిగారు ఈ వాస్తవాన్ని ప్రక్కకు పెట్టి 5 వ తరగతి చదువు కొన్న వారు మాత్రం 70 శాతం, 80 శాతం అని చెప్పారు. ప్రాథమిక విద్య

5 వ తరగతి వరకు, 6, 7 తరతులకు రెండు దశలుగా చేయడం పొరపాటు. ఈనాడు ఉన్న పరిస్థితులలో కనీసం 7 వ తరగతి వరకు చదువు చెప్పి అందులో ఉత్తీర్ణులు అయ్యే దానికి ప్రయత్నం చేయకపోతే చదువుకొన్న చదువు అడవిపాలు అవుతుంది తప్ప యింకేమి కాదు. 5 వ తరగతి వరకు చదువుకొన్న చదువు అక్షర జ్ఞానం అయినా నేర్చుకొని మరచి పోకుండా చదువుకొనే దానికి చాలదు. ప్రాథమిక విద్య 14 ఏండ్ల వరకు నేర్పుతాము అని రాజ్యాంగం చెప్పినది. ఒక విషయం ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ చేసినందుకు హర్షిస్తున్నాను. ప్రాథమిక విద్య 7 ఏండ్లు, ఆ తరువాత సెకండరీ విద్య మూడు ఏండ్లు, హయ్యర్ సెకండరి, జూనియర్ కాలేజి, రెండేండ్లు అవతల విశ్వవిద్యాలయం విద్య అన్నారు. దానికి గట్టిగా నిలబడి, ఆ పథకం క్రింద దానిని అమలు చేసేదానికి చూడండి. ఏడేండ్లుగా ఉన్నప్పుడు రెండు దశలుగా చేయండి. 12 వ సంవత్సరం పూర్తి అయ్యేవరకు ఈ ప్రాథమిక విద్య అందరికీ లభ్యం అయేటట్లు ప్రాథమిక కర్తవ్యంగా తీసుకొని చేయాలి. 12-15 సంవత్సరాలలో, ఆ మూడేండ్లలో సెకండరి విద్యా స్థాయిలో చేతి వృత్తులు, వ్యవసాయ పనులు మొదలైన వృత్తులు నేర్పుతూ దానితో పాటు సెకండరి విద్యా విషయాలు నేర్పి ఆ తరువాత పాలిటెక్నిక్, యింటర్ మీడియేట్ అనండి, విశ్వవిద్యాలయానికి దారి తీసే పథకం అంగీకరించారు. అంగీకరించినా దానిని అమలు జరపడంలో ప్రభుత్వం దీని ప్రాముఖ్యతను సరిగా గుర్తించలేదని చెపుతున్నాను.
10-10 a.m ముందు ప్రాథమిక విద్యావకాశం అందరికి కలిగించాడానికి అన్నిటికంటే ముందు ప్రాధాన్యత యివ్వడానికి ప్రభుత్వం పూనుకోకపోతే మన దేశం ముందుకు పోవడం అసంభవమవుతుంది.

అధ్యక్షా, ప్రాథమిక విద్య—అంటే 7 వ తరగతి వరకు చూస్తే, దాదాపు 15 పర్సెంట్ మాత్రం పాస్ లవుతున్నారు. పరీక్షలకు కూర్చునే వారు 20 పర్సెంట్ కంటే ఎక్కువలేరు. అందులో బాలికలు సగం కంటే ఎక్కువ లేరు.

ఇంక సెకండరీ విద్య చూస్తే - బాలురు 21 పర్సెంట్, బాలికలు 9 పర్సెంట్ వున్నారు. మొత్తం 15 పర్సెంట్ కంటే ఎక్కువమంది పాఠశాలల్లో చదవడం లేదు. ఇందులో పాసైన వారు, బాలురలో 7 పర్సెంట్, బాలికలు 3 పర్సెంట్, ఇద్దరినీ కలిపితే 5 కంటే మించి పాస్ కావడం లేదు. 12-15 ఏజ్ గ్రూప్‌లో, కాన్‌స్టిట్యూషన్‌లో 14 ఏళ్ళవరకు వారికి చదవు నేర్పుతామన్నారు. నేను యీ గవర్నమెంటును అడుగుతున్నాను. యింకొ సంవత్సరం అదనంగా చేస్తే, 15 ఏళ్లవరకు—పదేళ్ళ చదువు అవుతుంది వారికి. నాగరికత గల దేశాలన్నీ సెకండరీ విద్యను ఉచితంగా అందజేస్తున్నాయి. దీనిని వెనువెంటనే అమల్లో పెట్టమని నేను అడగడం లేదు. ముందు ప్రాథమిక విద్యను పూర్తిచేసి, అ తరువాత మూడేళ్లు చేయడానికి పూనుకోండి. సెకండరి విద్యలో. నూటికి ఆయిదుమంది మాత్రమే ఆ వయసులో వున్నవారు చేస్తున్నారంటే, దీనినిబట్టి మన విద్యావిధానం ఎంత లోపభూయిష్టంగా, ఎంత వెనుకబడివున్నదో గ్రహించవచ్చు. ఇంగ్లండ్, అమెరికా, ఫ్రాన్స్‌వంటి దేశాలలో నూటికి నూరుమంది

పదిహేను, పదహారేళ్లవయసు వచ్చేవరకు ఉచితంగా వారికి చదువుకోడానికి అవకాశాలు కల్పిస్తూవుంటే, యిక్కడ మన దేశంలో నూటికి అయిదుమంది కూడా పాస్ కావడానికి అవకాశం లేకుండా పోతున్నదంటే మన విద్యా విధానం ఎంత వెనుకబడి వున్నదో చూడండి.

ఇంక, మన ప్రభుత్వం అనేక పర్యాయాలు చెబుతూ వుంటుంది షెడ్యూల్డ్ కాస్ట్సుకు, షెడ్యూల్డు ట్రైబ్సుకు-వారికి విద్యాబోధన, ఆర్థిక పరిస్థితులు చక్కగా చేయాలంటే, యితర ప్రజలతో సరిసమానంగా విద్యా విషయంలో వారిని ముందుకు తీసుకురావాలంటే వారికి ప్రత్యేకంగా స్కాలర్ షిప్స్ యిస్తున్నాం. హాస్టెల్స్ పెడుతున్నాం, యింకా అనేక సౌకర్యాలు ఏర్పాటు చేశాము. అని చెబుతూ వుంటారు. ఏటేటా ఎంతో చేస్తున్నట్లుగా చెబుతూ వుంటారు. గత కొద్ది సంవత్సరాలలో చేసినది నేను కాదనను, చేసినంతవరకు సంతోషం. కాని, ఫలితం ఏమిటి? ఒక్కసారి ఆలోచించమని మంత్రిగారిని కోరుతున్నాను. 1976-77 వరకు నా వద్ద లెక్కలు వున్నాయి 1977-78 లెక్కలు మంత్రిగారు వారి డిపార్టుమెంటునుంచి సేకరించి యిస్తే, యీ రోజు వరకు వున్న పరిస్థితి ఏమిటో స్పష్టంగా కనబడుతుంది. 6, 7 తరగతులలో, షెడ్యూల్డు కాస్ట్సువారు, ఆ వయసులో వున్నవారు 20 పర్సెంట్ మాత్రమే, అంటే అయిదోవంతు మాత్రమే పాఠశాలలలో చదువుతున్నారు షెడ్యూల్డు ట్రైబ్స పది పర్సెంట్ మాత్రమే, చదువుతున్నారు మొత్తం విద్యార్థులలో నుంచి యీ పర్సెంటేజ్ నేను చెప్పడం లేదు. ఆ జాతిలో, ఆ వర్గాలలో, ఆ వయసులో వుండి చదువుకోవలసిన వారిలో షెడ్యూల్డు కాస్ట్సు వారు నూటికి ఇరవై మంది, ట్రైబ్సలో నూటికి పదిమంది మాత్రమే చదువుకుంటున్నారు. ఇంక పాసయ్యేవారు దీనిలో సగం మంది మాత్రమే, అంటే పది, అయిదు పర్సెంట్ అన్నమాట. అందువలన, యిన్నివందల కోట్లు ఖర్చుపెడుతున్నాం, 30 ఏళ్లుగా సౌకర్యాలు ఎన్నో చేశాము అని చెప్పుకుంటున్నా-వాస్తవంగా చూస్తే మాత్రం సామెత చెప్పినట్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే వుంది షెడ్యూల్డు కాస్ట్సలో పది పర్సెంట్, షెడ్యూల్డు ట్రైబ్సలో అయిదు పర్సెంట్ పాస్ కావడం అది గొప్పతనమా? 31 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత. ఇంక పదవ తరగతి చూస్తే షెడ్యూల్డు కాస్ట్సలో పాసయ్యేవారు 4 పర్సెంట్, ట్రైబ్సలో 2 పర్సెంట్. అంటే ప్రాథమిక విద్యలో కంటే సగం అన్నమాట. ఇవీ మనం సాధించిన ఘనవిజయాలు. వీటిని ఘన విజయాలే అనాలో, ఘన అపజయాలే అనాలో ఆలోచించండి. చాలా స్పష్టంగా దీనిలో మన అపజయం, విఫలత నగ్నంగా కనబడుతున్నది. అయితే జరిగిపోయిన దానికి బాధపడి వూరుకోవడం కాదు, ఇకముందు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా? అనేది నా మొదటి ప్రశ్న. ఈ రోజున ప్రభుత్వం ఎడల్ట్ ఎడ్యుకేషన్ స్కీమ్సుఅని, నిరక్షరాస్యతా నిర్మూలన స్కీమ్సు వయోజన విద్య అని, ఆదర్శ పాఠశాలలు అని కొత్త కొత్త మాటలు చెబుతున్నది. ఇంగ్లీషులో అయితే వీటిని గిమ్మిక్స్ అంటారు, తెలుగులో చెప్పాలంటే-నాటకాలు, తంత్రాలు-చేస్తున్నారన్నమాట. ఈ రీతిగా

వీటిలో ఎన్నికోట్లు ఖర్చుపెట్టినప్పటికీ,యీ ప్రాథమిక విద్య యూజ్‌ఫుల్‌గా అందరికి వచ్చేట్లు చేయడం అసంభవమవుతుంది. ముఖ్యంగా, యీ సందర్భంలో ఆదర్శ పాఠశాలల గురించిచెప్పాలి ఇవి ఎంత త్వరగా మంత్రివర్గం మానుకుంటె మన దేశానికి, మన ప్రజలకు అంత వుపయోగకరం అవుతుంది. మంత్రిగారు యీ సంవత్సరం 600 ఆదర్శపాఠశాలలు మొదలుపెడతామని అన్నారు. వీటిలో_ బిల్డింగ్సు కడతామని, పాఠశాలలు లే చోట పెడతామని, నేర్పడానికి ఉపాధ్యాయులను సాయిబాబా దగ్గరకి పంపించి ఆ దైవం వరం పొంది, ఆయనవద్ద తర్ఫీదుపొందిన వారిని తీసుకొచ్చి యీ ఆదర్శ పాఠశాలలో ఆదర్శంగా చదువుచెప్పిస్తామని అంటున్నారు. ఇది ఆదర్శ చదువు అని వారు అనుకోవచ్చుగాని, పాతకాలపు మూఢనమ్మకాలతో మూఢచదువు చెప్పడానికి ఇది ఉపయోగపడుతుంది తప్ప ఇంకెందుకూ కాదు. సాయిబాబాపై మంత్రిగారికి భక్తి ఉంటే వారివద్దకు వెళ్ళి అడగండి ఇంతడబ్బు ఖర్చుపెట్ట నవసరం లేకుండా-మా ఆంధ్రరాష్ట్రంలో ఉన్న బాలబాలిక లందరికీ చదువువచ్చేట్లు చెయ్యండి అని వరం అడగండి. తెల్లారేటప్పటికి అందరికి చదువు వచ్చేస్తుంది. మీకు ఇంతడబ్బు ఖర్చుపుండదు ప్రతిపక్షాలతో చివాట్లూ వుండవు. ఆ విధంగా సాయిబాబాగారి వరంపొంది చేస్తే మాకు అభ్యంతరంలేదు. కాని, ఈ ఆదర్శ పాఠశాలల ఆదర్శం ఏమిటి? ఈనాడు గవర్నమెంటు చెప్పిన లెక్కల ప్రకారంగా ప్రాథమిక పాఠశాలలు 2,700 గ్రామాలలో పెడుతున్నారు. ఆరకంగా పెడితే 40 వేల ప్రాథమిక పాఠశాలలు.అయిదవ తరగతి వరకు చెప్పేవి వున్నాయి. నాలుగు వేలవరకు అప్పర్ ప్రైమరీవి వున్నాయి. ఇప్పుడు అదర్శ పాఠశాలలు అంటున్నారు. ఇది కొత్త విషయంకాదు, తెలుగులో ఆదర్శ పాఠశాల అన్నారు, ఇంగ్లీషులో వి పి నాయక్‌గారు ఎడ్యుకేషన్ శాఖ కార్యదర్శిగా వున్నాయన, పదేళ్ళబట్టి అయన మోడల్ స్కూల్సు అనిఅన్నారు. ప్రాథమిక మోడల్ స్కూల్సు, సెకండరీ మోడల్ స్కూల్సు, మోడల్ కళాశాలలు అదేరకంగా మోడల్ యూనివర్శిటీస్ అనే పథకం పెట్టారు. ప్రజలందరికి సమాన అవకాశాలు, సమాన విజ్ఞానము కాకుండా, డబ్బువున్న వారికి, పలుకుబడివున్న వారికి శక్తి ఉన్నవారికి- అమాట అనరు- వారికిగాను, తాలూకాకు ఒక మోడల్‌స్కూలు సమితికి ఒకటి,జిల్లాకు ఒకటి ఈరకంగా మోడల్ పెట్టి సంతోషించండి ఇవిదివ్యంగా వుంటాయి అని అంటున్నారు. ఇలాంటి గిమిక్స్, ఎత్తుగడలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మానుకోండి, మేము ఇంత చేయగలం, ఇంతచేయలేము అని చెప్పండి, ప్రజల సహకారంతో ఎంతవరకు సాధించగలరో, అంతవరకు చెప్పడం మంచిది. ఆదర్శ పాఠశాలలుపెట్టి మేము దేశాన్ని ఉద్ధరిస్తామని చెప్పే మాటలు విలువలేని మాటలు ఆరకంగా ప్రజలను మభ్యపెట్టడం మంచిదికాదు. ఇటువంటి బూటకపు ఎత్తుగడలుమాని, వాస్తవానికి రమ్మనమని నేనుచెబుతు

10-20 a m. న్నాను ఆదర్శ పాఠశాలలనేవి నిజంగా ఆదర్శ పాఠశాలలు కానే కావు. చీలికలు కల్పించడానికి కొంతమందికి ప్రత్యేకంగా ఉపయోగపడడానికి తప్ప, డబ్బు

వృధాగా ఖర్చు చేయడంతప్ప మరేమీ కాదు. ఎడల్ట్ ఎడ్యుకేషను గురించి నిరక్షరాస్యత నిర్మూలన గురించి అనేకం చెప్పారు. దీనిపై ఎన్ని కోట్లు ఖర్చు చేసినప్పటికి నిరుపయోగం. రావలసిన ఫలితాలు రావు. గ్రామాలలో అందరికి విద్యాబోధన చేయాలంటే ఒక ఐదు సంవత్సరాల ప్రణాళిక వేసుకుని ఈ నాడున్న ప్రాథమిక పాఠశాలలన్నింటిని అప్పర్ ప్రైమరీ పాఠశాలలుగా మార్చాలి. క్లాసుకు 30, 40 మంది విద్యార్థులుంటారు అనుకున్నప్పటికి మొత్తం 40 వేల పాఠశాలలు కావాలి. 40 వేల స్కూల్సు పెట్టినప్పటికి స్కూలుకు 10 మంది ఉపాధ్యాయులు కావాలంటే 4 లక్షల మంది ఉపాధ్యాయులు కావాలి. ఇప్పుడు మనకు 120 వేల మంది ప్రాథమికోపాధ్యాయులున్నారు. మరొక 280 వేల మంది ఉపాధ్యాయులను పెడితే, ఇప్పుడు యిచ్చే రూ. 400 లు. డిఏ తో కలిపి, ఇచ్చినప్పటికీ, సుమారు 3 లక్షల మంది ఉపాధ్యాయులను వేస్తాం అంటే సంవత్సరానికి రూ. 5000 లు చొప్పున 150 కోట్ల రూపాయలు అవుతుంది. ఇతర బందోబస్తులన్నింటికి మరొక 50 కోట్లు కావచ్చును. అంటే ఇప్పుడు ఖర్చుచేసే 71 కోట్లు కాక మరొక 200 కోట్లు ఖర్చుచేస్తే ప్రతి గ్రామంలో ఉండే జనాభాకు విద్య నేర్పే అప్పర్ ప్రైమరీ స్కూలు ఏర్పడుతుంది, నిరక్షరాస్యతా నిర్మూలనా కార్యక్రమాలన్నింటిని నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులకు అప్పగించడం వల్ల సాధ్యపవుతుంది. ఒకే సంవత్సరంలో యిదంతా చేయడం సాధ్యం కాదు. ఏటేటా 7—8 వేల స్కూల్సును అప్పర్ ప్రైమరీ చేయండి. ఇదొక కార్యక్రమంగా ఐదు సంవత్సరాలు చేస్తే ఆరవ ప్రణాళిక పూర్తి అయే నాటికి 1982-83 నాటికి మనం క్రొత్తగా ఎన్నికలకు వెళ్ళే సమయానికి మీగతావి ఏమిచేసినా చేయకపోయినా, ప్రభుత్వం 40 వేల అప్పర్ ప్రైమరీ పాఠశాలలు పెట్టడం మూలంగా బాల బాలికలకు విద్య నేర్పే సావకాశం కలుగచేస్తాం, నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులకు ఉద్యోగావకాశం కలిగించాము అని చెప్పుకోడానికి ఆస్కారం ఉంటుంది. ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకంగా ఉంటుంది. ఇటువంటి పద్ధతి మనం అవలంబించినప్పుడు విజ్ఞానంలో ముందుకు పోవడానికి వీలుంటుంది. ఇటువంటి ఆలోచనా పద్ధతితో ప్రయత్నం చేయాలి. అక్కడా అక్కడా మెరుగులు, నగిషీలు దిద్దాం అంటే కాదు. రంగు వేసామంటే కాదు. మౌలికంగా ఆలోచించి ముప్పై సంవత్సరాలుగా చేస్తున్న వాగ్దానాలు నెరవేర్చడం కావాలి. నేనేదో ఊహాజనిత ఆకాశ హార్మ్యం నిర్మిస్తున్నానని అనుకోవద్దు. ఇది మీరు చేయని నాడు మీరుచేసే వాగ్దానాలకు విలువ ఏమిటి అని అడుగుతున్నాను. మా దేశంలో ఏడవ తరగతి వరకు చదువుకునే భాగ్యం అందరకు లేదు, అదేదో డబ్బున్న వారికే సాధ్యపడుతుంది, మిగిలిన వారు మా మాటలతో కడుపు నింపుకోవలసిందే అని స్పష్టంగా చెప్పండి, అర్థం చేసుకోవచ్చు. నేర్పుతాం. నేర్పుతాం అంటూ అదే మార్గంలో పోతున్నారు తప్ప కొత్త మార్గం లేదు, మొదటి శాసనసభ సమావేశంలో ముఖ్యమంత్రిగారు నిరుద్యోగ భృతి కల్పిస్తాం అన్నారు. బాగున్నది. హరిజనులకు గిరిజనులకు, వెనుకబడిన ఇతర కులాలకు, ఆర్థికంగా వెనుకబడినవారికి కల్పిస్తాం అన్నారు. మేము అప్పుడే చెప్పాం—నిరుద్యోగంలో ఉన్నవారికి భృతి ఇవ్వ

దలచినప్పుడు హరిజనులకు గిరిజనులకు వెనుకబడినవారికి ఆర్థికంగా వెనుకబడినవారికి అని చెప్పడం సౌమ్యంగా ఉండదు. అందరికి ఇవ్వండి, అందుకు కొంత కేటాయించండి అన్నాం. ఈమధ్య ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనలబట్టిచూస్తే నిరుద్యోగ భృతి ఇవ్వడం భావ్యంగా ఉండదు. వృథా అవుతుందనే భావంతో వృత్తిలో శిక్షణ ఇస్తూ ఆ శిక్షణ కాలంలో నిరుద్యోగ భృతి ఇస్తాం అనే ఉద్దేశం కనిపిస్తున్నది. పేర్లు ఏమైనప్పటికి ఆచరణలో ఏమిటి అనేది చూడాలి. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం 8.5 లక్షల మంది నిరుద్యోగులున్నారు. అందులో సగం, అంటే నాలుగు లక్షలకు తక్కువ కాకుండా మెట్రిక్యులేట్లు ఉంటారు. నేను చెప్పిన పథకం అమలు చేసిననాడు మూడు లక్షలమంది ప్రాథమికోపాధ్యాయులకు వెన్వెంటనే ఉద్యోగాలు ఇవ్వడానికి వీలుంటుంది. మిగతా వృత్తులవారి సంగతి అట్లా ఉండగా, ఈ రకంగా చేసిననాడు చదువుకున్న వారిలో నిరుద్యోగి సమస్య పరిష్కారం అవుతుంది. గ్రామాలలో 7వ తరగతివరకు చదువు చెప్పడానికి సాధ్యమవుతుంది. ఉపాధ్యాయుల కోరికలను మరింత సమగ్రంగా ఆలోచించడానికి వీలుంటుంది. ఈ పథకాన్ని తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను. ప్రభుత్వం మరొకటి కూడా అంగీకరించింది—టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయం. ఉన్న విషయం చెప్పినందుకు సంతోషం. 12 టెక్నికల్ హైస్కూల్స్ పెడతారట. ఐటిఐలకు టెక్నికల్ హైస్కూల్సు అని ముద్దు పేరు పెట్టినందుకు సంతోషం. 8వ తరగతి తరువాత అందులో చేర్చుకుని శిక్షణ ఇస్తామనిఅన్నారు. ఎంతమందికి ఇందులో అవకాశం ఉంటుంది ? ఐటిఐలతో సంబంధం లేకుండా ఇది వేరే శిక్షణ ఏమోనాకు తెలియదు. 750 మందికి ప్రవేశం ఇస్తాం అన్నారు. 12 సంవత్సరాలు వచ్చి 7 వ తరగతి పూర్తి చేసుకున్న వారు పై తరగతులకు వెళ్ళినవారు ఇందులోనికి వెడతారు. హైస్కూల్స్‌లో ఇందులోనుంచి 15 శాతం మాత్రమే చదువుకుంటున్నారని మంత్రిగారు చెప్పారు. 8వ తరగతి ఐన తరువాత శిక్షణ అనేది 750 మందికి కాదు. కనీసం 7500 మందికైనా ఉండాలి. లెక్కలను తలక్రిందులుచేసి రిఎప్రాప్రియేషన్ చేసే అధికారం మీకు ఉంది. మమ్మల్ని మభ్యపెట్టి ఇక్కడ పాస్‌చేసే మొత్తాలకు వాస్తవంగా అమలులో చేసే ఖర్చుకు ఏమీ సంబంధం ఉండదు. మాచేత వోటింగు ఒక విధంగా చేయించి తరువాత ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేసుకోడం మామూలై పోయింది. కనుక 750 ని 7500 చేయడం కష్టమైన విషయం కాదు. ఈ సంవత్సరానికి 7500 మందికి అప్పర్ ప్రైమరి పూర్తి చేసుకుని సెకండరీ స్కూల్సులో ప్రవేశించడం సాధ్యం కాని వారికి ఈ రకంగా వృత్తి శిక్షణ అవకాశం కలిగిస్తే వారికి స్టయిపెండ్స్ ఇచ్చి శిక్షణ ఇవ్వడంతోపాటు సెకండరీ విద్య అదనంగా టైంలో 2-4 గంటలు చదువుకునే అవకాశం కలిగిసే ట్రైనింగ్ ప్లస్ ఎర్నింగ్ ప్లస్ లెర్నింగ్—మూడు సాధ్యం అవుతాయి. శిక్షణ సంపాదించుకుంటారు. పై చదువు కూడా చదువుతుంటారు. ఈ రకంగా ఐటిఐ శిక్షణకు 750 మందికి కాకుండా 7500 మందికి ఈ సంవత్సరం పెట్టవలసి వస్తుంది. దీనిక్రింద పది సంవత్సరాల ప్రణాళిక వేసుకుంటె మనం అనుకున్న ఆశయం కొంతవరకు చేరుకోగలుగుతాము.

గత సంవత్సరం 800 వుంటే ఈ ఏడు 750 చేసినదానికి మంత్రిగారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలో, వున్నదానిని మేలు అని సంతోషపడాలో అర్థం కావడం లేదు. స్కూల్ ఫైనల్ పాస్ అయిన వారు చదువుకోడానికి 24 పాలిటెక్నిక్ స్కూల్స్ వున్నాయని అన్నారు. అది కూడ చాలదు. దానిని పది రెట్లకు పెంచాలి. ఇదంతా డబ్బుతో కూడుకున్న పని, మా వల్ల కాదు, మేము చేయగలిగినది చేశాము అంటే 100 సంవత్సరాలు అయినా యిదే రీతిగా వుంటుంది. ఉన్న మాట ప్రజలకు చెబితే మంచిది కాని ప్రజలను మభ్యపెట్టే విధంగా 10 పాలిటెక్నిక్స్ పెట్టాము, 10 టెక్నికల్ స్కూల్స్ పెట్టాం అనేదాని వల్ల ఏమీ కాదు. ఈ సమస్యను పరిష్కరించడానికి 10 సంవత్సరాలైనా చాలదు. 10 శాతము చొప్పున పెంచుకుంటూ పోతూ 1990 నాటికి సెకండరీ విద్యలో ఈ ఏర్పాటు చేస్తామని చెప్పండి. 1990 నాటికి చేతకాకపోతే ఇంకొక 20 సంవత్సరాల్లో అయినా చేస్తామని ఒక పథకము వేసుకుని చెప్పండి, అంతేకాని అక్కడ స్కూలు పెట్టాం, ఇక్కడ కాలేజి పెట్టాము, ఇంత డబ్బు ఖర్చు పెట్టాము, ఇన్ని పుస్తకాలు యిచ్చాం అన్నదానివల్ల ఏమీ చేయడం లేదని ఎవరైనా అన్నారా ? గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 10 శాతం పెంచలేదని ఎవరైనా అన్నారా? ఎంత చేశామని కాదు. పెట్టుకున్న విషయాలను ఎంతవరకు నెరవేర్చారనేది ఆలోచిస్తున్నారా అనేది చూడాలి. ప్రాథమిక పాఠశాలల సిలబస్ చూడండి. దేశ ఐక్యత దృష్ట్యా, బాలబాలికల విద్యా ప్రమాణాల దృష్ట్యా, ఆంధ్రదేశము సమాన గౌరవముతో బ్రతకాలన్నా త్రిభాషా సూత్రాన్ని ఎంత త్వరగా బుట్టదాఖలాచేస్తే దేశం అంత భద్రతగా వుంటుంది. ఒకే భాషా సూత్రము వుండాలనేది నా వాదన, మా పార్టీ వాదన. 5 వ సంవత్సరం నుంచి 12 వ సంవత్సరం వరకు చదువుకునే 7 వ తరగతి పిల్లలవరకు త్రిభాషా విధానము అవసరమైన నిర్బంధము. హిందీని 7 వ తరగతి నుంచి 5 వ తరగతి నుంచి ఇంగ్లీషు పెడతారనే ప్రకటన చూశాను. హిందీని పిల్లల మీద ఎందుకు రుద్దుతారు ? అసలు తెలుగుభాషే రాదు. తెలుగుభాష వ్రాయడం చేతకాదు, హిందీని నేర్చుకోవాలట. ఇంకొక విద్యావేత్త ఇంగ్లీషును 4 వ తరగతి నుంచి పెడతాము అన్నారు. త్రిభాషా పండితులుగా చేసి ఏమి ఉద్ధరించాలని అనుకుంటున్నారు. ఒకే భాష 7 వ తరగతి వరకు వుండాలి. రెండవ భాష ప్రసక్తే లేదు. 7 వ తరగతి వరకు వారి మాతృభాషలో వ్రాయడం, చదవడంలో శక్తిసామర్థ్యాలు కలుగజేసి, గణితము, ప్రపంచ పరిణామాలను తెలుసుకొనడానికి చరిత్ర, సాంఘిక సమస్యలు, సాంఘిక విజ్ఞానము చెబితే ఆ 7 సంవత్సరాలలో అంతకంటె ఎక్కువ సాధించవలసినది ఏమీ వుండదు. సెకండరి ఎడ్యుకేషన్‌లో కూడ మాతృ భాషతో పాటు విద్యార్థి తన యిష్టము వచ్చిన యింకొక భాషను నేర్చుకోవడానికి అవకాశం యివ్వాలి. బలవంతం చేయకూడదు. కాలేజీ ఎడ్యుకేషనులో అవసరమైనపుడు, వృత్తి విద్యకు హిందీని, ఇంగ్లీషును నేర్చుకోవాలి. 10-30 a.m.

దేశ ఐక్యత అనే పెద్దమాట వాడి నిర్బంధం చేయడం న్యాయంకాదు. దేశ ఐక్యత కావాలని అందరం అనుకొంటున్నాం. బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోట్లాడడానికి ఆనాడు హిందీ గురించి చెప్పాం. దానిని దృష్టిలో పెట్టుకొని హిందీని నేర్చుకుంటే తప్ప వేరే మార్గము లేదనేది న్యాయం కాదు. ఏదో 50 సంవత్సరాలలో పెడతారనేది సమస్య కాదు. ఈ విధానమువల్ల దేశ ఐక్యతకు బదులు దేశాన్ని విచ్ఛిన్నంచేయడం అవుతుంది. ఉత్తర హిందూస్థానములో హిందీ తప్ప ఇంకొక భాషను వారు నేర్చుకొనడంలేదు. ఇంగ్లీషును తీసిపారవేసేయాలని చెప్పడంలేదు. తమిళనాడులో తమిళం, ఇంగ్లీషు తప్ప ఇంకొకటి లేదని వారు అంటున్నారు వారిచేత హిందీని బలవంతంగా నేర్పించగలరా? హిందీని బలవంతంగా ఎందుకు పెట్టాలి? విజ్ఞానము పెంపొందించుకొనడానికి ఇంగ్లీషును నేర్చుకోవాలంటే నేర్చుకోమనండి. 100, 200 సంవత్సరాలుగా బ్రిటిషు ప్రభుత్వము వుండటంవల్ల ఇంగ్లీషులో చదవడం, వ్రాయడానికి అలవాటు పడ్డాము. హిందీతోపాటు వివిధ జాతీయభాషలు విద్యాబోధనలో కాని, పరిపాలనా యంత్రాగాన్ని నడిపించడానికి గాని సమానస్థాయిలో వున్నాయి. తాత్కాలికంగా హిందీని, ఇంగ్లీషును ఉపయోగించవచ్చు. హిందీలోనే నడపాలని కేంద్రం అనుకో కూడదు. రైల్వేలలో గాని, పోస్టాఫీసులలోగాని వున్న తెలుగువారు హిందీని నేర్చుకోవాలా? ఉత్తర హిందూస్థానములో ఉద్యోగంపైవస్తే అక్కడ గ్యారంటీ ఏమి ఉంది? త్రిభాషా సూత్రమనేది చాల పొరపాటు. దురదృష్టవశాత్తు మన మంత్రిగారు ఇంకా పాత అలవాట్లనే పడిపోతున్నారు. దేశానికి ఏ రకముగాను లాభములేదు. తెలుగుభాషకు అన్యాయం జరుగుతోంది. తెలుగు ప్రజలకు అన్యాయం జరుగుతున్నది. మిగతా భాషలలో నేర్చుకొనడానికి, శాస్త్రవిజ్ఞానము పెంపొందే అవకాశం లేకుండా హిందీ నేర్చుకొనవలసివస్తుంది. స్కూల్ ఫైనల్‌లో సున్న మార్కులు వచ్చినా పాస్ చేయాలని కర్నాటక ప్రభుత్వం ఇదివరకు అన్న ఆ పద్ధతి యిపుడు అమలులో వుందో లేదో తెలియదనుకోండి. ఇక్కడ 15 పెర్సెంటు హిందీలోవస్తే పాస్ అన్నారు. ఎందుకు ఈ నాటకము, 15 మార్కులు 10 మార్కులతో పాస్ అవడం పాస్ అవడమా? అందువల్ల త్రిభాషాసూత్రాన్ని రద్దుచేసి 7వ తరగతివరకు మనము అందుబాటులోవున్న చదువులు చెప్పాలి. అంతకంటె ఎక్కువ ఆశించవలసిన అవసరం లేదు. ఆ రకంగా సిలబస్‌ని మార్చాలి.

ఇక ఉపాధ్యాయుల సమస్య. ఉపాధ్యాయుల గురించి రోజూ పత్రికలలో చూస్తూవుంటాం. పంచాయతీ సమితులలో మాకు చాలా కాలముగా అనుభవం వుంది. మంత్రిగారు చాల మర్యాదగా, చాల సామరస్యముగా మాట్లాడుతారు. ఉపాధ్యాయులు శాసనమండలిలో ధర్నా చేసినప్పటికి, సెక్రటేరియట్ ముందు ధర్నా చేసినప్పటికి మంత్రిగారు సానుభూతితో మాటాడి ఉపాధ్యాయుల కోర్కెలన్నీ తీరుస్తూ, వారి హక్కులన్నీ యిస్తామని వాగ్దానం చేస్తారు. వీరిచ్చిన వాగ్దానాలను ఎంతవరకు అమలుజరిపారు అనేది నా పాయింటు. వారివల్ల కాదు' ఏమి చేయగలుగుతారనేది ఆలోచిస్తే బాగుంటుంది కాని ఉపాధ్యాయులు అడిగినపుడు చేస్తామని చెప్పడం అమలులోకి వచ్చేటప్పటికి ఏదీకూడా అమలుజరపకుండా

పోవడం జరుగుతున్నది. ఈ పద్ధతులు మానుకోవాలి. 1968కి ముందు వీరు బాకీపడి వున్నారు. ఇపుడు 1979. కోటి రూపాయలవరకు ఉంటుంది. 171 కోట్లు విద్యకోసం ఖర్చుపెట్టే ఈ ప్రభుత్వం కోటి రూపాయలు 10 సంవత్సరాల క్రితం వాగ్దానం చేసినది యివ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారు ? అన్ ఎయిడెడ్ స్కూల్స్ బాలురస్కూల్స్ అయితే 5 సంవత్సరాల తరువాత ఎయిడెడ్ స్కూల్స్‌గాను, బాలికల స్కూల్స్ అయితే 3 సంవత్సరాల తరువాత ఎయిడెడ్ స్కూల్స్‌గా చేస్తామని ఎయిడెడ్ స్కూల్స్‌గా కొంతకాలం నడిపితే భవిష్యత్తులో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ప్రభుత్వం చెప్పినది. ఇంతకన్న పనికిమాలిన విధానము, తప్పుడు విధానము మరొకటి లేదని మనవి చేస్తున్నాను. ఈ పద్ధతి వున్నంతవరకు ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు ఎడతెగని పోరాటం జరుగుతూ వుంటుంది. ఎవరైనా 10 స్కూల్సు పెట్టుకుని అన్ ఎయిడెడ్ స్కూల్సుగా 5 సంవత్సరాలు నడిపితే 5 సంవత్సరాల తరువాత ఎయిడెడ్ స్కూల్సుగా తీసుకుంటారట. మొదటి 5 సంవత్సరాలలో కూడ వారు ఉపాధ్యాయులకు పూర్తి జీతము యిస్తున్నట్లు వ్రాసుకున్నా పూర్తి జీతము ఇవ్వరు. మొదట 5 సంవత్సరాలు అన్ ఎయిడెడ్ స్కూల్సుగా తంటాలుపడితే తరువాత గ్రాంటు యిస్తామని అంటున్నారు. ఎవరుపడితే వారు విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చుకోడానికి ప్రభుత్వం ప్రోత్సహించడం తప్ప ఇంకేమీ కాదు. ఏదో రకంగా కిందా మీద పడితే 5 సంవత్సరాల తరువాత గ్రాంటు వస్తుంది.

ఎయిడెడ్ స్కూల్సులోని ఉపాధ్యాయులకు జీతాలు చెక్స్‌ద్వారా అంద చేస్తామని అంటున్నారు. దానిలో 10 శాతము అయినా మేనేజిమెంటుకు యివ్వక పోతే జీతము డబ్బు ఉపాధ్యాయులచేతికి రాదు. మంత్రిగారు ఇక్కడ అంగీకరించకపోవచ్చు. వారి ఛాంబరుకి వెళ్ళినపుడుగాని, వారి యింటికి వెళ్ళినపుడు గాని ఇవన్నీ నిజమే, మావల్ల ఏమి అవుతుంది అంటారు. మంత్రిగారు ఒప్పించాలి, విధానము మార్చాలి. నూటికి 90 ఎయిడెడ్ స్కూల్సు ప్రభుత్వమునుంచి తీసుకున్న ఎయిడ్‌తో నడుస్తున్నవి తప్ప మరొకటి కాదు. ప్రభుత్వపు డబ్బుతో నడిపి జేబులు నింపుకోడానికి తయారవుతున్నాయి. ప్రభుత్వ సహాయములేకుండా ఏ ఎయిడెడ్ స్కూలు నడవదు.

శ్రీ బి. వెంకటార్మిరెడ్డి :—చెక్స్ డైరెక్టుగా ఉపాధ్యాయులకు యిచ్చినపుడు వచ్చే యిబ్బంది ఏమిటి ? దీనిలో మేనేజిమెంటుకు కమిషన్ ఎట్లా పోతుంది ? 10-40 a.m

శ్రీ పి. సుందరయ్య:—నూటికి 90 వంతులు ప్రభుత్వమే ఇస్తోంది. నూటికి నూరుపాళ్ళు ఖర్చు ప్రభుత్వమే భరిస్తూ ప్రైవేటు మేనేజిమెంటును ఎందుకు తీసుకురావాలి ? మా అధికారులు చేతకాని వారు. లంచగొండులు. కంట్రోల్ లేదు. ఎంత తక్కువ వుంటే అంత మంచిది అనేది విధానమయితే చెప్పలేను కాని నూటికి నూరు పాళ్లు ప్రభుత్వం ఖర్చు పెడుతూ వారికి ఎందుకు యిస్తున్నారు ? మేనేజిమెంటు మీద కంట్రోలు ఉన్నదా ? కాగితము మీద మాత్రం కంట్రోలు వుంది.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— డైరెక్ట్‌గా చెక్స్ టీచరుకు పోయినపుడు వారు మేనేజిమెంటుకు కమీషన్ ఎందుకు యివ్వాలో చెబుతారా ?

శ్రీ పి. సుందరయ్య :—దౌర్బల్యాన్ని మీరు ప్రోత్సహించి, అది ఇపుడు పోవాలంటే నేను ఏమి చెప్పను ? దేశములో అందరికి ఉద్యోగాలు కల్పించి యిచ్చిన రోజున ఎవ్వరూ కమీషన్‌లాంటిది యివ్వరు నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నపుడు మీరు చెక్స్ ద్వారా పంపుతున్నారు. వారి ఉద్యోగానికి గ్యారంటీ లేదు. అనేక పెనాల్టీలు వున్నాయి. రు 500/లకు చెక్ వస్తే డొనేషన్ క్రింద ఏ రు.50/ లో ఇస్తే తప్ప ఈ స్కూలులో వుండే దానికి వీలు లేదని చెబుతారు. ప్రైవేటు మేనేజిమెంటు అనేది విద్యా విధానానికి చీడపురుగులా తయారైనదని చెప్పాలి. దానిని తీసివేసి విద్యా విధానమును బాగు చేయాలి. మైనారటీ స్కూల్స్ వున్నాయి. వాటికి ఇవ్వాలి కదా అన్నారు. రాజ్యాంగం ప్రకారం మైనారిటీలు స్కూల్స్ పెడితే మీరు తప్పని సరిగా వాటిని రికగ్నైజ్ చేయాలి వారు స్వంత డబ్బు పెట్టుకుని నడిపితే మీరు ఎయిడ్ యివ్వ వలసిన అవసరం లేదు, అందువల్ల ఎయిడెడ్ స్కూల్స్ విధానము ఎత్తివేసి ప్రజలకు కావలసిన స్కూల్స్‌ని ప్రభుత్వమే నడపాలి. మైనారిటీస్ స్కూల్స్ పెట్టవచ్చు. నడప వచ్చు. వారు వారి సంస్థలనుంచి డబ్బు తెచ్చుకొంటారు. అనేది వేరే విషయం, దానిని సాకుగా చెప్పడం సరియైన పద్ధతి కాదు. ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడ్ మొదలైనవి అమలు చేయలేదని డిమాండ్స్ వున్నాయి. చేయరు. చేస్తారనే గ్యారంటీ లేదు. మిగతా ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధంగా జీతాల విషయంలో కాని మరొక సౌకర్యంగాని కలుగ జేస్తున్నారో అదే రీతిగా ఉపాధ్యాయులకు కూడ ఎందుకు యివ్వరు ? ఉపాధ్యాయులను వేరుగా ఎందుకు చూస్తారు ? రిటైర్డ్ టీచర్స్ 1969-73 ఒక రకము 1973-78 ఒక రకముగాను చూస్తున్నారు. ఇప్తికి వున్న హాయ్యర్ గ్రేడ్ టీచర్ కాని సెకండరీ గ్రేడ్ టీచరు గాని ఈ రోజున వున్నవారు అందరి ఒకేరకముగా పెన్షన్ లువ్వాలి. రు. 100/లు కనీస పెన్షన్ యిస్తామని ప్రకటన చేశారు. దానికి బడ్జెటు ప్రొవిజను లేదు. చెప్పిన మాటలు పత్రికలలో వస్తాయి. అచరణలో ఉండదు. టోకన్‌గా కూడ బడ్జెటులో పెట్టలేదు. ఉపాధ్యాయులను ఒకే మేనేజిమెంటు క్రిందకు తీసుకురావాలి. ట్రాన్స్‌ఫర్ అనేది ఒకే ఆయుధముగా పెట్టుకుని సమితి అధికారులు వారి ప్రజల తరపునుండి అఖిలపక్ష విద్యా కౌన్సిల్‌ని ఏర్పాటు చేసి సమితుల మీద ఆజమాయిషీ వుండే విధంగా ఏర్పాటు చేస్తే తప్ప వేరే రకంగా చేస్తే కాదు. అందువల్ల ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులతో కూడ అఖిల పక్ష కమిటీలను ఏర్పాటు చేసి వారిద్వారా సమస్యలను పరిష్కారం చేయాలి.

ప్రభుత్వం ఏటేటా టెక్స్ట్ బుక్స్‌ని మార్చవలసిన అవసరం ఏమి వచ్చింది స్టాండర్డ్ బుక్స్ పెట్టినపుడు 5 సంవత్సరాలకొకసారి విజ్ఞానము పెరిగింది అనుకొన్నపుడు మారిస్తే అర్థము వుంటుంది కాని ఏటేటా మార్చడములో అర్థము లేదు.

ఇంత పెద్ద కట్టగా నోటు బుక్స్ తీసుకురావాలంటారు విద్యార్థులను. రాష్ట్రానికి 5000 టన్నుల కాగితము రావలసినది 1000 టన్నులు మాత్రమే వచ్చిందని ప్రభుత్వం చెబుతుంది. 200 పేజీల నోటు బుక్స్ ఎందుకు ? 10 మాసాల టైము వుంది కదా. నెలకు 50 పేజీల పుస్తకము తీసుకురండి అని చెప్పవచ్చు కదా. 2 నెలల ముందుగానే అన్ని పుస్తకాలు కొనాలనేటప్పటికి బ్లాక్ మార్కెటుదార్లను ప్రోత్సహించడం తప్ప మరొకటి ఏమీ కాదు. అడ్మిషన్ ఫీజు అని, స్పెషల్ ఫీజు అని వసూలుచేస్తారు హైస్కూలు విద్యవరకు ఉచితముగా నేర్పడానికి ప్రయత్నం చేయాలి, విద్యాలయాలలో ఎన్నికలు స్వేచ్ఛగా జరిగే ప్రయత్నం చేయాలి. ఉపాధ్యాయులకు సంబంధించి వివిధ సంఘాలు లేకుండా ఒకే సంఘంగా వుండే ఏర్పాటు చేయాలి. 10 శాతము ఉపాధ్యాయులు ఒక సంఘంగా ఏర్పడే దానికి గుర్తింపు యిచ్చే విధంగా ఏర్పాటు చేయాలి.

కాలేజీలలో అనేకం జరుగుతున్నాయి. నాగార్జున యూనివర్శిటీలో జరుగుతున్న కుంభకోణం మంత్రిగారి దృష్టికి తెచ్చాం. మంత్రిగారు తమ సానుభూతి తెలియచేశారు. ఆచరణలో సున్న.

నాసూచన ఏమంటే విశ్వవిద్యాలయాలు కాలేజీలు ఎలక్టెడ్ బాడీస్ క్రింద 10-50 a.m. వుండేట్లు చూడాలి. సిండికేట్, సెనేట్ మూడు మాసాలకు ఒకసారి సమావేశమై మూడు నాలుగు రోజులు కూర్చుని పరిస్థితులతు రెవ్యూ చేయడం చెక్ చేయడం జరుగుతూ వుండాలి. సిండికేటులో అందరు కూడ ఎన్నుకోబడి, టీచర్సు విద్యార్థుల తరఫున సగము మంది వుండి, మిగిలిన సగములో సగము మంది ప్రజా ప్రతినిధులు శాసనసభ్యులు గాని ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు గాని వుండాలి. విద్యార్థులకు అక్కడ పనిచేసే వారికి మిగిలిన ప్రాతినిధ్యం పెట్టుకొని చేయాలి. సిండికేటు, సెనేట్ మాటలు చెప్పే టాకింగు బాడీస్‌గా తయారు అయితే ఉపయోగం లేదు. ప్రభుత్వ విధానములో మార్పు చేసినప్పుడే ప్రభుత్వం అనుకున్న సమస్యలు కొంతవరకు అయినా చేశామనిపించుకుంటారు. మంత్రిగారికి చెబుతున్నాను. గత సంవత్సరము కన్నా యిన్ని చేశామని దండకం చదివారు. మళ్ళీ సమాధానములో దండకం చదవవచ్చు. 30 ఏండ్ల నుండి మీరు చదువుతున్నారు, మేము వింటున్నాం. మేము మా దండకాలు చదువుతున్నాము. దేశము భవిష్యత్తు ఎలా వుంది ? ప్రజలను దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు చెప్పిన ప్రణాళిక ప్రకారము అయినా చర్య తీసుకోవాలి. దానినిబట్టి ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు గాని ప్రజలకు గాని సంబంధం వుంటుంది. ఎల్లకాలం ఇదే రీతిగా జరుగదు. 30 ఏండ్లు గడిపాము. అదేవిధంగా జరుగుతుంది అనుకోవద్దు. ఈ రోజు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆదుర్దాతో ఆవేశముతో యీ పరిస్థితులు మారాలి అని వస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే యీ అగ్ని పర్వతం బ్రద్ధలవుతుంది. ఆ రోజు పోలీసులు, మిలటరీ ఏమీ చేయలేరు. విశాఖపట్నములో మిలటరీ మీ చేతిలో వున్నట్లు కన్పించడం లేదు. అందుకని ఉపాధ్యాయుల, విద్యార్థుల ప్రజల సమస్యలను తీర్చడానికి చూడాలి. చిన్న చిన్న

వివరాల్లోకి నేను పోదలచుకోలేను. అనేక అన్యాయాలు జరుగుతున్నాయి. మన విద్యా విధానములో మార్పులు రావాలి. అది ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—అధ్యక్షా, సాధారణ విద్య, సాంకేతికవిద్య, కళ, సంస్కృతి మొదలైన వివిధ అంశాలతో కూడుకొని వున్న మిశ్రమ డిమాండును విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టారు. దాని క్రింద రూ. 171.13 కోట్లు కేటాయించారు. దానిని నేను బలపరుస్తూ కొన్ని సూచనలు యివ్వదలచుకున్నాను.

ప్రాథమిక విద్య కొరకు యీ సంవత్సరము బడ్జెటు క్రింద 71.76 కోట్లు కేటాయించారు. రాజ్యాంగం నిర్దేశించిన విధంగా ఉచిత నిర్బంధ విద్య అమలు జరపాలనే లక్ష్యముతో ప్రభుత్వము, గత ప్రభుత్వాలు చాలా గట్టి ప్రయత్నాలు చేసినప్పటికి కేటాయించిన మొత్తము చాలకపోవడంవల్ల గత సంవత్సరము అనుకున్నలక్ష్యాన్ని చేరలేకపోయినట్లు 11-13 సంవత్సరాల మధ్యనవున్న పిల్లలను 30 శాతం మేరకు 6-11 సంవత్సరాల మధ్యనవున్న పిల్లలను 75.6 శాతము మేరకు మాత్రమే చేర్పించడం సాధ్యమైందని, రాబోయే సంవత్సరాలలో విస్తృతంగా యించుమించు నూటికినూరుపాళ్లు అమలు జరపాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మంత్రిగారు సెలవిచ్చారు. ఒక విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ టార్గెటునుబట్టి 6-11 సంవత్సరాల మధ్యన వున్నటువంటి పిల్లలనుగాని 11-13 సంవత్సరాలమధ్యన వున్న పిల్లలను గాని 1-13 సంవత్సరాల మధ్యన వున్న పిల్లలను చేర్పించాలని ప్రభుత్వం వుత్తర్వులు జారీ చేస్తుంది. ఉపాధ్యాయులు, విధిగా చేర్పించాలని చెబుతారు. ఇ ఓ.ఎడ్యుకేషను గ్రామాలకు వెళ్ళి ఆదేశాలమేరకు పదో పశువులు కాస్తున్న పిల్లలను గొర్రెలకాపర్లను బలవంతంగా ఎన్‌రోల్‌మెంటు చేసినట్లు కన్పిస్తుంది. యాక్చువల్‌గా చేర్పించినటువంటి పిల్లలు క్లాసుల్లోకి రావడం లేదు. హాజరీపట్టీలో పేర్లు ఉంటాయి. వారు ఎక్కడో గొర్రెలు కాస్తూ వుంటారు. ఉపాధ్యాయులు టార్గెట్ కొరకు ఎంతో మందిని చేర్పించడం జరుగుతుందని చెబుతున్నాను. అంకెలవరకు జరుగుతుంది అమలులో లేదు. ఆ పరిస్థితులను నిరోధించడానికి ప్రత్యేకమైనటువంటి పథకాలను తీసుకుంటున్నట్లు చెప్పారు. దానికి సంబంధించి ప్రత్యేక ఉద్యమాలు తీసుకురాబోతున్నట్లు, ప్రస్తుతమున్న పాఠశాలల్లోని మిగులు సిబ్బందిని మళ్ళించడం ద్వారాను, కొత్తగా 3332 ఉపాధ్యాయులను నియమించడం సాయంత్రం పాఠశాలలను ప్రారంభించడం, అవసరాలకు అనుగుణంగాను, తల్లితండ్రుల వృత్తి ఉపాధులకు అనుగుణంగాను సెలవులను సవరించడం మొదలయిన, పథకాలను ప్రవేశపెడుతున్నారు. హర్షదాయకమైన విషయం. ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినప్పటికి మంత్రిగారు డిమాండులో తెలిపినట్లుగా తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితివల్ల తమ పిల్లలను స్కూల్సులోకి పంపలేక పోతున్నారు. ఆర్థిక దౌర్బల్యమే గాకుండా విద్యార్థులకు శిక్షణ యిచ్చే చిత్తశుద్ధితో స్కూల్సుకు రప్పించి చదువుచెప్పే ఉపాధ్యాయులు లేకపోవడం, ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్సు యించుమించు పంచాయతీ సమితుల అధ్యక్షుల,

జిల్లా పరిషత్తుల చైర్మన్‌ల చేతుల్లో పెట్టడం వల్ల వారు వారి గ్రామాలల్లో తమ యిండ్ల వద్ద ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటున్నారు. టీచరు పాఠం చూచుకోడానికి పోతే గొర్రెలు కాయడానికి విద్యార్థులు పోయే పరిస్థితిలో విద్యావిధానం తయారు అయింది. దీనికొరకు ప్రయోజనాత్మక పథకాలను ప్రవేశపెట్టినా, ట్రాన్స్‌ఫరుకు సంబంధించి పంచాయతి వ్యవస్థ నుండి వేరు చేసి ట్రాన్స్‌ఫర్సును డి. ఓ. కన్‌కరెన్సుతో జరిపి ఉపాధ్యాయుల మీద ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపే చర్యలు తీసుకునే పద్ధతిలో ఎడ్యుకేషను బోర్డుకు అప్పగిస్తేతప్ప పంచాయతి వ్యవస్థలో వుపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్సును కంట్రోలు చేయడం సాధ్యం కాదు ఉపాధ్యాయులను కంట్రోలు చేసి వారిలో చిత్తశుద్ధిని పెంపొందించిననాడే కట్టుదిట్టంగా విద్యలు అమలు జరగడానికి వీలుంటుంది.

ప్రాథమిక విద్యకు సంబంధించి కొత్తగా అదనంగా పాఠశాలలు లేని ప్రాంతాలలో పాఠశాలలను స్థాపించడానికి నిర్ణయం చేసినట్లు మంత్రిగారు ప్రకటించారు. చాలా సంతోషం. ఇప్పుడు స్కూల్స్ లేని చోట వాటిని స్థాపించడం అదనంగా సిబ్బందిని నియమించడం, మిగులు సిబ్బందిని తరలించడం, యిలాంటి పథకాలను రూపొందించినట్లు పేర్కొన్నారు. కాని ఇప్పుడు వున్నటువంటి పరిస్థితులలో ఉపాధ్యాయుల చిత్తశుద్ధి లోపం వల్లనైతేనేమి, తల్లిదండ్రుల ఆర్థిక దౌర్బల్యం వల్లనైతేనేమి యితరత్రానైతేనేమి అనుకున్న టార్గెటు రీచ్ కాకపోవడమే గాకుండా గ్రామాలకు వెళితే స్కూలు వుండనే వాతావరణం లేని పరిస్థితి వుంది. ఎక్కడ పోయినా నూటికి 90 గ్రామాలలో ప్రాథమిక విద్యకు స్కూల్ బిల్డింగ్సు లేవు. మాస్టర్లు రామ మందిరములోనో అరుగుల మీదనో విద్యను నేర్పుతారు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు విజిటుకు వచ్చినప్పుడు బ్రతిమిలాడి పొలాల్లో వున్నవారిని తీసుకువచ్చి ఆ రోజు వరకు చూపిస్తారు బడి వుండడము, గుడిలాంటి పవిత్రమైనటువంటి బడికి తప్పనిసరిగా వెళ్ళాలనే వాతావరణం లేదు. ఒక రోజు ఒక అరుగుమీద మరొక రోజు మరో అరుగుమీద విద్య సాగుతున్నది. కొత్తగా విద్యాలయాలు స్థాపించడం అవసరమే. కాని కొత్తగా స్థాపించడానికి బదులు పాత ప్రాంతాలలో స్కూల్ బిల్డింగ్సు విధిగా నిర్మించాలి. దానికి ఎంతైనా ప్రభుత్వం గ్రాంటు యివ్వాలి. లేకపోతే వర్షం పడినా స్కూల్‌కు సెలవు, గాలి వచ్చినా సెలవే సంవత్సరానికి 365 రోజుల్లో 200 రోజులకుపైనా సెలవులు వుంటాయి గట్టి వాన వచ్చినా సెలవు, గట్టి గాలి వచ్చినా సెలవు అరుగుమీద నుండి పొమ్మంటే సెలవు, యీ విధమైన దుస్థితి వుంటే విద్య గరపడానికి వాతావరణం లేదు. దానిని సృష్టించవలసిన అవసరముంది.

ఉన్నత విద్య కొరకు కొంత ఎమౌంటును కేటాయించారు. అది ప్రాథమిక విద్య పరిస్థితిలోనే వుంది. జూనియరు కళాశాలలకు హైస్కూల్స్‌కు కూడ సరైన బిల్డింగ్సు లేవు. చాలావరకు హైస్కూల్స్ పాకలలో వున్నవి. ఈ సంవత్సరం పాక వేయకపోతే విద్యార్థులు చాల యిబ్బంది పడవలసివస్తుంది.

11-00 a. m. ఉన్నత విద్యకు సంబంధించి పాఠశాల భవనాల నిర్మాణం పెద్ద సమస్యగా ఉంది. ఇక కళాశాలలకు వచ్చేప్పటికి విద్యార్థుల సంగతి మనకు తెలుసు. ప్రతి సంవత్సరం పాస్ అయిన విద్యార్థులకు సీట్లు కల్పించలేనటువంటి పరిస్థితులలో ఈనాడు మన పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం అదనంగా కొన్ని కళాశాలలు స్థాపించ దలచినట్లు మంత్రిగారు ప్రకటించారు, చాలా సంతోషం. ఇప్పుడు చాలా జూనియర్ కళాశాలలకు బిల్డింగులు లేవు. కొన్నికొన్ని హైస్కూళ్లలోనే అవి ఉండడంవల్ల హైస్కూల్సుకు ఇబ్బంది వస్తున్నది. కళాశాలలకు ఇబ్బంది వస్తున్నది. ఈ జూనియర్ కళాశాలలు పనిచేస్తున్నటువంటి జూనియర్ లెక్చరర్స్ దుస్థితి మంత్రిగారి దృష్టికి వచ్చే ఉంటుంది. 1970వ సంవత్సరంలో కొన్ని ఇంటర్‌వ్యూలు జరిగాయి. తదుపరి కూడా జరిగాయనుకోండి. ఒకే అర్హత కలిగి, ఒకే డిగ్రీ ఉన్నటువంటివారిని అధికారులు ఇంటర్‌వ్యూ చేసి ఇంటర్‌వ్యూలో బాగా స్కోర్ చేసినవారిని జూనియర్ లెక్చరర్సు అన్నారు. కాస్త తక్కువ చేసిన వారిని డిమాన్‌స్ట్రేటర్సు ట్యూటర్సు అన్నారు. అయితే ఇంటర్‌వ్యూలో బాగా స్కోర్ చేసినందుకు వారికి జూనియర్ లెక్చరర్సు పోస్టులు ఇచ్చారు. తరువాత ఏమి జరిగిందంటే ట్యూటర్సుగాను, డిమాన్‌స్ట్రేటర్సుగాను అప్పాయింటు చేసిన నాలుగు సంవత్సరాల లోపునే వారికి జూనియర్ లెక్చరర్సుగా ప్రమోషను ఇచ్చారు. కాని జూనియర్ లెక్చరర్సుగా పనిచేస్తున్నటువంటివారికి ప్రమోషను లేదు. గవర్నమెంటులో ప్రొవిజను లేదనిచెప్పి వారిని అలాగే ఉంచివేశారు. 7, 8 సంవత్సరాలుగా జూనియర్ లెక్చరర్సుగా పనిచేస్తూ వాళ్ళతోపాటు తక్కువ పెర్‌ఫార్మెన్సు చేసినందుకు ట్యూటర్సు, డిమాన్‌స్ట్రేటర్సు ఇచ్చినటువంటివారికి అసిస్టెంటు లెక్చరర్సు ఇచ్చారు. వారు 700-1600 రూపాయల స్కేలు తీసుకొంటున్నారు. జూనియర్ లెక్చరర్సుగా పనిచేస్తునటువంటివారికి ప్రొవిజను లేదనిచెప్పి ఈ 700-1700 రూపాయల స్కేలు ఇవ్వడం లేదు. అప్పుడు మెరిట్‌మీద జూనియర్ లెక్చరర్సుగా సెలక్టు అయినవారికి ఈనాడు ప్రొవిజను లేదనే నెపంతో ప్రమోషను లేదు. పైగా ఈనాడు వారు డిగ్రీ తరగతులకు కూడా బోధించవలసి వస్తున్నది. ఈ విధంగా నాలుగు వేలమంది జూనియర్ లెక్చరర్స్ ఉన్నారు. వారికి ప్రమోషను ఇవ్వడానికి స్టేట్ గవర్నమెంటులో ప్రొవిజను లేదని అంటున్నారు. యు.జి.సి. పర్‌వ్యూలోకి వారు రారు అంటున్నారు. ఈ డిమాన్‌స్ట్రేటర్సుకు ట్యూటర్సుకు ఉన్నటువంటి ప్రొవిజను జూనియర్ లెక్చరర్స్‌కు ఎందుకు ఉండకూడదు? ఆ రోజున ఇంటర్‌వ్యూలో బాగా స్కోర్ చేయడమేనా వారినేరం, పాపం అని మినిష్టరుగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. కాబట్టి ఆ జూనియర్ లెక్చరర్సుకు కూడా ప్రమోషను ఇచ్చింది 700-1600 రూపాయల స్కేలు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

అలాగే గ్రాడ్యుయేట్ లయిబ్రేరియన్సు ఉన్నారు. జూనియర్ కళాశాలలలో గ్రాడ్యుయేట్ లయిబ్రేరియన్సుగా పనిచేస్తే వారికి జూనియర్ లెక్చరర్స్ క్యాడర్ లేదు. కాని డిగ్రీ కళాశాలలలో లయిబ్రేరియన్సుగా పనిచేస్తున్నటువంటి వారికి అసిస్టెంటు లెక్చరర్స్ క్యాడర్ ఇచ్చారు. ఈ రోజున డిగ్రీ కళాశాలలలో ఇస్తున్న అసిస్టెంటులెక్చరర్సు క్యాడరు వారికి ఎందుకు ఇవ్వకూడదు

ఈ పక్షపాతం ఎందుకు? వారిని కూడా పోస్టు గ్రాడ్యుయేట్స్‌గానే గుర్తిస్తారు. వారు మామూలు వర్కింగ్ అవర్సులో కాకుండా హైస్కూలు వర్కింగ్ అవర్సులో—సెలవులలో కూడా పనిచేస్తున్నారు. సెలవులలో పని చేస్తున్నదానికి వారికి సి. ఎల్. లేదు. వారికి అదనంగా ఏమీ లాభంలేదు. డిగ్రీ కళాశాలలలోని, లైబ్రేరియన్స్‌కు, అసిస్టెంటు లెక్చరర్స్ కాడర్ యిచ్చినప్పుడు జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్నటువంటి లయిబ్రేరియన్స్‌కు జూనియర్ లెక్చరర్ హోదా కూడా ఇవ్వాలి. వారికి ఆ ప్రతిపత్తి కల్పించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీకాకుళానికి సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరు ఒకటి ప్రారంభించారు. ఇందులో శ్రీకాకుళం, కాకినాడ, నూజివీడు—వీటికోసం సిక్సు పాయింట్సు ఫారమ్యులాలో 5 లక్షల రూపాయలు కేటాయించినట్లు మంత్రిగారు చెప్పారు. అది ఒక్కొక్క పి.జి. కోర్సుకా? లేక శ్రీకాకుళం, కాకినాడ, నూజివీడు—మొత్తం మూడింటికీ కలిపి 5 లక్షల రూపాయలు ఇచ్చారా? ఆ వివరాలు ఇవ్వలేదు. ఒక్కొక్క—దానికి 5 లక్షల రూపాయలు చాలదనే పరిస్థితివుంటే మూడింటికి 5 లక్షల రూపాయలయితే అది ఏ విధంగాను సరిపోదు. ఏదో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు ఇచ్చామనేటటువంటి పరిస్థితి తప్పితే దానికి శక్తివంతంగా చైతన్యవంతంగా అమలు జరపడానికి అవకాశంలేదు. ఈ పి.జి. సెంటరుకు ఇంత వరకు భవనాలు ఏర్పాటు చేయకోర్సు లేదు. స్థలం సేకరించలేదు. అది ఎప్పుడు చేయబోతున్నారు? దానిని సత్వరంగా తీసుకోవాలి. అక్కడున్నటువంటి కళాశాలలో ఈ పి.జి. పెట్టారు. ఆ డిగ్రీ కళాశాలలో ఈ సంవత్సరం సీట్లు లేనందువల్ల షిఫ్ట్ సిస్టంలో నడుపుతున్నారు. దానికి సహాయం ఈ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు కూడా అక్కడ పెట్టడంవల్ల ఫిష్ మార్కెట్‌గా తయారై విద్యార్థులు చదివి నేర్చుకునే అవకాశం లేకుండా, ఆ వాతావరణం లేకుండా ఉన్న పరిస్థితి వుంది. ఈ కోర్సులు మార్చాలంటే మంత్రిగారు ఇందులో ప్రత్యేకించి కొన్ని నిధులు కేటాయించాలని మనవిచేస్తున్నాను. కొంత డబ్బు అయినా పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరు తాలూకు భవనాల నిర్మాణం కోసం గ్రాంటును ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

దేశానికి అతి ప్రధానమైనది విద్య. విద్య లేనివాడు వింత పశువు అన్నారు. విద్య మూడవ నేత్రం అన్నారు. విద్య దైవం, విదేశీ బంధువు అన్నారు, విద్యకు సాటి ధనం లేదని అన్నారు. విద్య వచ్చిననాడే దేశం చైతన్యవంతం అవుతుంది అభ్యుదయ పథంలో నడుస్తుంది. దేశం ప్రగతి, ఉన్నతి సర్వతోముఖ వికాసం కావాలంటే దేశంలో విద్యావంతులు తయారు కావాలి. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే విద్యాభివృద్ధి కావాలి. దేశం అన్ని విధాలా ముందుకు పోవడానికి అతి ప్రధానమైనటువంటిది విద్య. అటువంటి విద్యారంగాన్ని విస్తృతపరచే సమర్థమైనటువంటి విద్యాశాఖామంత్రిగారు చరిత్రాత్మకమైనటువంటి, విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకొని రాగలరని ఆశిస్తూ ఈ డిమాండులను బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. మచ్చేందర్ రావు (సికింద్రాబాద్-కంటోన్మెంట్):— అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు ప్రతిపాదించిన డిమాండ్సు సక్రమమైన పద్ధతిలో ఎలాట్‌మెంట్సు జరుగలేదని మనవిచేస్తున్నాను. ఈ ఎలాట్‌మెంటులో భవనాల నిర్మాణానికి కాని, భవనాల మరమ్మతు చేయడానికి ఏమీ డబ్బు కేటాయించలేదు. జిల్లా పరిషత్ స్కూల్సు, ఎయిడెడ్ స్కూల్సు కాని అప్పర్ ప్రయిమరి స్కూల్సు-అన్నీ కూలిపోయే పరిస్థితిలో అవి చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయి. వాటిని మరమ్మతు చేయడానికి కాని బిల్డింగ్సు నిర్మాణం చేయడానికి డబ్బు కేటాయించలేదు.

ప్రయిమరీ ఉన్నత పాఠశాలలను కాని జూనియర్ కళాశాలలు రికగ్నైజు చేసేప్పుడు వారికి ఎండోమెంట్సు ఫండు అని నియమించారు. ఆ ఎండోమెంట్సు ఫండ్సును ప్రయిమరీ స్కూల్సుకు అయితే ఒక వెయ్యి, అప్పర్ ప్రయిమరీ స్కూల్సుకు అయితే 3 వేలు, మాధ్యమిక పాఠశాలకు అయితే 5 వేలు, ఉన్నత పాఠశాలకు అయితే 10 వేలు, జూనియర్ కాలేజీలకు అయితే 25 వేల వరకు క్రియేట్ చేయడం జరిగింది. కాని ఆ విధంగా దానిని బ్యాంకులలో జమ చేయలేదు. అది సక్రమమైన పద్ధతులలో చేయాలని మనవి చేస్తున్నాను. దానిని డిస్ట్రిక్టు ఆఫీసర్లు సరైన పద్ధతులలో చేయాలని కోరుతున్నాను.

విద్యావిధానంలో చాలా మార్పులు రావాలి మన విద్యావిధానమును మెషినరీ స్కూల్సుతో పోల్చి చూస్తే ఏమీ బాగుండలేదు. మెషినరీ స్కూల్సులో ఉపాధ్యాయులకు సరైన వసతులను కలుగజేస్తున్నారు వారికి మెస్ సదుపాయం మొదలైనవి ఏర్పాటు చేస్తున్నారు. మన పాఠశాలలోని ఉపాధ్యాయులు ఉదయం లేవడంతోనే వారి ఇంటి గొడవలు, వారి పిల్లల గొడవలుతోనే సరిపోతున్నది. వారు సరిగా విద్యాబోధన చేస్తున్నారో లేదోనని డి.ఇ.ఒ. లు ఇనస్పెక్షను చేయడంలేదు. ఆ విధంగా ఇనస్పెక్షను చేయుటకు అధికారులకు జీపులు లేవు ఇనస్పెక్టరుకు, గెజిటెడ్ ఇనస్పెక్టరుకు, డి.ఇ.ఒ. కు సరైన జీపులు లేవు. మన ఉత్తీర్ణులైన సంఖ్యను మెషినరీ స్కూల్సుతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉందని మనవిచేస్తున్నాను. కాబట్టి ఆయా స్కూల్సును అధికారులు ఇనస్పెక్షను చేస్తూ ఉండాలి. వారు ఇచ్చిన రిపోర్టును డైరక్టరుగారు మినిస్టరుగారు చూసి తగు చర్యలు తీసుకోవాలి. మెషినరీ స్కూల్సుకు, మనకు అంత వ్యత్యాసం ఎందుకు ఉంటున్నదో చూడాలి. ఇతర రాష్ట్రాలలో విద్యాభివృద్ధి బాగున్నది. ఏ సబ్జక్టును తీసుకున్నా స్టేట్ యావరేజి కాని, నేషనల్ యావరేజి కాని మన స్టేట్‌కు ఇంకా లభించలేదు. ఉన్నత ఎడ్యుకేషనులో ముఖ్యంగా మోరల్ ఎడ్యుకేషను లేక ఎథిక్సు అనే సబ్జక్టును ఇంట్రడ్యూస్ చేసి డిసిప్లిన్ విద్యార్థులుగా తయారు చేయడానికి మనం ముందంజ వేయాలని కోరుతున్నాను. కేరళలో కాని మహారాష్ట్రలో కాని ఈ సబ్జక్టును కంపల్సరీ చేసి విద్యాబోధన చేస్తున్నారు. కాబట్టి ఆ విధంగా చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా ప్రాథమిక, అప్పర్ ప్రయిమరీ స్కూల్సులో ఫిజికల్ ఇనస్ట్రక్టర్సు, హిందీ పండిట్సు ఇవ్వడంలేదు. అప్పర్ ప్రయిమరీ స్కూల్సులో హిందీ పండిట్స్ లేకుండా ఉంటున్నారు. 7వ తరగతికి హిందీ పండిట్సు లేకపోవడం చేత అందులో చాలా మంది ఫెయిలు అవుతున్నారు. కాబట్టి ఆయా స్కూల్సుకు హిందీ పండిట్సు గ్రాంట్సు కూడా ఇవ్వాలి.

తెలంగాణాలో ఇ.జి.బి.టి. ట్రెయినింగు అయినవారు చాలా మంది ఉన్నారు. వారికి ఎస్.జి.బి.టి. ట్రెయినింగుతో సమానంగా గ్రాంట్సు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. వారికి ఎస్.జి.బి.టి. గ్రాంట్సు లేనందువల్ల ఇ.జి.బి.టి. గ్రాంట్సు ఇస్తున్నారు. వారికి తేడాలున్నాయి. వారి వేతనాలు, వీరి వేతనాలు ఒకే పద్ధతిలో చేయాలి. ఇప్పుడు ట్రెయినింగు లేని టీచర్సుకు సాయంకాలం క్లాసులు పెట్టి ట్రెయినింగు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.
11-30 a. m.
సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటలవరకు ట్రయినింగు ఇచ్చి ట్రయినింగు అయినవారికి ఇచ్చినట్లు వారికి కూడా అదే వేతనాలు ఇవ్వాలని నా మనవి. మన విద్యా విధానంలో ప్రవేశ పెట్టిన ప్రయివేటు రంగంలో ఏ విధంగా ఎట్లా విద్య బోధిస్తారో అదే విధంగా మనము కూడా జాబ్ ఒరియంటెడ్ కోర్సు అని దానిని ఒక పద్ధతికి మారిస్తే అప్పుడు చాల మందికి ఉద్యోగాలు అవకాశం ఏర్పడుతుంది. ఎందుకంటే ఈ వేళ మన విద్యలో ఎన్నో విభేధాలు ఉన్నాయి. ఒక జిల్లా పరిషత్తు స్కూలుకి ఎయిడెడ్ స్కూలుకి మెషినరీ స్కూల్స్‌కి చాల భేధాలు ఉన్నాయి. వాటిలో అధిక సంఖ్యలో వారు ఉత్తీర్ణులు అవుతున్నారు అంటే మన ఎయిడెడ్ స్కూల్స్‌లో గాని గవర్నమెంటు స్కూల్స్‌లో గాని ఉత్తీర్ణులు కావాలి అంటే ముందుగా మనలో చాల డిఫెక్ట్సు ఉన్నాయి. ఆ డిఫెక్ట్సు అన్నీ క్రమ పద్దతులకు రావాలి అంటే ఇన్‌స్ట్రక్షన్ ఉండాలి. ఇన్‌స్ట్రక్షన్ ఉన్న తరువాత వేతనాలు సరి అయిన టైములో ఇవ్వాలి. మనం మూడు గ్రాంట్లు ఇస్తున్నాము. హాఫ్ ఎ మిలియన్ జాబ్సు గ్రాంట్సుగాని లేనిపోతే ప్లాను గ్రాంట్సుగాని, లేకపోతే నాన్-ప్లాను గ్రాంటు ఈ వేతనాలు సరి అయిన టైములో అందడంలేదు. ఇవి సరి అయిన పద్దతిలో కావాలి అంటే చెక్ ద్వారా గాని లేకపోతే డి.యి.ఓ గారు గాని ఇన్‌స్పెక్టింగు అథారిటీ గాని ప్రతి నెల మొదటి వారములోనే వారికి అందజేస్తే వారు సక్రమమైన పద్ధతిలో బోధన చేయడానికి ప్రయత్నం చేస్తారు. ఈ విద్యావిధానంలో మార్పు రావాలి అంటే మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండ్సుని ఇంకా సరి అయిన డబ్బు కేటాయించి ఇన్‌స్పెక్షన్ అథారిటీకిగాని లేకపోతే ప్రాథమిక విద్యలోనే ఉత్పత్తి చేయుటకు గాని చేయాలి వారికి ఏమైనా ఇప్పుడు క్రీడా రంగాలలో కూడా వారికి డబ్బు కేటాయించినారు క్రీడా రంగంలో 25 వేలురూపాయలు జిల్లాకు కేటాయిస్తే ఒక రోజులో ఆ 25 వేల రూపాయలు స్పోర్ట్సుకి పెడుతున్నారు. ఆ డబ్బుని వారు దుర్వినియోగం చేస్తున్నారు. అట్లా కాకుండా స్పెషల్ ఫీజు గ్రాంట్లులు, గవర్నమెంటు ఫండులు ఎట్లా కలెక్షన్ చేస్తున్నారో ఆగవర్నమెంటు ఫండ్సు ఎట్లా బ్యాంకులలో డిపోజిట్టు చేసినట్లుగా డిపోజిట్ చేసి మన గవర్నమెంటు ఇచ్చే ఫండ్సు ఆ ఫండ్సు కలిపి సరి అయిన ఫండ క్రీడా రంగంలోనో

లేకపోతే ప్లే గ్రౌండ్సుకుగాని లేకవాటికి ఉచితమైన విద్యా సదుపాయాలు చేసేటట్లు ప్రయత్నం చేయాలి. ఎందుకనగా ఈ పంచాయతీ సమితులలోగాని తాలూకా సమితులలో గాని జిల్లా పరిషత్తులలో గాని, ఏన్యువల్ కొన్ని స్పోర్ట్సు అని కేటాయిస్తే డబ్బు సరిపోదు. అట్లా కాకుండా స్పెషల్ ఫీజులో కలెక్టు చేసిన ప్రతి శాఖకు, విద్యా శాఖ గాని, లేకపోతే మెడికల్ ఫీజే కాని స్పెషల్ ఫీజు గాని స్పోర్ట్సు ఫీజు గాని గేమ్సు ఫీజు, వైద్య సౌకర్యాల ఫీజు గాని ఇవి అన్నీ సెపరేటు చేసి దానిని సక్రమమైన పద్ధతిలో నడుపుతున్నారా లేదా చూడమని విద్యాశాఖాధికారులకు చెప్పాలి. అదేవిధంగా మన ఉపాధ్యాయులకు సరి అయిన పద్ధతిలో హావుసింగు లోన్సు గాని లేకపోతే వైద్య సౌకర్యాలు గాని కల్పించేటట్లు ప్రయత్నం చేసేదానికి డబ్బు కేటాయించాలి అని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— అధ్యక్షా, గౌరవనీయులు ఎడ్యుకేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటరీ డిమాండ్సు ఫర్ ఎడ్యుకేషన్ చాలా పెద్ద మొత్తం. రు 171.13 కోట్లు వారు డిమాండు ప్రవేశపెట్టారు. ఇది వాస్తవంలో రాష్ట్రంలో విద్యాభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను జయప్రదం చేయడానికి ఉద్దేశించిన విషయం స్పష్టమే. కాని విద్యావిధానంలో మవులికమయిన మార్పులను నేటికి 31 సంవత్సరాల క్రితం భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ ప్రవేశపెట్టలేకపోతున్నాము మవులికమైన మార్పులను ప్రవేశపెట్టే ఉద్దేశములో కేంద్ర ప్రభుత్వము ఎన్నో కమిషనులు వేసింది. రాధాకృష్ణా కమిషను, మొదలియార్ కమిషను, ఆ తరువాత కొటారీ కమిషను. కొటారీ కమీషను చాల జాగ్రత్తగా పరిశీలించి ఒక సమగ్రమైన నివేదిక ప్రభుత్వానికి సమర్పించింది. కొటారీ కమిషన్ రికమండేషన్స ఫలితంగా దేశంలో విద్యావిధానం నూతన రూపు దిద్దుకొని నవశకానికి నాంది పలుకుతుంది అని ఊహించాము. వాస్తవంలో కొటారీ కమిషన్ రికమండేషన్సు కూడా ఒక పిజియన్ హోలులో భద్రపరచబడి ఉన్నాయి. కొటారీ కమిషన్ రికమండేషన్స ఫలితంగా ప్రియిమరీ ఎడ్యుకేషన్ స్థాయిలో సెకండరీ స్థాయిలో వారు సూచించిన విధానాలను మనం ఆచరణలో పెట్టి వుంటే నేటికి మనకు విద్యావిధానం తాలూకు స్పష్టమైన అవగాహన ఉన్నట్లు ఋజువు అయ్యేది. దురదృష్టవశాత్తు మనం విద్యా విషయకంగా ఆరోగ్యప్రదమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో మనం నిర్మించుకునే సదుద్దేశము సత్సంకల్పము మనకు ఉంటే ఈపాటికి స్పష్టమైన రూపకల్పన చేసి స్పష్టమైన అవగాహనతో కూడినటువంటి విద్యాపథకం మనం అమలులో పెట్టేవారము ఈ రాష్ట్రంలో కూడా ఒక కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు గత సారి ఎసంబ్లీలో ప్రవేశపెట్టి జాయింటు సెలెక్టు కమిటీకి పంపించిన తరువాత జాయింటు సెలెక్టు కమిటీ వారి నివేదిక అందిన పిదప ఏ కారణం చేతనో ఏ బలవత్తరమైన కారణాల ఒత్తిడి మూలంగానో ఆ కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు ఈ నాటికి ఎసంబ్లీలో పాస్ చేయబడలేదు. చివరకు అది లాప్సు అయిపోయింది. మరి ఇప్పుడైనా క్రొత్తగా బాధ్యతలు స్వీకరించి

నటువంటి ఈ ప్రభుత్వం కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు-సమగ్రమైన విద్యా బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయబోతోందా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఎప్పుడు చేస్తారు? ఈ లోపల ఈ చట్టము రాకముందే, ఈ బిల్లు రాకముందే మనం క్రొత్త ఎక్స్‌పరమెంటు స్టార్టు చేశాము. మోడల్ స్కూలు ఏర్పాటు చేసే ఉద్దేశం మనకు కలిగింది. ఈ మోడల్ స్కూల్స్ ఎంతవరకు ప్రయోజనాత్మకమైనవి అనేది నేటికి ఋజువు కాలేదు. పైపెచ్చు ఫేటా కొత్త ఎక్స్‌పరిమెంట్సు ప్రవేశపెట్టి ఈ విద్యార్థులను మనం గినీ పిగ్స్‌గా ఉపయోగించుకుంటున్నామా అని నేను ప్రశ్నిస్తున్నాను? కొఠారి కమిషన్ రికమెండేషన్స్ ప్రకారంగా ప్రయిమరీ ఎడ్యుకేషన్ తాలూకు, సెకండరీ ఎడ్యుకేషన్ తాలూకు జిల్లా స్థాయిలో డిస్ట్రిక్టు బోర్డ్సు ఆఫ్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేస్తే ఒక పరిపాలనా సౌలభ్యము సాధించడమే కాకుండా మనం ప్రస్తుతం అనుభవిస్తున్నటువంటి విద్యారంగంలో అనుభవిస్తున్నటువంటి ఈ అస్తవ్యస్త పరిస్థితిని నిర్మూలించడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రయిమరీ ఎడ్యుకేషన్ పేరుతో 71 కోట్లు ఖర్చుపెట్టడానికి మనం నిర్ణయించుకున్నాము. ఈ రు. 71 కోటి ఖర్చుచేసిన తరువాత ఫలితాలు ఎట్లా ఉంటాయి అని చెప్పే అవసరం లేదు. ప్రతి సంవత్సరం ఈ మొత్తంలోనో లేకపోతే కొంచెం తక్కువలోనో ఖర్చు పెడుతూనే ఉన్నాము. కాని రిజల్ట్సు ఇవాల్యుయేట్ చేయడం లేదు. ప్రయిమరీ స్కూల్స్ ముమ్మరంగా మనం ఏర్పాటు చేశాము. స్కూల్స్ ఉన్న చోట బిల్డింగ్సు లేవు. బిల్డింగ్సు ఉన్న చోట విద్యార్థులు లేరు. కాని మన లక్ష్యము సాధించడానికి టార్గెట్స్ నిర్ణయించుకున్న ప్రకారంగానే మనం పాలసీడు అవుతున్నాము అభివృద్ధి సాధిస్తాము. మనం సంఖ్య అంకెలు చూపిస్తూనే ఉన్నాము ఈ అంకెలు ఎంతవరకు నిజము అయినవి? వాస్తవంలో యూనివర్సల్ కంపల్సరీ ప్రయిమరీ ఎడ్యుకేషన్ ఏజ్ ఫర్ ది డైరెక్టివ్ ఆఫ్ కాన్‌స్టిట్యూషన్ మనం ఇంప్లిమెంటు చేసే ప్రయత్నంలో ఉన్నామా? అని నేను ప్రశ్నిస్తున్నాను, చిత్తశుద్ధి లోపించినటువంటి విద్యా విధానం నేడు అమలులో ఉందని నేను మనవిచేస్తున్నాను. ప్రయిమరీ స్థాయిలో మనం విద్యార్థులను ఆకర్షించడం లేదు. ఆకర్షించడానికి ఉద్దేశించినటువంటి మిడ్ డే మీల్స్ ప్రోగ్రాము అనండి, లేకపోతే ఇతరమైన నూతన కన్‌సెషన్స్ అనండి ఎంతవరకు అవి ఫలప్రదం ఐనాయి? మనం చేయలేకపోయినాము బడిలేని కారణం చేత గుడిలో, పిల్లలకు ఎక్కడైనా చదువు చెబుతూ ఉంటే హరిజన పిల్లలను ఆ గుడిలోనికి రానియ్యడం లేదు. చావిడి ఎక్కడైనా ఉంటే ఆ చావిడి వర్షాలలో కూలిపోతూ ఉంది. 11-20 a. m.
చెట్ల క్రింద వారు చదువుకోవలసి వస్తున్నది. ఎప్పుడో కంట్రిబ్యూషన్ పేరుతో పంచాయితీ సమితులు ఇచ్చిన 50 శాతం కంట్రిబ్యూషన్‌తో ప్రయిమరీ స్కూలు భవనాలు నిర్మించారు. అవి నేడు క్రేక్సు వచ్చి, బద్దలై పోతున్నాయి. పగుళ్ళు తీసినాయి. వాటిని పునర్నిర్మించాలి. కొత్త భవనాలు నిర్మించాలి. ఎడ్యుకేషన్ పద్దులో దీనికి ప్రొవిజన్ లేదు. నాన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ పేరుతో మీరు మంజూరు చేయడం లేదు. బడ్జెటులో ప్రొవిజన్ ఉండడం లేదు. ఇది

చాలా దీనావస్థకు దారి తీస్తుంది. దురవస్థకు దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. ప్రయిమరీ ఎడ్యుకేషన్ స్థాయిలో మనం చాలా మౌలికమైన మార్పులు ప్రవేశ పెట్టవలసియున్నది. విద్యను విస్తృతం చేయడానికి ప్రస్తుతం మనకు ఉన్న టీచర్ల సంఖ్య చాలా స్వల్పం. పంచాయితీ సమితులు మేనేజ్ చేస్తున్న ప్రయిమరీ స్కూల్స్‌లో, సెకండరీ స్కూల్స్‌లో, అప్పర్ ప్రయిమరీ స్కూల్స్‌లో టీచర్ల కొరత ఉంది. టీచర్సు పీపుల్సు రేషియో అని ఒక ప్రిన్సిపుల్ ఏర్పాటు చేశారు. మీరు నిర్ణయించిన నియమాలు మీరే ఉల్లంఘిస్తున్నారు. టీచరు ప్యూపుల్ రేషియో ప్రకారంగా ఎన్ని స్కూల్సుకు మీరు టీచర్సును సప్లయి చేశారు? అదనంగా టీచర్సు అవసరం ఉన్నచోట సమితులలో, లేక జిల్లా పరిషత్తులలో, రిక్వయిర్‌మెంట్ ఆఫ్ స్టాఫ్ పొజిషన్ గురించి మీకు తెలియజేస్తే కొత్త పోస్టులు మంజూరు చేశారా? చేయలేదు. చేయని కారణం డబ్బు లేదు అంటున్నారు, డబ్బు ఉన్నా మంజూరు చేయడానికి జంకుతున్నారు. కొత్త పోస్టులు మంజూరు చేయకుండా, టీచరు ప్యూపుల్ రేషియో పాటించండి అని చెప్పడంలో అర్థం లేదు. మరో కొత్త పథకం ప్రవేశపెడుతున్నాము అన్నారు నాన్ టీచింగ్ సెంటర్సు అని ఇవి స్కూల్‌లెస్ సెంటర్సు. స్కూల్‌లెస్ సెంటర్సు అనే పేరుతో టీచర్సు లేకుండా స్కూలు నడిపించే పథకం ఒకటి అమలులో పెట్టబోతున్నారు ఇది విడ్డూరంగా, విచిత్రంగా ఉంది. అందుకోసమే This system of education in our state, I believe, is neither efficient nor good. స్కూల్‌లెస్ సెంటర్సు అని నామకరణం చేశారు. అదనంగా సిబ్బంది ఉన్న స్కూల్సు నుండి స్కూల్సు లేనటువంటి ప్రదేశంలో టీచర్లను తరలించి అక్కడ నిశామకం చేయమంటున్నారు. అదనంగా టీచర్సు అవసరం ఉన్నచోట అదనంగా టీచర్సు ఎక్కడినుండి వస్తారు? మీరు ఆ స్కూల్‌లెస్ సెంటర్సు ఎలా భర్తీ చేస్తారు? ఇది మనం అపహాస్యం పాలు కావడానికే తోడ్పడుతుంది కాని దీనిని నిజాయితీతో కూడిన సూచనగా నేను గుర్తించడం లేదు. ఈనాడు జూనియర్ కాలేజీలు సెల్ఫ్‌గవర్నింగ్ యూనిట్స్‌గా ట్రీట్ చేయబడుతున్నాయి. కాని వాటిలోని మినిస్టీరియల్ స్టాఫును ఒక కాలేజినుంచి మరో కాలేజి బదిలీ చేయాలంటే ఆ జిల్లాలో అధికారం, అర్హత కలిగిన అధికారి ఎవరూ లేదు. డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్సుకు కూడా అధికారాలు లేవు. చివరికి ఒక జూనియర్ కాలేజిలో పని చేస్తున్న ఒక టైపిస్టునో, ఎల్.డి.సి.నో ఎడ్మినిస్ట్రేటివ్ ట్రాన్స్‌ఫరు చేయవలసి వచ్చినా రిక్వెస్టు ట్రాన్స్‌ఫరు చేయవలసి వచ్చినా ప్రభుత్వానికి అర్జి పెట్టుకోవాలి. ది దురదృష్టకరమైన పద్ధతి. ఈ పద్ధతిలో మార్పు రావాలి. జిల్లా స్థాయిలో కాంపిటెంట్ అధికారం ఉన్నవారు ఉండి తీరాలి. లేకపోతే ఈ ఎనామిలీ కంటిన్యూ చేయడానికి వీలులేదు. ఆశ్రమ స్కూల్సు కన్‌సెప్షన్ చాలా మంచిది. కాని ఆ ఆశ్రమ స్కూల్సుకు కేటాయించిన డబ్బు చాలా స్వల్పంగా ఉంది. ఇంకా ఆశ్రమ స్కూలు స్ట్రెంత్ పెంచాలి. నేను స్థానిక సమస్యలు కూడా కొన్ని ఫోకస్ చేయవలసి వుంది. మహబూబ్ నగర్ పట్టణం జిల్లా హెడ్ క్వార్టర్స్. ఈ జిల్లా రాష్ట్రంలో ఉన్న పెద్ద

జిల్లాలలో ఒకటి ఒకప్పుడు దానిని రెండు జిల్లాలుగా చేయాలనే ప్రపోజలు కూడా ప్రభుత్వ దృష్టిలో ఉంది. అది చాలా బేక్‌వర్డు జిల్లా తెలంగాణాలో. అయినా కూడా ఈనాటికి అక్కడ మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజి లేదు. ఆ భాగ్యం దానికి ఇంతవరకు పట్టలేదు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నోచుకోని దౌర్భాగ్యస్థితిలో ఉంది. ప్రయివేటు మేనేజిమెంట్‌లో ఒక ఆర్ట్సు అండ్ సైన్సు కాలేజి ఉంది. దానిలో పని చేస్తున్న స్టాఫు నానా యాతనలు పడుతున్నారు. మంజూరు అయిన పోస్టులు కొన్ని ఉన్నాయి, మంజూరు కాని పోస్టులు కొన్ని ఉన్నాయి. ఆ టీచర్సుకు వేతనాలు లభించడం లేదు. వారు ఎజిటేట్ చేస్తున్నారు. ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోమని విద్యార్థులు, స్టాఫు కూడా అర్థిస్తున్నారు. ఆ విషయం ప్రభుత్వం చేటికీ పరిశీలిస్తూనే ఉంది. సమస్య పరిష్కారం కావడం లేదు. ఇది వికృత రూపం ధరించి చివరికి టెన్షన్ పెరిగి పోవచ్చు. ఎజిటేషన్ బిల్డప్ కావచ్చు. ఒక వైలెంట్ వేవ్ రావచ్చు. ఆ పరిస్థితి రానివ్వ కూడదని మనవి చేస్తున్నాను. మీరు చాలా దూరదృష్టితో, సూక్ష్మదృష్టితో సానుభూతితో ఈ సమస్యను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని మనవి చేస్తున్నాను. అదనంగా స్టాఫు అవసరం వుండి కొల్లాపూరు పంచాయితీ సమితి నుండి కూడా ఎన్నో విజ్ఞప్తులు పంపించారు. ఆ అదనంగా అవసరం ఉన్న పోస్టులు వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను. ప్రయివేటు కంట్రోలులో ఉన్న స్కూల్సు చాలా దారుణమైన పరిస్థితిలో ఉన్నాయి. కనుక ప్రయివేటు కంట్రోలులో ఎయిడెడ్ స్కూల్సు పేరుతో ఈ స్కూల్సును నడిపించే పద్ధతికి స్వస్తి చెప్పండి. చాలా అఘాయిత్యాలు చేస్తున్నారు కరస్పాండెంట్సు. చాలా దుర్మార్గాలు చేస్తున్నారు. మీ డిపార్టుమెంటు వారు యీ కరస్పాండెంట్సుతో కుమ్మక్కయి లెక్కలన్నీ గల్లంతు చేస్తున్నారు డబ్బంతా గల్లంతు చేస్తున్నారు. ఈ దౌర్భాగ్య స్థితి నుంచి రక్షించండి. తప్పించండి. విద్యార్థులను, అధ్యాపకులను కూడా మీరు కాపాడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు:--అధ్యక్షా, ఈ నోటు చూస్తుంటే ముఖ్యంగా ప్రాథమిక విద్య మీద ప్రభుత్వమునకు ఈ రోజుకు కూడా ఉన్న అధ్వాన్న పరిస్థితి అర్థం కాలేదేమో అనిపిస్తుంది. 170 కోట్ల రూపాయలు విద్య క్రింద ఖర్చు పెడుతుంటే, ప్రాథమిక విద్య చాలా అవసరమని గుర్తించిన ప్రభుత్వం, కనీసం 50 శాతం కన్నా ఎక్కువ ప్రాథమిక విద్యకు ఖర్చు పెట్టి ఉండవలసింది. 80,90 కోట్లన్నా ఖర్చు పెడితే కొంతవరకు న్యాయం చేకూరేదేమో, 1959లో నేను సమితి అధ్యక్షుడుగా ఉన్నప్పటి పరిస్థితే ఈ ఎన్‌రోల్‌మెంట్‌లో గాని, ఇల్లిటరిసిలో గానీ, ఈ డ్రాపువుట్సులో గానీ 20 సంవత్సరాల తరువాత ఇప్పుడు కూడా ఉంది. ఒక సమితి గురించి చెబితే మొత్తం రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి ఉందనేది అర్థం అవుతుంది సర్కారు జిల్లాలు ఆర్థికంగా చాలా ముందుకు వచ్చాయి. విద్యారంగంలో కూడా అభివృద్ధి చెందిందని ప్రతీతి ఉంది. సర్కారు జిల్లాలలోని ఒక సమితిలో లెక్కలు తీస్తే ఇప్పుడు ఉన్న

ఎలిమెంటరీ పాఠశాలల్లో 30 మంది సెకండరీ గ్రేడు టీచర్సు లేరు. అప్పర్ ప్రయిమరీ స్కూల్సులో బి. ఇడి అను పట్టాలి అన్నారు. ఇక హిందీ పండిట్స్ గురించి, తెలుగు పండిట్స్ గురించి చెప్పవలసిన అవసరమే లేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు అయింది. ఎప్పుడో పెట్టినటువంటి డిఎస్‌సిలు ఈరోజు వరకు మూల మీట్ అవకుండా ఉన్నాయి. ఈ విద్యారంగములో ఇంత మంది ఉపాధ్యాయులు లేకుండా …రి అభివృద్ధి చేస్తాము అని ప్రభుత్వం అంటూ ఉంటె అది ఎలాగో అన్నది నాకు తెలియడంలేదు. ఈ ఎలిమెంటరీ పాఠశాలల్లో

10-30 a. m. ఒక్కొక్క సమితిలో దాదాపు 12,000 వేల నుంచి పిల్లలు వున్నారు. ప్రభుత్వానికి చెప్పాలని నేను లెక్కలు తీయించాను. ఈ 12,000 మంది పిల్లలలో 4,000 మంది పిల్లలకు కూర్చోనేదానికి గల్లలు లేవు. మరి ఈ పిల్లలకు డ్రస్సు ఇస్తారుట. డ్రస్సు ఇస్తే అది వేసుకొని వాళ్ళు ఎక్కడ కూర్చుంటారు? సంవత్సరానికి మూడు నాలుగు తుఫానులు వస్తూ ఉన్నాయి, ముఖ్యంగా హరిజన పాఠశాలల్లో అయినా ఫర్నిచరు లేని దౌర్భాగ్య స్థితిలో మనము ఉంటూ కోట్లు ఖర్చు పెడుతున్నామంటే ఎంత ఈ ప్రాథమిక విద్య ఏ విధంగా బలపడుతుంది? ఇంక అనేక పాఠశాలలకు భవనాలు లేవు. పాఠశాలలను చెట్ల క్రింద, పుట్ల క్రింద, గుళ్ళలోనూ పెడుతున్నారని ఇప్పుడు మిత్రులు చెప్పారు. ఎక్కడయితే ప్రజలు ఎలిమెంటరీ పాఠశాలకాని, హైస్కూలుకాని, కాలేజికాని పెట్టండి అన్నచోటే పెడితే తాలూకాకి తాలూకాకి, సమితికి సమితికి ఎంతో వ్యత్యాసము ఉంటూ ఉంటుంటే ఇంక ఏ విధంగా మొత్తం రాష్ట్రంఅంతా ఒకేవిధంగా విద్యాభివృద్ధిని సాధిస్తుంది? ఇప్పటికీ తాలూకాకు తాలూకాకి లేక సమితికి సమితికి ఉన్న ఎలిమెంటరీ పాఠశాలల్లోగాని, హైస్కూల్సులోగాని, కాలేజీలలోగాని ఇంత వైరుధ్యము ఉండడానికి కారణాలను ఆలోచించారా అంటే లేదు. ఇకపోతే ఈ ఉపాధ్యాయులు ఎలిమెంటరీ పాఠశాలల్లో 1959 వచ్చేవరకు ఎక్కడో గ్రామాలలో మారుమూల పల్లెల్లో ఉండేవారు. మొదట పంచాయతీ సమితులు వచ్చిన తరువాత ఆశ్యతులను పట్టుకొని వారు రెండో ఎన్నికలు వచ్చేసరికి వారి స్వంత బ్లాకులకు రాగలిగారు. దాని తరువాత 1964 వచ్చేనాటికి వారి స్వంత గ్రామాలకు చేరారు. మూడో ఎన్నికలు వచ్చేసరికి వారిని అన్నో, తమ్ముడో అని పోటీచేసిన నాయకులకు సంబంధము పెట్టడము, అక్కడ రీతులు బైలుదేరడం ప్రారంభము అయింది నేను పొరపాటున చెప్పడము లేదు. ఉపాధ్యాయ వృత్తిని కించపరచడం లేదు. అసలు ఉపాధ్యాయులలో ఉన్నటువంటి రాజకీయాలు ఎవరిలోనూ లేవు. మనలో కూడా లేవు, అసలు ఉపాధ్యాయులు అంటే ప్రభుత్వమే భయపడుతుంది. వారికి యమ్.ఎల్.సీలు, ప్రత్యేకమైన ఆర్గనైజేషను ఉన్నది. అందుచేత ప్రభుత్వం ఎలమెంటరీ విద్యకాని, హైస్కూలు విద్యకాని మీరు సరిగా నడపాలి అంటే క్లియర్ కట్ డైరెక్షన్లు పెట్టుకోవాలి. ప్రతి ఉపాధ్యాయుడు తన స్వంత గ్రామములో ఉండకూడదు, ఒక సమితిలో తన స్వంత గ్రామానికి 6, 8 కిలోమీటర్ల దూరంలో ఉండే ఎలిమెంటరీ పాఠశాలలో ఉండాలి. అలా అని మీరు పాస్ చేయండి. మీకు ధయిర్యము ఉంటే అలా పాస్ చేయండి. అసలు ఉపాధ్యాయుని ట్రాన్స్‌ఫర్‌కు కారణం ఎవరు? వారిని ట్రాన్స్‌ఫర్ చేయమ

రిప్రజెంటేషన్సు. ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు ప్రాథమిక విద్యను సరిచేయ దలచుకుంటే, ఇది ప్రజాస్వామ్య దేశానికి కావాలి అనుకుంటే ఇంకా కంటె ఎక్కువ మొత్తాలు కేటాయించాలి. ఎక్కువ డబ్బు ఇవ్వాలి. నేను రెండు గ్రామాల గురించి చెపుతున్నాను. గురివి అనే ఒక గ్రామములో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండవలసినచోట గత ఏనిమిది మాసాలనుండి ఇద్దరూ లేరు. మరొక గ్రామములో నలుగురు ఉపాధ్యాయులకు ఒక్క మాస్టరు మాత్రమే ఉన్నాడు, ముగ్గురు లేరు. అందుచేత ఈ దౌర్భాగ్య స్థితి నుంచి తప్పించాలంటే అన్ని స్కూల్సుకు ఒక్కొక్క సమితికి కనీసం రూ. 2 లక్షలు మంజూరుచేస్తే వెంటనే వారికి ఫర్నిచరు వస్తుంది. పిల్లలు అక్కడ కూర్చొనేదానికి బల్లలు, మాస్టరు చెప్పడానికి టేబుల్, బ్లాక్ బోర్డు ఉంటాయి. ఇవి అన్నీ లేకుండా మేము ఈనాడు కోట్లు కోట్లు ఖర్చు పెడుతున్నామంటే ప్రయోజనం లేదు.

ఈ కాంప్రహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు గురించి పాఠశాలలోనూ, బయట చాలా అసహ్యమైన రూమర్సు ఉన్నాయి. ఎన్ని లక్షలు ఖర్చు పెట్టారో కాని తయారుచేశారు. ఎందుకో కాని శాసన సభలో పెట్టలేదు. దానికి అనేక రకాలుగా చెప్పుకుంటున్నారు. ఇప్పటికీ ఈ ప్రభుత్వం, the reintroduction of this Bill is receiving attention అంటోంది. రిసీవింగ్ అటెన్షన్ అంటే ఏమిటి ? అసలు మీకు ఈ శాసనసభలో పెడతాము లేకపోతే ఒక శాసనసభ స్పెషల్‌గా పిలిచి దీనిని పాస్ చేస్తాము అనాలి. రిసీవింగ్ అటెన్షన్, చేద్దాము చూద్దాము అని చెప్పే మాటల వల్ల ప్రయోజనము లేదు. మీరు ధైర్యంగా ఈ కాంప్రిహెన్సివ్ బిల్లు పెడితే ఈ కళాశాలల్లో జరుగుతున్నటువంటి మాల్‌ప్రాక్టిసెస్‌కి ఒక ఫుల్‌స్టాప్ వస్తుంది. ఈ కాలేజీలు ఎట్లాగ ఉన్నాయి అంటే, నేను డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షను ఇచ్చిన ఒక ఆర్డరును, ఆ తరువాత గవర్నమెంటు ఇచ్చిన ఒక ఆర్డరును రిప్రజెంటు చేస్తూ దానికి ఒక కాలేజీ పాలక వర్గం సెక్రటరీగారి దగ్గరకు వెళ్లాను. అతను ఒక న్యాయవాది. ఆయన what jurisdiction the Government has over me అన్నాడు. ఆ మినిస్టీరియల్ మెంబరుకు ఈ రోజుకు కూడా ఆ కాలేజీలో ఉద్యోగము దొరకలేదు. అందరు హైకోర్టులకు, సుప్రీంకోర్టులకు వెళ్ళలేరు కదా ! అందువల్ల మీరు విద్యావిధానాన్ని సరిచేయాలన్నా, హైయరు ఎడ్యుకేషనును సరిచేయాలన్నా ఈ కాంప్రహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లును ఒక స్పెషల్ సెషను పిలిచి రెండు మాసాలలో పాస్ చేయాలి. ఇదివరకే సెషనులో పెట్టే క్రెడిట్ మండలి వెంకట కృష్ణారావుగారు దక్కించుకోలేకపోయినా వెంకటరామిరెడ్డిగారు తప్పకుండా ఆ క్రెడిట్ దక్కించుకుంటారని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటరావు:— అధ్యక్షా, ఈ రోజుతో బడ్జెటులో ఒక పెద్ద మొత్తాన్ని తీసుకువెళ్ళి ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి అప్పచెప్పుతున్నాము. దాని మీద రేపటినుండి ఆఫీసర్లు ఇక ఎలాట్‌మెంట్సు పనిచేస్తూఉంటారు. ఇంతకుమించి ఏమయినా కార్యక్రమములు జరుగుతున్నాయా లేదా, వాటి మూలంగా ఏమ యినా రిటర్న్సు వస్తున్నాయా లేదా, మంత్రిగారు తెలుసుకోవాల్సిన అవసరం

ఉంది. ఈమాట నేను ఎందుకు అంటున్నాను అంటే గతములో అనేకసార్లు మనము డబ్బు ఇస్తూఉనీన్నాము. వారు చేస్తూనేఉన్నారు. నేను అనేక గ్రామాలు తిరిగి చూశాను. నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ సమస్యను ఎవరూ కూడా భయపడి మొదలుపెట్టకుండా ఎలాట్‌మెంట్సు, శాలరీస్ ఇస్తూ ఎవరేనా ఎక్కడేనా అడిగితే ఏ కాలేజీయో ఇచ్చేసి సరిచేసుకొని వెళ్ళిపోవడమే జరుగు తోంది ఈ ఎడ్యుకేషనులో. మీరు ఏదైనా ధైర్యంగా చేస్తాము అంటే ఆలో చించండి. మీరు ఖర్చుపెడుతున్న ప్రతి రూ. 100 లోను 80 రూపాయలు వృధా అయిపోతోంది. అది ఎట్లాగ అవుతోంది అంటే చెపుతాను వినండి. కొన్ని గ్రామాలలో 20 సంవత్సరాల క్రితం పెట్టిన ఎలిమెంటరీ పాఠశాలలకు మీ ఆఫీ సర్సు ఎవరయినా, ఏనాడయినా వెళ్ళారు అంటే నేను నమ్మను. ఆగ్రామాలలో ఈ రోజుకు కూడా సంతకం పెట్టేవారు ఎవరూ లేరు. 20 సంవత్సరాల నుంచి గ్రామాల్లో ఎలిమెంటరీ పాఠశాలలు ఉన్నా ఈరోజు కూడా అక్కడికి ఉత్తరము వెడితే గ్రామంలో ఎన్నికయిన సర్పంచ్ కూడా ప్రక్క గ్రామానికి వెళ్ళి ఆ ఉత్త రము ఏమిటి అన్నది చదివించుకొనే పరిస్థితి ఆ మారుమూల గ్రామాలలో ఉందని మనవిచేస్తున్నాను. గ్రామం పేరు చెప్పాలంటే అటువంటి గ్రామాలు ఈ రాష్ట్ర ములో వందలు, వేలు ఉన్నాయి. అందుకే నేను ప్రాథమిక విద్యకు మీరు పెడు తున్నటువంటి డబ్బు వృధా అయిపోతున్నదని, గ్రామాలలో ఉండే బీద విద్యార్థులకు ఉపయోగపడడం లేదని మనవి చేస్తున్నాను. దీనికి కారణాలు అనేకం ఉన్నాయి. విద్యామంత్రిగారికి విద్యాశాఖకు సంబంధము ఉందని నేను అనుకోను. దానికి కారణాలు ఉన్నాయి. ఈ గ్రామాలలో ఎలిమెంటరీ స్కూళ్ళకు ఏదో రకంగా విద్యార్థులను తీసుకొచ్చి కూర్చోపెట్టడానికి కొంతమంది ఏజంట్లకు మీరు నెలకు రూ. 30, రూ. 40 ఇవ్వడం కూడా జరిగింది. కాని ఎక్కడా 110 మంది పిల్లలు ఉన్నచోట 20 మంది పిల్లలు కూడా పాఠ శాలలో లేరు. డ్రాప్ అవుట్స్ గురించి మనవి చేస్తాను. సెక్రటరిగారి అబ్బాయి బాగా చదువుకొంటున్నాడు. మంత్రిగారి అబ్బాయి బాగా చదువుకొంటున్నాడు. నా కొడుకు బాగా చదువుకొంటున్నాడు. మాకేమి బాధ లేదు. ఈ రోజున నెలకు వెయ్యి రూపాయలు అయినా మేము ఖర్చు పెట్టగలము కాని గ్రామాలలో ఉన్న పరిస్థితులలో మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఈ డబ్బు ఎవరి కోసం ఖర్చు పెడుతున్నాము? ఉద్యోగస్థుల కోసం ఈ డబ్బు ఖర్చు పెట్టడం లేదు. వారి దగ్గర నుంచి మన పిల్లలకు డబ్బు తీసుకోవాలి అనే ఉద్దేశ్యంతో డబ్బుఖర్చు పెడుతున్నాము. కాబట్టి మారుమూల గ్రామాలలో గాని, తాలూకాలలో గాని స్టడీ చేయండి. ఒక గ్రామంలో 100 మంది పిల్లలు ఉంటే 50 మంది కూడా ఎలి మెంటరీ పాఠశాలకు వెళ్ళడం లేదనే నగ్నసత్యాన్ని గుర్తించాల్సిన అవసరం వున్నది. వెళ్ళిన 50 మందిలో 5వ క్లాస్ పాస్ అయ్యేది 20 మంది మాత్రమే. పాస్ అయిన 20 మందిలో ఎలిమెంటరి పాఠశాలలు దాటి ప్రక్కన రెండు మూడు

11-40 a.m. మైళ్ల దూరంలో ఉన్న హైస్కూలుకు వెళ్లేది నలుగురు, అయిదుగురు మాత్రమే. అంటే నూటికి నలుగురైదుగురుకు మించి హైస్కూల్ లెవెల్ వరకు రావడం

లేదని మనవి చేస్తున్నాను. 25 ఎకరాలు ఉండనీయండి 5 ఎకరాలు ఉండనీయండి. ఎకరం ఉండనీయండి గ్రామాలలో నూటికి అయిదుగురికి మించి హైస్కూల్‌కు రావడం లేదు. 100 మంది హైస్కూల్‌కు వస్తే డిగ్రీ కళాశాలకు వచ్చేటప్పటికి నూటికి 15 మంది కంటె మించి లేరు ఎక్కడైతె కాలేజిలకు వచ్చారో అక్కడ నూటికి 5, 10, 20 మందికి మించి యూనివర్శిటీలకు రావడం లేదు. ఈ డ్రాప్ అవుట్స్ అన్నీ ఎవరికి జరుగుతున్నాయి. ఎక్కడ జరుగుతున్నది, ఎందుకు జరుగుతున్నది? 20 సంవత్సరాల తరువాతనైనా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న వారు ఎవరైనా స్టడీ చేశారా? అంటే ఈ రోజుకు లేదు. కొఠారి కమిషన్‌ట. కొఠారి కమిషన్ ఎవరికి ఉపయోగపడింది? పంతుళ్లకు ఉపయోగపడింది. రాధాకృష్ణన్ కమిషన్ ఎవరికి ఉపయోగపడింది, పంతుళ్లకు ఉపయోగపడింది పేద విద్యార్థులకు ఉపయోగపడిందా అంటే బండసున్నా అనే నగ్న సత్యం చెపుతున్నాను. ఏ కమిటీలు అయినా ఏ కమిషన్‌లు అయినా ఉద్యోగస్థులకు ఉపయోగపడింది తప్ప ప్రజలకు ఉపయోగపడలేదని మనవి చేస్తున్నాను. ఈ డ్రాప్ అవుట్స్ తగ్గించునంత కాలం డబ్బు వృథా తప్ప మనం చేయగలిగేది లేదు. ఈ పంతుళ్ళందరు గ్రామాలలో మా మీద స్వారీ చేయడం తప్ప మాకు చేయగలిగేది ఏమి లేదని మనవి చేస్తున్నాము. అనేక గ్రామాలు ఉన్నాయి. ఒక పంతుళ్ల మీద నెట్టి వేసేది కాదు. ఈ రోజున ఎలిమెంటరీ పాఠశాలలకు కనీసం తాటాకుపాకలుకూడ వేయలేనటువంటి పరిస్థితి. ఒక ఉదాహరణ యిస్తున్నాను. నూజివీడులో 20 ఎలిమెంటరీ పాఠశాలలు ఉంటే 30 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత అన్నీ అద్దె బడులే జరుగుతున్నాయి ఒక లక్ష రూపాయలు సమితి 20 పాఠశాలలకు సంవత్సరానికి ఖర్చు పెడుతున్నది ఎక్కడ అభివృద్ధి జరిగింది? ఎక్కడి మనం పాఠశాలలు కట్టించుకోగాలిగాము. ఎక్కడ ఐ.డి.ఎల్. కండిషన్స్ గ్రామాలలో మనం యివ్వగలిగాము? ఎవరికి యిస్తున్నాము ఈ ఐడియల్ కండిషన్స్? యూనివర్శిటీలో ఎమ్ ఎస్.సి. చదువుకొన్న వాడికి మనం యివ్వాళ 1500 రూపాయలు స్కాలర్ షిప్స్ యిస్తున్నాము. బి టెక్ చదువుకొనేవాడికి 1700 రూపాయలు స్కాలర్ షిప్ యిస్తున్నాము. నాకు తెలుసు. ఆంధ్ర యూనివర్శిటీలో దాదాపు 400 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ చదువుతూ ఉంటే స్కాలర్ షిప్ లేని వారు లేరు. ఒక్కొక్క పక్కా బిల్డింగ్ కోట్ల రూపాయలతో కట్టించునటువంటివి ఉన్నాయి. ఆంధ్ర యూనివర్శిటీ మొత్తంమీద బిల్డింగ్స్‌కు ఎంత ఖర్చు పెట్టారో అంత రాష్ట్రం మొత్తంలో ప్రాథమిక విద్య గడపడానికి ఖర్చు పెట్టారా? అని అడుగుతున్నాము. దీనిని ఎవరు స్టడి చేశారు? ఎవరూ స్టడిచేయలేదు. చేయనక్కర లేదు. కాగితాలమీద సంతకం పెట్టుకుంటూ పోతే సరిపోతుంది. నేను ఆఫీసులకు తిరుగుతున్నాను. కొంతమంది అధికారులను కలుసుకొన్నాను. వారివైఖరిచూస్తే దేశం బాగు పడుతుందా అని అనిపిస్తుంది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో వున్నారా లేదా? ఊరికే సంతకాలు పెట్టడానికి ఉన్నారా అని అనిపిస్తుంది. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో డి.ఇ.ఒ.లు ఉన్నారు. బందరులో డి.ఇ.ఒ. ఉన్నారు. వీరు ఏనాడు అయినా ఎలిమెంటరి

పాఠశాల చూస్తారా? చూడరు. ఏమి చేస్తారు? రేపు ప్రొద్దున రిపోర్టు బాగా వ్రాసుకోడానికి ఏది అనుకూలంగా వున్నదో అక్కడికి వెళ్ళి అది చూస్తారు, అక్కడ ఉన్నటువంటి సీనియర్ స్కూల్ యినస్పెక్టర్స్‌ను చెక్ చేసే నాధుడు లేడు. ఎక్కడైనా క్రింది అధికారులుగాని పై అధికారులనుగాని చూపెట్టండి. ఇన్ని సంవత్సరాలలో యిది చేసి ఎంత మంది టీచర్స్ మీద యాక్షన్ తీసుకొన్నారు? స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేయమని అడిగాము. మీకు నారమ్స్ ఫిక్స్ చేశామనేది ఎక్కడా లేదు. నేను కౌన్సిల్‌లో ఆరు సంవత్సరాలు విన్నాను. విద్యాశాఖ అంటే పై అధికారులు, క్రిందిఉద్యోగస్థులు తప్ప పిల్లలు కారు అనే మాట ఈ రాష్ట్రంలో జరుగుతోంది. దీనిని యిటువైపు నుంచి అటువైపునకు మరల్చమని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ డ్రాప్ అవుట్సును తగ్గించపోతే తీవ్రమైనటువంటి అన్యాయం అవుతుందని మనవిచేస్తున్నాను. డ్రాప్ అవుట్స్ తగ్గి ప్రతి వారు యూనివర్శిటీ ఎడ్యుకేషనుకు వెళ్ళాలనే మాట కాదు. అసలు స్టాండర్డ్సు లేవు. పూర్వం ఎల్. డి. సి. పోస్టుకు ఎస్.ఎస్.ఎల్.సి. వారు సరిపోయేవారు. ఇవ్వాళ ఎమ్.ఎ. వాళ్లను పెడుతున్నాము. స్టేట్స్ అనే మాగజైనులో ఒకసారి చదివాను. కామన్‌వెల్తు కంట్రీస్ అన్నీ చైనాతో కలిపి పోస్టు గ్రాడ్యుయేట్స్ ఎంతమంది ఉన్నారో ఒక్క యిండియాలోనే పోస్టు గ్రాడ్యుయేట్స్ అంతమంది ఉన్నారు. ఈ రకమైన పరిస్థితి దేనికి? స్టాండర్డ్సు చచ్చిపోతున్నాయి. ఎల్. డి. సి. పోస్టుకు ఎమ్. ఎ. వాళ్ళను తెచ్చుకోవలసిన పరిస్థితి వస్తుంది ఎస్.ఎస్.ఎల్.సి చదివిన వారు పూర్వం డ్రాఫ్టు వ్రాయగలిగేవారు. ఇప్పుడు స్టాండర్డ్సు పడిపోబట్టి ఎమ్.ఎ. వారు కూడ ఎల్. డి. సి. పోస్టుకు సిద్ధం అయ్యే పరిస్థితి వస్తున్నది. లోయర్ లెవెల్స్ నుంచి స్టాండర్డు యింప్రూవ్ చేసుకువస్తున్నారో ఎప్పుడయితే ప్రతి చిన్న పోస్టుకు బి.కామ్., ఎం.కామ్. అనేమాట వదిలిపెట్టేస్తారో అప్పుడు ఎక్స్‌పెండీచర్ కలిసివస్తుంది. ఎకడమిక్ యియర్స్ కలిసివస్తాయి. మ్యాన్ వేస్టేజ్ జరగకుండా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ దేశములోగాని, ఈ రాష్ట్రంలోగాని ఎడ్యుకేషన్‌కు యూనిఫారమ్ అయిన పాలసి లేదు అని మనవి చేస్తున్నాను. కాంప్రహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు అని చెప్పారు. అందులో ఏమిలేదు. ఏనుగు తిన్న వెలగకాయలాగా వున్నది. ఆ కన్‌సల్‌టేటివ్ కమిటీలో నేను ఉన్నాను. నేను చూశాను. దానిలో కాంప్రెహెన్సివ్ అని పెద్ద బండి సున్న చుట్టి ఉంచారుకాన అందులో నా చేంజెస్ అని చెపుతున్నాను. కులాలవారీగా కాలేజీలు ఉన్నాయి. మతాలవారీగా కాలేజీలు ఉన్నాయి. ఇది సిగ్గుచేటుకాదా 30 సంవత్సరాల తరువాత అని అడుగుతున్నాను. ఈ రోజున శాంక్షను చేసే డబ్బు ఎవరికి వెడుతున్నది? ఈ మత సంస్థలకు వెడుతున్నది.

కులాల పేరుగా పెట్టుకొన్నటువంటి కళాశాలలకు వెడుతున్నది. ఏ జిల్లాలలో ఈ సంస్థలు లేవు అని అడుగుతున్నాను. ఈ రకమైనమనస్తత్వం కలిగినవారి చేతులలో ఈ ఎడ్యుకేషను పడేసిన తరువాత అది ఊరికే నలిగిపోవడం తప్ప ఈ దేశంలో ఎడ్యుకేషను బాగుపడదు అని మనవిచేస్తున్నాను. విద్యావిధానంలో ఈ

ఈ రాష్ట్రాన్ని ఆబ్జక్టివ్ కండిషన్స్‌లో తీసుకోవలసిందిపోయి సబ్జక్టివ్ కండిషన్స్‌లో విద్యను వారికి ధారాదత్తం చేయడం జరుగుతున్నది. మత సంస్థలకు కుల సంస్థలకు అని మనవి చేస్తున్నాను. ఈ రోజున ఈ ఎయిడెడ్ కళాశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేటు కళాశాలలు ఎందుకో నాకు అర్థం కాలేదు. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌కు ఒక రకమైన సంస్థ. మునిసిపల్ ఎడ్యుకేషన్‌కు ఒక సంస్థ. హైస్కూలు ఎడ్యుకేషన్‌కు ఒక రకమైన సంస్థ. యూనివర్శిటీకి వీరికి సంబంధం లేనే లేదు. యూనివర్శిటి పెద్ద మొనాపలి. యూనివర్శిటి గురించి అడిగే నాథుడు లేడు. సెంట్రల్ యూనివర్శిటి గురించి అడగడానికి కూడ లేదు. 6 పాయింట్ ఫార్ములా క్రింద తీసుకువచ్చిన సెంట్రల్ యూనివర్శిటి. ఈ రాష్ట్రానికి సెంట్రల్ యూనివర్శిటిని యిస్తున్నాము. మీరందరు నోరు మూసుకొని కూర్చోండి అని చెప్పినది. సెంట్రల్ యూనివర్శిటి పెడితే అక్కడ యూనివర్శిటి వైస్ ఛాన్సెలర్‌ను ఎవరిని వేశారో ఎవరికి తెలియదు. ఎవరైనా యిక్కడ క్వశ్చన్ వేస్తే మాకు సంబంధం లేదు అని ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు చెపుతుంది. ఈ మాట ఎట్లా చెపుతున్నారో మాకు అర్థం కావడం లేదు. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం, ఈ రాష్ట్రంలో ఉన్న తారతమ్యాలను తగ్గించడం కోసం యిక్కడ సెంట్రల్ యూనివర్శిటిని ఎస్టాబ్లిష్ చేస్తే యీ సెంట్రల్ యూనివర్శిటి మీద ఏ రకమైన కండిషన్స్ ఉన్నాయో, ఎడ్యుకేషన్‌లో గాని, ఎడ్మినిస్ట్రేటివ్‌లో గాని యిక్కడ ఉన్నటువంటి ప్రజలకు, అసెంబ్లీకి గాని మాకు సంబంధం లేదు అని చెప్పుకొనే స్థాయిలో ఈ రోజున ఈ రాష్ట్రప్రభుత్వం ఉంటే ఏ రకంగా బాగు పడతాము అని అడుగుతున్నాను. ఇప్పుడు సెంట్రల్ యూనివర్శిటిలో యిచ్చిన ఉద్యోగాలు ఎవరికి యిచ్చారు? ఫ్యాకల్టీ పోస్ట్స్ ఎవరికి యిచ్చారు? లైబ్రరిన్ పోస్ట్ ఎవరికి ఇచ్చారో చూడండి మీ ప్రొఫెసర్స్‌ను ఎవరినైనా తీసుకొన్నారా? అక్కడ ఉన్న ఎవరో సింగ్ అంతా తగిలేశారు. ఎమినెంట్ ప్రొఫెసర్స్—ఆంధ్ర యూనివర్శిటీలో ఉన్నారు. వెంకటేశ్వర యూనివర్శిటిలో ఉన్నారు. ఉస్మానియా యూనివర్శిటిలో ఉన్నారు. సెంట్రల్ యూనివర్శిటి పరిపాలన చేయడానికి ఏ మనిషి రాకపోయారా? మన అభ్యర్థిని యిక్కడ పెట్టుకొని కార్యక్రమం నడపడానికి వీలు లేకపోయిందా? సెంట్రల్ అని పేరే గాని యీ రాష్ట్రంలో మూడు ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కావలసిన యూనివర్శిటిని తగలేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఈ రోజుకైనా కేంద్రంలో మాట్లాడి తీసుకురాకపోతే దీనిమీద తీవ్రమైన ఉద్యమాన్ని సెంట్రల్ యూనివర్శిటికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నడపవలసిన అవసరం వస్తుందని మనవి చేస్తున్నాను.

నేను ఆరు సంవత్సరాలు కౌన్సిల్‌లో విన్నది ఏమంటే — మాకు జీతాలు రాలేదు, మాకు జీతాలు రాలేదు అని. మీరు ఆపి వేయండి. సెక్రటరీగారికి జీతం యివ్వవద్దు. అసలు ముందు ప్రతినెల డి. పి. ఐ గారికి జీతం యివ్వవద్దు. ఎడ్యుకేషన్ మంత్రిగారు కూడ జీతం తీసుకోవద్దు, ప్రభుత్వం వారు గ్రాంట్స్ యిస్తున్నారు. ఏమి అవుతున్నాయి ఆ గ్రాంట్స్? ధర్మ అప్పారావు కాలేజికి

గ్రాంట్స్ యిస్తున్నారు. నిడుబ్రోలు కాలేజికి గ్రాంట్స్ ఇచ్చారు. ఏమైనాయి అవి ? గ్రాంట్స్ మీద కంట్రోల్ లేకుండా ఎట్లా గ్రాంట్స్ యిస్తున్నారని అడుగుతున్నాను. మిస్ ఎప్రొప్రియేషన్ జరిగింది. మిస్ఎప్రొప్రియేషన్ జరిగితే క్షమించేటటువంటి వ్యవహారం దేనికి ? ఎవరి కాలేజి అయినా కానివ్వండి, ఎవరి సంస్థ అయినా కానివ్వండి. డబ్బు యివ్వడం ఏమిటి ? ఆ గ్రాంట్స్ మీద ప్రభుత్వానికి కంట్రోల్ లేకపోవడం ఏమిటి ? వారు వెళ్లి బజారులో సమ్మె చేయడం ఏమిటి ? ఎడ్యుకేషన్‌ను తగలేయడం ఏమిటి? ఎవరికి ఉన్నది ఈ హక్కు ? ఎడ్యుకేషన్‌ను నడిపేటటువంటి అధికారులకు వున్నదా ? గ్రాంట్స్ యిచ్చి కళ్లు మూసుకొని కూర్చోడానికి ? తీసుకొనేటటువంటి పెద్దలకు వున్నదా ? ఎవరికి వున్నది? ఎవరికి లేదు. ఎక్కడైనా అలజడి విద్యార్థుల నుండి ఉంటే ఆ రకమైనటువంటివి తప్ప రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా గాని, యింకో విషయాలకు గాని చూడలేదు. ఏ కాలేజిలో చూసినా మాకు ఏవో జరగలేదు. అనే వస్తున్నది. ఎవరి వల్ల ఈ లోపం జరుగుతున్నది ? మనకు యిచ్చే గ్రాంట్స్ మీద మనకే సరైన కంట్రోల్ లేదు. ఈ కంట్రోల్‌ను మంత్రిగారు తమ గుప్పెట్లో పెట్టకోండి వారిని పనిష్ చేసే అధికారం తమ గుప్పెట్లో పెట్టకోండి. గోళ్లూడగొట్టి వారిచే పని చేయించాలి. ఆ గ్రాంట్స్‌ను సద్వినియోగం చేయించాలి. అంతే తప్ప ఈ గ్రాంట్స్ నాకు వచ్చినది కాబట్టి 10 లక్షల రూపాయలు లంప్‌సమ్‌గా ఒక్కసారి యివ్వడం, మీరు ఏదో చేయమనడం, ఎల్లుండి ప్రొద్దున వారు గుడారం తీసుకు వచ్చి సెక్రటేరియట్ ముందు వేసే పరిస్థితి తీసుకురావద్దని మనవి చేస్తున్నాను.

11-50 a. m. అధ్యక్షా, ఇంకొక విషయం కూడా యీ సందర్భంలో చెప్పాలి. ఎడ్యుకేషన్ సిస్టమ్ గురించి యిందాక సుందరయ్యగారు చెప్పారు. దానిలో మరో రెండు పాయింట్స్ చెప్పాలి. ప్రతిసారీ పుస్తకాలు మారనక్కర్లేదు. సుందరయ్యగారు చెప్పిన వాక్యం—అది చాలా నిజమైన మాట. నాకు తెలుసు—రెండు సంవత్సరాలకూ, మూడు సంవత్సరాలకూ టెక్స్ట్ బుక్స్ మారుతున్నాయి ప్రతిసారీ యీ విధంగా, యింత ఫ్రీక్వెంట్‌గా టెక్స్ట్ బుక్స్ ఎందుకు మారాలి ? ఎవరో తల్చుకుంటే మారిపోతున్నాయి, ఎవరో ఏదో చేస్తే మారిపోతున్నాయి మీరు కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకుని, నేషనల్ ఎడ్యుకేషన్ దృష్టిలో పెట్టుకుని, పిల్లలను సరియైన పంథాలో, ఒక జాతీయ భావం రూపొందే విధంగా ఒక సిలబస్‌ను తయారు చేసి పది కాలాలపాటు నిలబడేటట్లు చేయండి. ఎప్పుడయినా కావాలంటే, కొత్తగా ఏదయినా జరిగితే, పైకి ఎవరయినా ఎగిరారు అంటే దానిని అందులో యాడ్ చేయండి, అంతేగాని రెండేళ్ళకు, మూడేళ్ళకు బుక్స్ మార్చడం ఆ అథర్సు లాభపడతారు తప్ప దీనివలన మరింకేమీ ప్రయోజనంలేదు. ఇది అన్‌రియలిస్టిక్, మూడేళ్ళకొకసారి టెక్స్ట్‌బుక్స్ ప్రైవేట్ అథర్‌కు యివ్వవలసిన పని లేదు. పెద్దవారిని మీరు కూర్చోబెట్టి—ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ నుంచి హైస్కూలు దాకా (టెన్త్ వరకు) మీరు పుస్తకాలు రాయించండి. ఏవయినా ఆతరువాత (కొత్తవి) వస్తే అందులో చేర్చడం తప్ప, ప్రతిసారి వాటిని మార్చడం, టెక్స్ట్‌బుక్స్ ప్రైవేట్ రైటర్స్‌కు యివ్వవద్దని నేను మనవి చేస్తు

న్నాను. దీనిలోనే—నేషనల్ ఎడ్యుకేషన్ స్పిరిట్ వుండాలి తప్ప, సెక్యులర్ ఎడ్యుకేషన్ స్పిరిట్ వుండాలి తప్ప యింకోవిధంగా ఎడ్యుకేషన్ వుండడానికి వీల్లేదని, యిది మంచిది కాదని, ఇది ఎడ్యుకేషన్ సర్వనాశనం కావడానికి పనికి వస్తుందని మనవి జేస్తున్నాను. అందువలన యిది ఆల్‌ట్రుయిస్టిక్‌గా వుండేట్లుగా చేయాలని చెబుతున్నాను.

ఇంక, మీరూ సోషల్ వెల్‌ఫేర్ మినిస్టరు గారూ కలిసి మాట్లాడుకున్నారో లేదో మాకు తెలియదు. హాస్టెల్స్ విషయం మనవి జేస్తున్నాను. గతంలో 200 మంది పిల్లలకు హాస్టెల్ వుంటే, వారు అడిగారు కాట్టి 300 మందినీ అక్కడనే తీసుకోండి అన్నారు ఒక తాలూకాలో ఆరు హైస్కూల్సు వుంటే, ఒక హైస్కూల్ దగ్గర హాస్టెల్ వుంటే, మిగతా హైస్కూల్స్‌లో చదువుకోడానికి పిల్లలు అక్కడకు వస్తుంటే, అర్బనైజ్డ్ అయిపోయి, తలిదండ్రులకు దూరమైపోయి వారు బాధపడడం ఒక వంక, యింక మిగతా పిల్లలు ఏమైపోవాలి? నేను దానిపై రిప్రజెంటేషన్ యిచ్చాను. దానిపై ఇంతవరకూ ఏమీ కాలేదు. నేను మంత్రిగారికి మరొకసారి మనవి జేస్తున్నాను—మీరు హాస్టెల్స్ పెట్టేప్పుడు స్ట్రెంత్‌ను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయండి. ఒక్క చోటనే సెంట్రలైజ్ చేయకండి డిసెంట్రలైజ్ చేయండి. ఇప్పుడు అయిదు కిలోమీటర్స్ అన్నారు. రెండు మైళ్ళు వున్నప్పటికీ హాస్టెల్‌లో సీటు ఇవ్వండి. స్ట్రెంత్‌ను డిసెంట్రలైజ్ చేయండి. ఒకే చోట నాలుగు వందల మందిని పెట్టడం మంచిది కాదు. ఒక తల్లి ముగ్గురు పిల్లలను కాపాడుకోలేని పరిస్థితి వుంటుంది. అటువంటిది మూడు వందలు, నాలుగు వందల మందిని ఒక వార్డెన్ చేతిలో పెట్టి వారిని దిక్కూ మొక్కూ లేకుండా చేయడం సబబు కాదు. ఆ మినిస్టరు గారితో మీరు మాట్లాడండి. డిసెంట్రలైజ్ చేయండి. యీ హాస్టెల్స్‌ను అని నేను కోరుతున్నాను.

తరువాత, ఎలక్షన్ బాడీస్ వున్నాయి. ఈ ఎలక్షన్ బాడీస్ విషయంలో —యం. వి. కృష్ణారావు గారికి గాని, వెంగళరావు గారికి గాని యీ ఆలోచన ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఎవరి మొనాపొలీ కోసం వచ్చిందో తెలియడంలేదు. ఇప్పటికయినా మంత్రిగారు మన గౌరవాన్ని కాపాడుకోవడం కోసం చదువుకున్న వారం, ఆలోచింపగల వారం వున్నామని తెలియజేయడానికి యూనివర్శిటీస్‌లో ఎలక్షన్స్ పెట్టండి. నామినేషన్స్ తీసివేయండి. ఇది మనకు అవమానకరము. యూనివర్సిటీస్‌లో ఎకడమిషియన్స్‌ను వైస్‌చాన్సిలర్‌గా నామినేట్ చేయండి. రాజకీయాలలో వుండో, పదవి అధికారం ఇన్‌ఫ్లుయెన్స్ వున్న వారిని అక్కడకు తీసుకొచ్చి హయ్యెస్ట్ క్వాలిఫికేషన్సు వున్నవారిని, జీవితాంతం ఎకడమిక్ ఫీల్డులో నిమగ్నమై వున్నవారిని విస్మరించి వారిపై వీరిని పెట్టడం మంచిది కాదు. ఎడ్యుకేషన్, వాల్యూస్ వున్నవారిని పరిగణించాలి. అందువలన, యూనివర్శిటీస్‌లో యీ విధంగా చేసే ప్రవృత్తిని మాని, అక్కడ వాల్యూస్ కాపాడాలని నేను మనవి చేస్తున్నాను.

తరువాత, టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి, డబ్బు ఎట్లాగూ యిస్తారు, బాధ లేదు. కాని, యీరోజుకూ కేంద్ర ప్రభుత్వం నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీని ఎఫిలియేట్ చేసుకోకుండా, యీ రోజుకూ అక్కడ నుంచి గ్రాంట్సు యివ్వకుండా మనమే దీనిని ఎన్నాళ్ళు భరించగలం? ఎన్నాళ్ళు యీ భారాన్ని భరించాలి? దీని వల్ల మనం కొత్తగా ఏమీ టేకప్ చెయ్యలేని పరిస్థితి ఉంది. అందుచేత కేంద్ర ప్రభుత్వంతో యీ విషయం మాట్లాడి వారు దీనిని భరించేట్లు చేయ్యాలి.

ఇంక స్పోర్ట్సు గురించి, స్పోర్ట్సుతో ప్రావీణ్యంగల కుర్రవాళ్లకు వారికి ఉద్యోగాలలో—కనీసం ఎకడమిక్ ఇన్‌స్టిట్యూట్సులో నూటికి ఇద్దరికైనా సీట్సు ఉద్యోగాల విషయంలో 2 పర్సెంటు అయినా—యిచ్చి వారిని ఎంకరేజ్ చెయ్యాలి. ఆ రేషియో పెట్టి వారిని ఎంకరేజ్ చెయ్యవలసిందిగా కోరుతూ నేను సెలవు తీసుకున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (మేట్‌పల్లి):—అధ్యక్షా, నేటి బడ్జెట్‌లో భాగంగా యీ విద్యా డిమాండుపై చర్చ సందర్భంలో, చాలా కాలం తరువాత అయినప్పటికీ, అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి మొదట నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఈ విద్యా కార్యక్రమంలో—ప్రతి సారి ప్రతిసంవత్సరం లేక ప్రభుత్వం మారినప్పుడల్లా విద్యా ప్రణాళికలో, విద్యా బోధనా పద్ధతులలో పెద్ద మార్పులు తేవడం జరుగుతున్నది. అయితే దీని వల్ల ఎడ్యుకేషనల్ స్టాండర్డ్సు పెరుగుతున్నవా, లేక క్రమేణా దిగజారి పోతున్నవా అనే విషయం యింతవరకూ గట్టిగా ఆలోచించలేదని నేను మనవిచేస్తున్నాను.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

దేశ స్థాయిలోగాని, రాష్ట్ర స్థాయిలోగాని విద్యా విధానానికి సంబంధించి ఒక పద్ధతి వుంటే తప్ప, ప్రతి సంవత్సరమూ, లేక అయిదేళ్ళకొకసారి పెద్ద పెద్ద మార్పులు తీసుకొచ్చి, ఒక పద్ధతి లేకుండా చేస్తే దాని వలన లాభం ఉండదని నేను మనవిచేస్తున్నాను. విద్యారంగంలో ప్రాథమిక విద్య అతి ముఖ్య పాత్రను అవలంబించవలసి వున్నది. మన పల్లె ప్రాంతాలలో యీ ప్రాథమిక పాఠశాలలు ఏ విధంగా పని చేస్తున్నాయి? వీటికి భవనాలు వున్నాయా, లేదా? ప్రతి యీ పాఠశాలలో పెరుగుతున్న క్లాసులు ఏవయితే వున్నాయో వాటికి అనుగుణంగా స్టాఫ్ కూడా పెరుగుతున్నదా? లేకపోతే ఇప్పుడున్న వారికి సరియైన విద్యాబోధన ఇచ్చే శక్తి సామర్థ్యాలున్నాయా? తెలివితేటలున్నాయా? యీ విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించి, ఒక పథకాన్ని వేసుకుని అమలుజరుపుతేతప్ప విద్యా ప్రమాణాలు మెరుగుపడే అవకాశం లేదని మనవిచేస్తున్నాను. సంవత్సరానికొకసారి ప్రతి పాఠశాలలోను మనం క్లాసులను పెంచుతున్నాం. విద్యార్థులు పెరుగుతున్నప్పుడు క్లాసుల సంఖ్య కూడా పెంచవలసిన అవసరం ఏర్పడుతుంది. ఏతవ

తరగతి వరకువున్నచోట ఎనిమిదవ తరగతి కూడా ప్రవేశపెట్టాలన్నప్పుడు పబ్లిక్ కంట్రిబ్యూషన్ యివ్వాలని, యితరత్రా గవర్నమెంటు నుంచి ఎయిడ్ అడగ కూడదని షరతు పెడుతూ వుండడం వలన ప్రజలే పెయ్యో, రెండు వేలో కంట్రిబ్యూషన్ యిస్తున్నారు. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులలో అదనంగా స్టాఫ్ అవసరం లేదని వ్రాసి యిస్తే, పైకి పంపి శాంక్షన్ తీసుకోవడం జరుగుతున్నది. అయితే, క్లాసులు యీ విధంగా పెరిగినా, విద్యార్థుల సంఖ్య పెరిగినా టీచర్సు సంఖ్య మాత్రం అంతే వుంటున్నది. ఈ పరిస్థితిని సవరించవలసిన అవసరమున్నదని నేను మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఉపాధ్యాయుల అవసరం చూడకుండా, ఏపాఠశాలలో ఏ సబ్జెక్టు చెప్పవలసిన ఉపాధ్యాయుడు అవసరమో చూడకుండా, ప్రజల కోరికల మేరకు క్లాసులు పెంచుకుంటూ పోతున్నాం. కాని తగిన సిబ్బందిని సమకూర్చలేకపోతున్నాం. జిల్లా పరిషత్తు లెవలులో కాని ఎడ్యుకేషను డిపార్టుమెంటు లెవెలులో కాని కంట్రిబ్యూషను ఇచ్చిన ప్రతిచోట హైస్కూలు నెలకొల్పడం మంచిది కాదని ఏదైనా హైస్కూలు చేసేటప్పుడు చుట్టుప్రక్కల దానిని ఫీడ్ చేయడానికి తగిన అప్పర్ ప్రైమరి స్కూల్సు ఉన్నాయో లేదో చూడవలసి ఉంది. ప్రక్క ప్రక్క గ్రామాలలో హైస్కూల్సు ఉండడం చూస్తున్నాం. కంట్రిబ్యూషన్ ఇస్తే పై క్లాసు పెడతాం, తరువాత హైస్కూలు చేస్తాం అంటున్నారు. ఈ కార్యక్రమ లో లోపం ఉందని మనవి చేస్తున్నాను. మన ప్రభుత్వం అభ్యుదయ విద్యాసంస్థలను నెలకొల్పబోతున్నారు. ఉద్దేశం చాలా బాగా ఉంది. ఒక పంచాయితీ సమితి పరిధి లో కాని ఒకటి రెండు అభ్యుదయ పాఠశాలలు నెలకొల్పినంత మాత్రంచేత విద్యా రంగంలో పెద్ద మార్పు వస్తుందని దాని ప్రమాణం పెరుగుతుందని నాకు విశ్వాసం లేదని మనవి చేస్తున్నాను. నూతనంగా అభ్యుదయ పాఠశాలలు నెలకొల్పడమే మన ఉద్దేశం కానప్పుడు అభ్యుదయ పద్ధతులలో విద్యా నేర్పడం మన ఉద్దేశం అయినప్పుడు, ఈ ప్రాథమిక పాఠశాలల్లో నేర్పే పద్ధతులు మిగిలిన ప్రాథమిక పాఠశాలల్లో క్రమంగా ప్రవేశపెట్టినపుడు అందువల్ల లాభం చేకూరుతుందనుకోవచ్చును. కాని ఒకటి రెండు అభ్యుదయ పాఠశాలల వల్ల స్టాండర్డ్సు అభివృద్ధి చెందడం జరుగుతుందని నేను అనుకోడం లేదు. యూత్ సర్వీసెస్ క్రింద వివిధ కార్యక్రమాలు పెట్టుకున్నాం. పల్లె ప్రాంతాలలో పిల్లలు ఆడుకోడానికి ఆటస్థలాలు ఉండడం లేదు. హైస్కూలు ఉన్నప్పటికి ఆట స్థలం ఉండదు. ప్రతి హైస్కూలుకు ఆట స్థలం ఉండే ఏర్పాటు కావాలి. అది సాధ్యం కాకపోతే, నాలుగైదు గ్రామాలకు సంబంధించి వాటి అవసరాలకు సరిపోయేటట్లు సెంటరులో ఆట స్థలం ఏర్పాటు చేస్తే, అక్కడ కోచింగ్‌కు అవకాశం కలుగచేస్తే, పల్లె ప్రాంతాలలో విద్యార్థులు కొంతవరకు గేమ్స్‌లో పాల్గొనే వీలుంటుంది. మన పల్లె ప్రాంతాలలోని పిల్లలకు తగిన శిక్షణ ఇస్తే మన దేశంలోనే కాదు, ఇతర దేశాల క్రీడాకారులతో పోటీ చేసి నెగ్గ గలిగిన శక్తి వారితో ఉంది. ఈ విషయమై విద్యామంత్రి గారు తగిన శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఆడియో-విజువల్ ఎడ్యుకేషన్ గురించి మనం చెప్పుకుంటున్నాము. పల్లె ప్రాంతాలలో ఆడియో-విజువల్ ఎడ్యుకేషన్ కు

సంబంధించి ఈ డిమాండులో ఎక్కడా కనిపించడం లేదు. అప్పర్ ప్రైమరీ లెవెలులోను హైస్కూలు లెవెలులోను ఆడియో-విజువల్ కార్యక్రమం క్రింద ఎక్కువగా విద్యను నేర్పించే పథకం ఏర్పాటు చేస్తే ఉపాధ్యాయుల ద్వారా నేర్పించేవిద్యకంటె ఎక్కువగా తోడ్పడుతుంది ఎన్నో విధాల లాభం చేకూరుతుందనిమనవిచేస్తున్నాను. ఎడల్ట్ ఎడ్యుకేషన్ స్కీములున్నాయి. ఇంతకు పూర్వం రు. 12 లు ఇచ్చి అక్కడా అక్కడా విద్యా బోధన చేయించి ఏదో చేస్తున్నాం. చాలా చురుకుగా జరుగుతోందనే భ్రమలో ఉంటూ వచ్చాం. ఈ స్కీములు అంతగా సఫలం కాలేదని మనవిచేస్తున్నాను. దానికి రు. 50 లకో 60 లకో పెంచినట్లు తెలుస్తున్నది. అది కూడా పెద్ద మొత్తం కాదు. నిరక్షరాస్యత నిర్మూలించాలంటే పల్లె ప్రాంతాలలో ఎడల్టు ఎడ్యుకేషన్ పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి రాత్రి స్కూల్సు శాశ్వతంగా ఉండే మాదిరిగా ఏర్పాటు చేసి ఒకరిద్దరు టీచర్లు అందుకే ఏర్పాటు చేస్తే తప్ప ఆశించిన ఫలితాలు రావని మనవిచేస్తున్నాను. నా నియోజక వర్గం గురించి కొంచెం చెప్పి ముగిస్తాను. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి నియోజకవర్గం రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో ఒకటి. అక్కడ డిగ్రీ కళాశాల లేదు డిగ్రీ కళాశాల పట్ల అక్కడ ప్రజలకు ఉత్సాహం ఉంది. కొంత ధన సహాయం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. కరీంనగర్ పాలిటెక్నిక్ కళాశాల పెట్టనున్నట్లు తెలుస్తున్నది. ఈ పాలిటెక్నిక్ కళాశాల మెట్‌పల్లిలో పెడితే చాలా ఉపయోగంగా ఉంటుంది. అక్కడ ఒక చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణం కాబోతుంది. అక్కడ పాలిటెక్నిక్, ఐటిఐ వంటి జాబ్ ఓరియంటెడ్ స్కీములు పెడితే ఎక్కువ లాభం పొందగలరు. స్థానిక ప్రజల నుండి విరాళం సమకూర్చడానికి కూడా సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాను. కాని పాలిటెక్నిక్ కళాశాల పెట్టాలంటే ఐదు లక్షల డబ్బు, పది ఎకరాల భూమి విరాళం కావాలంటే మాత్రం ఆ వెనుకబడిన ప్రాంతంలో సాధ్యంకాదు. వెనుకబడిన ప్రాంతాలలో ఇటువంటి హెచ్చు మొత్తాలు తీసివేసి కన్సెషను ఇచ్చి ఒకటి రెండు లక్షలతో ప్రభుత్వం తృప్తిపడి పాలిటెక్నిక్ కళాశాలను అక్కడ స్థాపించాలని సాంకేతిక విద్యామంత్రిగారిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## Matters under Rule 329

### re: (3) Law and Order Situation in Visakhapatnam

మిస్టర్ స్పీకర్ :—రూలు 329 క్రింద రెండు మోషన్స్ ఉన్నాయి. విశాఖపట్టణానికి సంబధించినది, ఇక్కడ సబ్జిమండికి సంబంధించినది. విశాఖపట్టణం విషయం నౌకాదళంతో సంబంధించినది. సబ్జిమండి వ్యవహారం కమ్యూనల్ ట్రబుల్ వచ్చే ప్రమాదం గలది. ఇవి సున్నితమైన విషయాలు కనుక సభ్యులు రిస్ట్రెయింట్‌తో తమ అభిప్రాయాలు చెప్పాలని విన్నపం చేస్తున్నాను.

Sri S. Jaipal Reddy :—As the Speaker has rightly pointed out, this is a very serious and delicate matter. The Chief Minister who is looking after the law and ord.r is not in the House. It is a matter of regret that he has given preference to the visit of his Party President rather than to the urgent proceedings in the House. Besides the Chief Minister. more than 50% of the Ministers are outside the city, away on tour with Madam Gandhi. It is a very bad state of affairs. This matter cannot be effectively dealt with unless we have the Chief Minister to answer.

మిస్టర్ స్పీకర్ :— చాలమంది నాయకులు వచ్చి దీని విషయంలో వెంటనే మాట్లాడుతామని చెప్పారు. మంత్రిగారు సమాధానము చెప్పిన తరువాత 12-10 p. m. అవసరమనుకుంటే అపుడు చూద్దాము.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, నిన్న సాయంకాలము విశాఖపట్టణంలో నౌకా దళములో ట్రెయినింగ్ పొందుతున్న వారికి హిందూస్తాన్ షిప్ యార్డ్ కార్మికులకు మధ్య పెద్ద ఘర్షణ జరుగుతోందని, ఆఘర్షణలో నౌకా సాయుధ దళాలకు చెందిన వ్యక్తులు ఆయుధాలు కూడ ఉపయోగిస్తున్నారని కొన్ని హత్యలు జరిగాయని, కంట్రోల్ లోకి రాకుండా విపరీతమైన పరిస్థితులు వున్నాయని ఢిల్లీనుంచి మాపార్టీ నాయకులు సమరముఖర్జీగారు నాకు తెలియజేశారు ఫోన్‌లో. రక్షణ మంత్రి జగజ్జీవన్‌రామ్‌గారికి తెలియచేశాను. సైనికరీత్యా అదనపు దళాలు పంపితే పరిస్థితి మరింత విషమిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వమే జోక్యం చేసుకోని శాంతిభద్రతలను కాపాడాలని, వెంటనే తెలియజేస్తున్నాని నాకు చెప్పారు. దానిమీద నాకు. మా పార్టీ నాయకులు సమరముఖర్జీగారికి నౌకా సైన్యము దీనిలో భాగస్వామ్యము అయినపుడు రాష్ట్రప్రభుత్వము చేయ గలిగిన దేమిటో మాకు అర్థము కావడములేదు. రాష్ట్రప్రభుత్వము తరపున వున్న సాయుధ పోలీసులు. సైనిక దళాలు, సైన్యము అదుపులో పెట్టడం వారికి మించిన పని. దేశ రక్షణ పని నౌకా సైన్యమును ఆదుపులో పెట్టవలసిన బాధ్యత మిలిటరీ పోలీసుది. సైనికులలో కట్టుబాటు శిక్షణకు వారికి ప్రత్యేక దళాలు వున్నాయి. వారిని అలర్ట్ చేసి తగిన చర్యలు దేశ రక్షణ మంత్రి తీసు కోవాలి కాని రాష్ట్రప్రభుత్వం చేయాలంటే చేయగలిగినది చాల తక్కువ. కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతాయని ముందు ఊహించడం సాధ్యము కాదు. ముఖ్యమంత్రిగారు లేరు. ఐ.జి.పి. హైదరాబాదులో లేరు. హోమ్ సెక్రటరీగారు లేరు. అందు వల్ల హోమ్ మినిష్టరు అయిన హాషీమ్‌సాహెబ్‌గారికి ఫోన్ చేసి ఇలాంటి పరిస్థితులు వుంటున్నవి. వీరువ్వరూ కూడ హెడ్‌క్వార్టర్సులో లేరు, మీరు చేయగలిగి నది చేయాలంటే వారు వెంటనే కాంటాక్ట్ చేసి నాకు ప్రతి అర గంటకు వున్న పరిస్థితి వివరించినందుకు వారికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. వారు చెప్పిన దానికన్న ఈ రోజు పత్రికలలో చూస్తే తీవ్రమైన పరిణామాలు జరిగినట్లు కన్పిస్తున్నదీ. వారు నాకు తెలియచేసిన ఉదంతము యిది. బస్‌లో వస్తున్నపుడు ఒక చోట బస్‌ని ఆపమంటే బస్ డ్రైవర్ బస్ ఆపకుండా మామూలు బస్ స్టాప్

దగ్గరకు తీసుకుపోయారని, దానిలో ప్రయాణము చేస్తున్న నౌకా దళానికి చెందిన వ్యక్తులు బస్ తిరిగి ఆ రూట్‌న వచ్చిన టైములో కాపలాకాచి దానిపైన దాడి చేశారని బస్సుపైనబడి కొట్టారని ఒక వార్త. మరొక వార్త ఏమంటే మాపార్టీ నుంచి విశాఖపట్టణం నుంచి విజయవాడ నుంచి వచ్చిన వార్త బస్‌లో ప్రయాణం చేస్తునపుడు బస్ ప్రయాణీకులు స్త్రీలపట్ల ప్రవర్తన అంత సవ్యంగా లేనిదానిమీద ప్రజలు రెచ్చి ఇది చేశారని వచ్చింది. ఏ ఘటన సరియైనదో ఏమో కాని పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టి గాని, హాషీమ్ సాహెబ్‌గారు ఫోన్‌లో చెప్పినదానినిబట్టిగాని చూస్తే నౌకా దళానికి చెందిన వ్యక్తులు, వారి తొందరపాటు ప్రవర్తనవల్ల చట్టానికి వ్యతిరేకముగా చేశారని తెలుస్తున్నది బస్‌లో ప్రయాణం చేస్తున్న స్త్రీలు తగిన మర్యాద, కట్టుబాటుతో వుండవలసినదేపోయి వాటిని అతిక్రమించి ప్రజలను రెచ్చగొట్టే రీతిగా ప్రవర్తించడం ఎవ్వరూ కూడ హర్షించరు. తీవ్రంగా విమర్శించారు అనుకోండి. అయినా అది అంతటితో ఆ లేదు. మంత్రిగారు చెప్పిననాన్నిబట్టి, మాకు వచ్చిన వార్తలనుబట్టి, పత్రికలలో వచ్చినదాన్నిబట్టి చూస్తే ఆనాటిరాత్రి బస్‌లు తగులబెట్టినట్లు, తెలుస్తున్నది. హిందూస్థాన్ షిప్ యార్డు వర్కర్సు వుండేకాలనీ, నౌకాదళము వుండే బాగ్‌తోట రెండూ కలిసిమెలిసి వుంటాయనుకోండి ఆ జంక్షన్‌లో నౌకాసైనికులు అక్కడున్న ప్రజలతో ఘర్షనపడి బస్‌ని తగులబెట్టారు. వర్కర్స్‌ని కొట్టారు. ఇది అన్యాయం. హిందూస్థాన్‌షిప్ యార్డు వర్కర్స్ వస్తే వారితో ఘర్షణ జరిగింది. దానిలో దురదృష్టవశాత్తు కార్మికుడు చనిపోవడం జరిగింది. అదే సందర్భంలో ఒక పెట్టి ఆఫీసర్ మరణించారు అని పత్రికలలో వచ్చింది. హాషీమ్‌సాహెబ్‌గారు నాకు తెలియచేసిన ఉదంతంప్రకారం నౌకా ఆఫీసర్ తీవ్రమైన దెబ్బలకు గురి అయ్యారని హాస్పిటల్‌లో వున్నారని. వారిపరిస్థితి ప్రమాదకరముగా వుందని. ఆందోళనకరంగా వుందని రెండుసార్లు తెలియజేశారు. గాయపడిన మనిషి మరొక ఆఫీసరు చనిపోయారని. అది మరుసటి ఉదయం వారికి దొరికిందని పత్రికలలో వచ్చింది. నౌకా దళాలవారు వారి మనిషి చనిపోయారని ఉద్రిక్తత పడడము జరిగింది. బలము, ఆయుధాలు కలిగినవారు ఉగ్రిక్తతపడడము గురించి అర్థం చేసుకోవచ్చు. అర్థము చేసుకొనడము వేరు. కాని వారి ప్రవర్తన ఏమాత్రము క్షంతవ్యం కాదు అని చెప్పకతప్పదు. నౌకాదళమునకు చెందిన ఒక పెట్టి ఆఫీసరు చనిపోవడం, ఒకరికి గాయాలు తగలడం, వర్కర్స్ ఒకరు చనిపోవడం, 19 మందికి గాయాలు తగిలాయని పత్రికలలో వచ్చింది. కొంతమందికి గాయాలు తగినట్లు హాషీమ్‌సాబ్‌గారు తెలియచేశారు. ఆనాడు రాత్రి నౌకాదళ ఆఫీసర్లు పోలీసు ఆఫీసర్. హిందూస్థాన్ షిప్‌యార్డు ప్రముఖులు సర్దుబాటుచేస్తే కొంత సర్దుబాటు జరిగింది. మరునాటి ఉదయము 11-30 గంటలకు మరల రెచ్చిపోయి నౌకాదళానికి చెందినవారు హిందూస్థాన్ షిప్‌యార్డు వారిపైన వారి మనిషి చనిపోయారని, 12 మందికి గాయాలు తగిలాయని కక్ష సాధించడానికి మరల దెబ్బలాట ఆరంభమయినట్లు వుంది. మామూలుగా నౌకాదళము ట్రెయినింగ్‌లో వున్నప్పుడు వారికి ఆయుధాలు చేతికి యివ్వరు. ఆయుధాగారములో పెడతారు

అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు బయటకుతీసి ఉపయోగిస్తారు. యివి ట్రెయినింగ్ అయ్యేవారికోసము పెట్టిన ఆయుధాలు. ఆ ఆయుధాగారాన్ని పగులగొట్టి ఆయుధాలను తీసుకోవడం జరిగింది. పత్రికలలో స్టెన్‌గన్స్ అనివచ్చింది. స్టెన్‌గన్స్ కానివ్వండి మెషిన్‌గన్స్ కానివ్వండి, ఆర్డినరీ రైఫిల్స్ కానివ్వండి, వాటిని తీసుకొని రావడం, వచ్చినప్పుడు అక్కడున్న వర్కర్స్, ఆయుధాలు వచ్చినవారితో ఢీకొనడం అంత మంచిది కాదని దూరముగా పోవడం, అతి కష్టము మీద వారిని వెనుక పంపించారు. పోలీసు బందోబస్తు వుండి. అప్పటికి ఆగ కుండాపోతే పోలీసు దూరంగా ఉన్నారు. వారి కాంపౌండుకి మధ్య కన్నాలు చేసి హిందూస్థాన్ షిప్‌యార్డు వారు వుండే ఇండ్లపై స్టెన్‌గన్స్‌తో దాడిచేయడం వల్ల ఒక విద్యార్థి చనిపోయాడని అంటున్నారు. పనికోసము వచ్చిన వర్కర్స్ చనిపోయారని అంటున్నారు కొంతమందికి గాయాలు తగినట్లు చెబుతున్నారు. ఇది జరిగింది, దానివల్ల యీ రోజుకు ఉద్రిక్తపరిస్థితి సాగుతున్నది. రాత్రి 12-20 p.m.
కూడా హాషింసాహేబు నాకుతెలియచేసినంతవరకు, పరిస్థితి అదుపులోకి వచ్చింది. వాతావరణం క్లిష్టంగానేవుంది. ఉద్రిక్తస్థితి వున్నా అదుపులో వుంది అన్నారు. కాని ఉద్రిక్తత వారు చెప్పినట్లుగా ఆశించినట్లుగా మనమందరము కోరుకున్నట్లుగా అదుపులో మాత్రం దురదృష్టవశాత్తు లేదు. వారే తెలియజేశారు—ఏ పరిస్థితులు ఎలా వస్తాయోనని నిన్న ఉదయంనుండి యీనాటివరకు కర్‌ఫ్యూ పొడిగించడం జరిగింది. ఇంకా ఉద్రిక్తపరిస్థితి వుంది. వారు చెప్పింది ఇద్దరు, నాకు తెలిసింది ముగ్గురు, యీ రోజు పత్రికలలో వచ్చింది నలుగురు అని జనతా ఎం.ఎల్.ఏ.లు ఎం.ఎల్.సి లు జగ్జీవనరామ్ గారికి యిచ్చిన టెలిగ్రాములో అయిదుగురు చని పోయారని 18 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయని తెలిపారు. పత్రికలలో వచ్చిన విషయాలు చెప్పాలి. కార్మికులు ఉద్రేకపడిన నౌకా సైనికులు దానిమీద ఘర్షణ పడినా ఆ సందర్భంగా నౌకా సైనికుల కుటుంబాలపైన దాడి చేసి స్త్రీలను కొట్టడం జరిగింది. దేశంలో నౌకా సైనికులు తమ కర్తవ్యాన్ని చేయాలని కోరుకునేవారు, వారు తప్పుచేసినా, ఆవేశములో ప్రజలు యిండ్ల మీద పడడం అర్థం చేసుకోవచ్చు కాని యిండ్లలో వున్న స్త్రీలను కొట్టడమనేది ఎవరుచేసినా సరైనది గాదు క్షంతవ్యం కాదు. అనే విషయాన్ని అన్ని పార్టీలు అంగీకరిస్తారు ఏమైనా యిలాంటి పరిస్థితులు వచ్చేదానికి నౌకా దళ సైన్యము ప్రధాన బాధ్యత అని చెప్పకతప్పదు. ఈ సమస్యను గురించి శాసనసభ వేదిక మీద హాషింసాహేబుగారు అరగంటకు గంటకు వార్తలు తెలియచేస్తున్నారు. అయినా యీ సమస్య అత్యవసర సమస్య అని హౌస్‌ను ఎడ్జర్న్ చేయాలని తీసు కున్నాం. మా ఉద్దేశం ఏమిటంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలచేత ఎన్నుకోబడిన శాసనసభ యీలాంటి ఘటన జరిగిందని ఆందోళనను అభ్యర్థాను వెల్లడి చేస్తుందని మిగిలిన అన్ని పనులు ఎడ్జర్న్ చేయవలసిన సమస్య అని. కొన్ని రూల్సు ప్రతి బంధకాలున్నవి. గాబట్టి ఎడ్జర్న్ గాకపోయినా కావలసిన టైము తీసుకొని విషయాలు చెబితే మంత్రిగారువున్న పరిస్థితి వివరిస్తామన్నారు. మన శాసనసభ మంత్రివర్గంతో సహా అన్ని పార్టీలతోసహా మన ప్రజలంతా యిలాంటి ఘటనలపైన విపరీతమైన ఆందోళన, ఆదుర్దాపడుతున్నారు. యికముందు యీలాంటి ఘట

నలు రావద్దు. రక్షణ దళాలు, సైనిక దళాలు డిసిప్లిన్ కలవారు. వారు ఏ పొరపాటుచేసినా దేశానికి చాలా ఉపద్రవం అవుతుంది. ఈ రోజు పత్రికలలో వచ్చింది. ఏమైనాసరే. సైనికులు యీ రకంగా చేసినప్పుడు ప్రజలు వూరుకోరు. ఎన్ని ప్రాణాలు పోయినా ఊరుకోక తిరుగుబాటు జరుగుతుందనే పత్రికలలో వచ్చింది. సైనికులు ఈ రకంగా చేసినప్పుడు ప్రజలు ఎంతకాలం ఓర్చుకుంటారు అని-వాంఛిసాహెబ్ కూడా నాకు టెలిఫోనులో చెప్పారనుకోండి—ఆత్మరక్షణకు చేశారన్నారు. మంత్రిగావుండి ఉన్న వాస్తవమును గుర్తించి చెప్పినందుకు హర్షిస్తున్నాను. ఈ సందర్భంలో ఒకటి చెప్పకతప్పదు. ఘటనకు తప్పు ఎవరిది అయినా సైన్యం కేంద్రప్రభుత్వ ఆధీనంలో వుంది. తర్ఫీదు పొందిన సైనికులు వారు కంట్రోలులో వున్నారు. సైనికులలో ఒకటి రెండు పొరపాట్లు జరుగుతా యని ప్రత్యేకమైన సైనిక పోలీసు, మిలటరీ పోలీసు వుంటుంది. ఆమిలటరీ పోలీసు, నేవల్ పోలీసులు బాధ్యులయినవారు ఆ రాత్రి ఘటన జరిగియుంటే తీసుకోవలసిన చర్యలు తీసుకోలేదని కనబడుతున్నది. మరునటి రోజు ఆయుధాలు తీసుకొని బయటకు రావడం ఏ రకంగా సాగనిచ్చారో అర్థం కావడం లేదు. బ్రతిమిలాడి వారిని వెనక్కు పంపించిన తరువాత కాంపౌండుకు రంధ్రం కొట్టుకొని షిప్ యార్డు కార్మికుల మీద దాడి చేయడం హాస్యాస్పదంగా వుంది. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక ఏర్పాట్లలో విఫలం అయిందని చెప్పేది కాదు. సైన్యమును అదుపులో పెట్టే శిక్షణ తీసుకున్న బాధ్యులు పూర్తిగా విఫలం చెందారని అనవలసి వస్తుంది. మరునటి రోజు సైనికులు వచ్చి సినిమా హాలును తగలపెట్టారు, ఫైరు బ్రిగేడ్స్ ఆపుచేయకుండా ఆపారు. ఇవి అన్ని జరుగుతూ వుంటే విజయనగరము నుండి సాయుధబలాలను తెప్పించారు. అది కూడ చాలదు. వారు వూహించి వుండవలసింది. ఆ పరిస్థితులలో గవర్నమెంటుకు 'అధికారం వుంది. ఆర్మీని ఎలర్ట్ చేసి తగిన రక్షణ యివ్వాలని. అలాంటి చర్య ఎందుకు తీసుకోలేదు? దేశ రక్షణ మంత్రిగారు జగజ్జీవనరాం గారు అక్కడకు సైన్యమును పంపించి అదుపులో పెడితే మరింత ప్రమాదం వస్తుందనుకున్నప్పుడు యీ ప్రభుత్వం మిలటరీని ఎలర్ట్ చేసినా లేక వారు యీ రకముగా చేస్తూ వుంటే వారికన్నా పై ఆఫీసర్లు చర్య తీసుకునేట్లు చేసినా పోయేది. కాని దురదృష్టకరమైనటువంటి పరిస్థితి, ఈనాడు పరిస్థితి ఏమిటో మనకు తెలియదు. అందుచేత ప్రభుత్వం యీ విషయము గురించి యింతవరకు జరిగిందే గాకుండా తగిన చర్య తీసుకోవాలని, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ పరిమితితో నాకు అర్థం అయినంతవరకు సైన్యం ఢిల్లీ ప్రభుత్వానికి సంబంధించింది గాబట్టి తగిన చర్యలు వారు తీసుకునేట్లు విశాఖపట్నంలో జరిగినటు వంటి సంఘటనలు దేశములో జరగకుండా తగిన బందోబస్తుకు శిక్షణ యిచ్చే విధంగా ప్రవర్తించాలని యీ శాసనసభ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి :— అధ్యక్షా, దీనిని నావికా దళం ప్రవర్తనకు సంబంధించిన అంశముగా తీసుకోవలసి వస్తుంది. ఒకప్పుడు గూా దేశ భద్రతను సంరక్షించుటకు అపూర్వమైనటువంటి పాత్రను వహించి ప్రజల ఆదరాభి

మానాలను పొందినటువంటి సైనిక దళం యీ రోజు ఏదో ఒకటి రెండు సంఘటనల నుండి పబ్లిక్ కంటెమ్ప్ట్‌కు రాకూడదని నేను అభిప్రాయ పడుతున్నాను. దుర దృష్టకరమైన సంఘటన అందులోను, విశాఖపట్నం నావల్ కేంద్రముగావుంది. భారతదేశములో ప్రధానమైనటువంటి కేంద్రం. పర్మనెంటుగా వుంటుంది అందు చేత వారికి సివిలియన్సుకు మధ్యన ఒక రకమైనటువంటి అవగాహన సుహృద్భా వము సత్సంబంధం వుండవలసి వుంటుంది. ఒకరోజుది కాదు. చిరకాలము వుండవలసిన సత్సంబంధమునకు దారి తీయవలసిన ఏర్పాటును మనము చూచుకో వాలి.

మొన్న జరిగినటువంటి సంఘటనలో అయిదుగురు చనిపోయారు. మూడు బస్సులు కాలిపోయినవి. 12 స్కూటర్సు మోటారు సైకిళ్లు దగ్ధం చేయబడినవి. సినిమా హాలు దగ్ధం చేయబడింది పూరి పాకలు కాలిపోయాయి. ఎంతో మంది. గాయపడ్డారు. సహజంగా ప్రజలు ఆదుర్దాతో వున్నారు ఆందోళనతో వున్నారు ఏదైనా తగిన చర్య తీసుకొని శాంతిభద్రతలు నెలకొల్పాలని వారె ఆకాంక్షిస్తున్నారు సుందరయ్యగారు చెప్పినట్లు యిది నావికా దళానికి సంబంధించిన అంశము గాబట్టి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది, తీసుకోవడం అవసరం, దానికి కావలసిన సహాయసహకారాలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మనము అందించాలి, దానికి సిద్ధముగా వుండాలి. ఇప్పటి సంఘటన చూస్తే ఒక దశలో లోపలకు వెళ్లి రైఫిల్సు పిస్టోల్లు తీసుకువచ్చి ప్రజలను కాల్చడానికి ముందుకు చొచ్చుకొని వచ్చినప్పుడు ఎదురుగా పోలీసులు, నావల్ పోలీసులు వున్నప్పటికి ఏమి చేయలేకపోయారు. అందుచేత యిటువంటి ఘటనలప్పుడు పోలీసులు ఏమి చేయాలి ? వారి కోడ్ ఆఫ్ కాండాక్టు ఏమిటి ? వారు ఎలా కండక్టు చేయాలి ? ఇవి అన్ని డిస్కస్ చేయవలసి వుంది. రాష్ట్ర ప్రభుత్వం యీ సంఘటనను అవకాశముగా తీసుకొని కేంద్ర ప్రభుత్వముతో వుత్తరోత్తర యిలాంటి పరిస్థితులు వస్తే ఏ రకంగా పని చేయాలి అనే దానిగురించి గైడ్‌లైన్సు ఆలోచన చేసుకొని వుంటే బాగుంటుంది, ప్రస్తుతానికి ఒక హై పవరు బాడీని ఏర్పాటు చేయవలసి వుంటుంది. ఎందుకంటే యిది నావికా దళానికి సంబంధించిది. రాష్ట్ర ప్రభుత్వము ఒక జ్యుడిషియల్ అధికారిని పెడితే సరిపోదు. వారికి వేరే జ్యుడిషియరీ వుంది. అందుకని అందరికి సంబంధించి ఒక హై పవరు బాడిని జ్యుడిషియల్ పర్సన్స్‌తో కూడిన (నేవి మరియు సివిల్) కమిటీని ఏర్పాటు చేసి దానిని విచారణ చేసి న్యాయం తెలుసు కోడానికి తగిన చర్య తీసుకోవాలి. అంతే కాకుండా ఫ్యాక్ట్ ఫైండింగ్, యిన్స్పెక్షన్ బాడి కావాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో రక్షణ శాఖ వుద్యోగులతో కూడిన ఉన్నత కమిటీని ఏర్పాటు చేసి జరిగిన సంఘటనలు, ఎందుకు జరిగాయి. ఎలా జరిగాయి. యిటుపైన జరిగితే ఏమి చేయాలి, యివి తెలుసుకోవలసిన వుంటుంది. పీస్ కమిటీ ఒకటి ఏర్పాటు చేయాలి. లేకపోతే కష్టం. మిలటరీవారు వారిష్టం వచ్చినట్లు చేస్తే తట్టుకోలేము అనే భయోత్పాదాక పరిస్థితులలో ప్రజలు వుండవద్దు. అటువంటివారికి విశ్వాసం కలిగాలి,

నమ్మకం కలగాలి. ఆ రకంగా చేయడానికి ఏదైనా ప్రయత్నం చేయవలసి వుంటుంది. పోతే నష్టపోయినవారికి కాంపెన్సేషను యివ్వాలి. ఇటువంటివి జరుగవనే నమ్మకం, నష్టపోయినవారికి కాంపెన్సేషను యిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సున్నితమైనటువంటి సమస్యను అందరికి సంతృప్తికరముగా వుండే పద్ధతిలో త్వరగా పరిష్కారం చేసి శాంతిభద్రతలు నెలకొల్పుతారని నమ్ముతున్నాను.

12-30 p.m. శ్రీ ఎమ్. వి. ఎస్. సుబ్బరాజు :— అధ్యక్షా, శాసనసభ సమావేశములు ప్రారంభించిన తరువాత విశాఖపట్నములో యిది రెండవ సంఘటన. నిన్నటి రోజు పత్రికలు చూచినప్పుడు షిఫ్‌యార్డు కార్మికులకు ట్రాన్స్‌పోర్టు కార్మికులకు మధ్యన ఘర్షణ ఏర్పడింది. దానితో నావికాధికారి ఒకరు చనిపోయారని వుంది. రాత్రి వార్తలు విన్నప్పుడు విశాఖపట్నము కొంత ప్రాంతములో 24 గంటలు కర్‌ఫ్యూ విధించిన దుస్థితి ఏర్పడింది. చాలా దురదృష్టం. అది విని చాల నిస్తు పోయాము. ఈ నాడు వుదయం పత్రికలలో చూస్తే నావికా సిబ్బంది సివిలియన్సు మధ్యన తీవ్రమైనటువంటి ఘర్షణక్రింద మారిందనే మాట విన్నప్పుడు చాలా బాధ అనిపించింది. ఇటువంటి సంఘర్షణ రాకూడదు. శ్రీ రామమూర్తి గారు చెప్పినట్లు నావికా సైనికులకు సివిలియన్సుకు మధ్యన యిటువంటి ఘర్షణ రావడం చాల దురదృష్టకరమైన విషయం. ఈ పరిణామాలకు దారి తీసినటువంటి కారణాలు ఏమిటో ఆలోచన చేయవలసిన అవసరముంది. మొన్న జరిగినటువంటి ఘర్షణ తరువాత దానిని అదుపులో పెట్టలేని పరిస్థితులు ఎందుకు వుత్పన్నం అయాయి. అనే విషయం ఆలోచన చేసుకోవలసిన అవసరం ఏర్పడింది ఇంతకు ముందు సుందరయ్యగారు చెప్పారు. ఈ నాడు పోలీసు సిబ్బంది అంతా యిక్కడ లేని పరిస్థితి ఏర్పడింది. నెల్లూరు జిల్లాలో మేడమ్ ఇందిరా గాంధీగారి కార్యక్రమములో నిమగ్నం అయ్యారు. సగము మంది మంత్రులు కూడ అక్కడనే కేంద్రీకరించి వున్నారు. నావికా దళానికి సివిలియన్సుకు మధ్య అభిప్రాయ భేదాల కారణంగా లా అండ్ అర్డరు సమస్య వచ్చి టెన్స్ సిట్యుయేషను ఏర్పడినప్పుడు దాని నివారణకు తరుణోపాయం ఆలోచించవలసిన సమయములో ఆలోచించే పెద్దలు అధికారులు యీ పరిస్థితులలో లేకపోవడం చాలా విచారకరమైనటువంటి విషయం. ఇప్పటికైనా శాంతియుత వాతావరణం నెలకొల్పవలసిన అవసరముంది. పీస్ కమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరముందనే శ్రీ రామమూర్తి గారి అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వము మన ముఖ్యమంత్రిగారు వెంటనే సంప్రదింపులు చేసి కేంద్రములో వుండే డిఫెన్సు మినిస్ట్రీ రాష్ట్ర ప్రభుత్వం కూడ యీ ఘర్షణనుండి నివారణోపాయము ఆలోచించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

కారణాలు ఏమైనా రాష్ట్రములో నెల రోజుల నుండి ఘర్షణలు ఏర్పడుతున్నాయి. ఏదోచోట ప్రతిరోజు ఎందుకు జరుగుతున్నాయనేది ఆలోచనచేయాలి. లా అండ్ ఆర్డరు మేంటేన్ చేయడములో రాష్ట్ర ప్రభుత్వం ఫేల్ అవుతున్నది. గిల్లితే ఘర్షనలు ఏర్పడుతున్నాయి. అంటె రాష్ట్ర ప్రభుత్వము ఫేల్ అవుతున్నది. ముందు ముందు ఘర్షణలు, రాకుండా, కమ్యూనల్ రయట్స్ తలెత్తకుండా

శ్రద్ధ తీసుకోవాలి. చిన్న ఘర్షణ వచ్చినా యాంటి సోషల్ ఎలిమెంట్స్ ప్రవేశిస్తాయి. వాటి యొక్క ప్రభావం పడకుండా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు — అధ్యక్షా, విశాఖపట్నములో ఏర్పడిన ఆదుర్దా పరిస్థితి నిజంగా మన దేశానికే చాల దురదృష్టకరమైన పరిస్థితి అని మనవి చేస్తున్నాను. మన దేశములో నావికా సైన్యం దేశ సంరక్షణ దేశ గౌరవాన్ని ప్రతిష్టను యినుమడింప జేసేటటువంటిది. ఏ విధంగాను మన దేశ అంతరంగిక సమస్యలను అంతర్జాతీయ కీర్తి ప్రతిష్టలను తగ్గింపు చేసే పరిస్థితులలోకి వారు పోరు అనే విశ్వాసములో వుండాలి. ఉన్నాము కూడ. ఈ సంఘటనను జనరలైజ్ చేయడానికి ఏదో విధంగా వుపయోగపడే విధంగా మనము అనుకోవడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. వివరాలను లోతుగా తెలుసుకోడానికి ప్రయత్నం చేసినప్పటికి పత్రికలలోని రెండు మూడు వ్యాఖ్యానాలు తప్ప యింకా వివరాలు అందలేదు. పత్రికలలో వచ్చిందని ఏదో పద్ధతిలో నావికా సైనికుల తొందరపాటు అనే అభిప్రాయం కలగడానికి ఆస్కారం వుంది. కాని బాధ్యతగల సభలో యిప్పుడు యిక్కడ ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా ఏదో ఒక తీర్మానం చేసినట్లుగా ఎవరికి అర్థం వచ్చే విధంగా వుండకూడదని నా అభిప్రాయము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉభయులు ఏదో ఒక స్థాయిలో వెంటనే అక్కడకు పోయి బాధ్యతగా పరిశీలించి సమస్యలు పరిష్కరించాలి. కారణాలు ఏమిటో తెలుసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం రక్షణ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం సమయాన్ని పోనీయకుండా అక్కడ దిగి వివరాలను వున్నత స్థాయిలో పరిశీలన చేసి భవిష్యత్తులో పరిస్థితి చెడిపోకుండా కట్టుదిట్టం చేయడం తప్ప అంతకంటె ఎక్కువ సమస్య గురించి యిక్కడ చర్చించడం గాని వివరించడం గాని సమయానుకూలం కాదని మనవి చేస్తున్నాను. వెంటనే అక్కడి ఉద్రిక్తతను సడలింపు చేయడానికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు సమైక్యతతో కృషి చేయడం తప్ప యింకొక మార్గం లేదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటరావు —ఇది చాలా దురదృష్టకరమైనటువంటిది, ఆందోళన కరమైనటువంటి విషయము. ఇప్పుడు శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనే మాట మనం అనుకోవడానికి వీలులేదు, ఈ విషయంలో గల నిజా నిజాలు హౌస్‌లో మనం చర్చించడం భావ్యం కాదేమో. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయిందని అనడానికి కూడా ఏమీ లేదు. మంత్రి గారికి నేను ఒక విషయం మనవి చేస్తాను. విశాఖపట్టణంలోని పరిస్థితుల గురించి ఆలోచించినప్పుడు ఇది కొంచెము భయం, ఆందోళనను కలుగ జేస్తున్నది. ఈ సంఘటన ఎక్కడైతే జరిగిందో ఆ దారిగుండా కనీసం 80 వేల మంది కార్మికులు ప్రయాణం చేయవలసిన అవసరం ఉంది. అందులో 20 వేల మందికి పైగా సైకిళ్ల మీద వెళ్లేటటువంటి దారి అది. నవసేనాబాగ్‌లో-ఎక్కడైతే కొంత మంది సంఘర్షణలో పాల్గొన్నారో అక్కడికే అది అంతం కాకూండా టౌనులోకి వచ్చి సినిమాహాల్స్ తగలబెట్టడం జరిగింది. వారు ఎంత సైలెంటుగా ఉంటారో 12-40 p.m.

నేను ఒక సారి చూసాను. ఏ చిన్న సంఘటన జరిగిన వారంతా కలసికట్టుగా రావడం ఇదివరకు ఉంది. అక్కడ నావీలో ఉన్నటువంటి పెద్ద పెద్ద అధికారులు ఉన్నారు. మన అధికారులు కలెక్టరుగారు ఉన్నారు, ఇక్కడి నుంచి పోలీసు డిపార్టుమెంటు నుంచి కాని ఇంకెవరైనా అధికారులు కాని వెళ్లి కేంద్ర ప్రభుత్వం నుంచి సలహాలు తీసుకొని అక్కడ శాంతి నెలకొల్పవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఒకరిమీద ఒకరికి సదభిప్రాయం కలిగేట్లు చర్యలు తీసుకోవాలి, ప్రతిరోజు కొన్ని వేలమంది మిలిటరీ అధికారులు కాని నావీవారు కాని పట్టణంలోకి రావడం, హోటల్సులోకి రావడం జరుగుతుంది. ఈ సంఘటన జరిగిన తరువాత ఏ కుర్రవాళ్లు అయినా నావీ క్యాప్ పెట్టుకొని బజారులోకి వస్తే సివిలియన్సునుంచి మళ్లీ ప్రమాదం ఉంది. అలాగే సివిలియన్సు ఆ రోడ్డునుంచి వెళ్లుతూ ఉంటే-వాళ్ల క్వార్టర్సు అక్కడే కాబట్టి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ రెండింటికి మించి అక్కడ ప్రమాదం కాపాడటానికి మన సివిలియన్సు తరపున మన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తగు చర్యలు వెంటనే తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. వారు డ్యూటీ చేసిన తరువాత వారి దగ్గర తుపాకులు ఉండడానికి వీలులేదు. అక్కడున్నటువంటి ఎమ్యునిషను షాపును లూటీచేసి బయలుదేరారు అంటే అది చాలా భయంకరమైన పరిస్థితి, ఒకరిని ఒకరు అవగాహన చేసుకోవాలి. అంతటితో దానికి ఒక ఫులుస్టాప్ పెట్టుకొని అక్కడ శాంతియుతంగా దైనందిన కార్యక్రమాలు సాగించుకోవడానికి రెండు డిపార్టుమెంటులూ కృషి చేయాలి. మీరు కేంద్ర ప్రభుత్వంతో వెంటనే మాట్లాడి, అవసరమైతే మన పెద్దలు కూర్చొని మాట్లాడి శాంతియుత వాతావరణాన్ని కలుగజేయాలని కోరుతున్నాను.

విశాఖపట్టణంలోనో. ఏ మారుమూలనో ఏ కాస్త సంఘటన జరిగినా ఇంత గలాభా జరగడానికి కారణం లేకపోలేదు. దానిని గురించి మంత్రివర్యులు జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—విశాఖపట్టణంలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైనది. పెద్దలు శ్రీ సుందరయ్యగారు వివరంగా చెప్పారు. ఈ సంఘర్షణ ఏదో మతపరమైనదిగా ప్రారంభం కాలేదు, ఇద్దరు ఆడ పిల్లలు బస్‌లో ప్రయాణంచేస్తూవస్తున్న సందర్భములో ఏర్పడినటువంటితగాదా చివరికి ఈరూపంలో పరిణమించడం చాలాదురదృష్టకరమైన విషయం మన పెద్దలు చెప్పినట్లుగా మన సైన్యానికి దేశంలో మంచి ప్రతిష్ట ఉంది. అటువంటిది ఈ రోజున కంచే చేను మేస్తే కాపు ఏమి చేస్తాడు అన్న పద్ధతిలో ఉంది. దేశాన్ని రక్షించవలసినటువంటి రక్షకులే భక్షకులు అయినప్పుడు పౌరులకు ఏ విధమైన రక్షణ ఉంటుందని మనం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఒక పార్టీ సమస్యగానో, రాష్ట్ర సమస్యగానో, కేంద్ర ప్రభుత్వ సమస్యగానో వేరుచేసి బాధ్యత మీది మీది అని నిందలు వేసుకొనడం కన్నా వెంటనే సరైనటువంటి చర్య తీసుకోవాలి. ప్రభుత్వానికి పరిస్థితులు అదుపులో ఉన్నట్లు మనకు వార్తలు వచ్చినప్పటికి ఇంకా

ఈ ఉద్రిక్త త ప్రజలలో ఉన్న ఆందోళన తగ్గలేదు, పెద్దలు చెప్పినట్లు ఏ క్షణంలో అయినా దురదృష్ట కరమైన సంఘటన జరగడానికి అవకాశం ఉంది కనుక దానిని అలక్ష్యం చేయకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏకమై దీనిని తక్షణ సమస్యగా భావించి అక్కడి సిట్యుయేషను అదుపు తప్పకుండా వెంటనే సరైనటువంటి చర్యలు తీసుకొన వలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. శ్రీ సుందరయ్య సూచించిన ప్రకారంగా అన్ని పార్టీలవారు దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని చెప్పిన దానితో మేము కూడా ఏకీభవిస్తున్నాము. వెంటనే ఈ సమస్యను పరిష్కారంచేయాలని, అక్కడ శాంతి భద్రతలు నెలకొల్పాలని మనవిచేస్తున్నాను. శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు సూచించిన ప్రకారంగా హై పవర్ కమిటినివేసి దానికి బాధ్యులైనటువంటివారిని కఠినంగా శిక్షించి భవిషత్తులో ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

The Home Minister (Shri M. M. Hashim) :—Sir, at about 9—00 p.m. on 26th August, two sailors of Indian Navy travelling by city bus in a drunken condition in Visakhapatnam, had an alternation with the civilian workers of the Hindustan Ship Yard and assaulted him. The other workers of Hindustan Ship Yard who came to know of this assaulted the two Navy personnel. Later, when the bus was on its return journey, the Naval personnel who gathered in numbers, took the bus conductor into Naval quarters and detaining him asked him to identify the two workers of Ship Yard who assaulted the Naval Personnel. The city workers, having come to know of the detention of the conductor, they congregated over the Mahalakshmi Theatre, they attempted to enter the Naval Quarters to rescue their colleague but were prevented by the State Police. The Navy personnel handed over the conductor to the Police. There was stone-pelting and attack by a group, mostly consisting of Ship Yard workers, bus-conductors and some members of general public at one end and the Navy personnel at the other other end, in which eight civilian workers, seven Navy personnel and four State Police personnel were injured. One city bus and navy truck were set on fire in the incidence. 12-50 p.m

The situation was brought under control after intervention of a senior Naval and Police Officer and also Local M.L.A.,

On the morning of 27th August, the dead body of Sri N. V. Butt, a small Officer of the Navy was found in a bush near the scene of previous night's incidence. The Armed Naval personnel came out of their quarters around the noon and set fire to Mahalakshmi Theatre, including about 15 stalls and huts and to city buses. Armed Navy men prevented the Police and fire fighting personnel from extinguishing the fire.

They were persuaded to return to their barracks in the afternoon only' by their Commandder. Around 3-00 p.m. a crowd started gathering around the area after witnessing the damge done to civilian properties by Naval personnel. They started pelting stones on Naval quarters and the Navy men retaliated, resulting in the death of Sri Kalidas, a Fitter of Hidusian Ship Yard. In the course of these clashes, Gurudwara, situated near the Naval quarters was at acted by a section of crowed. The Naval personnel opened fire, killing 19 years old boy. They further attacked Hindustan Ship Yard colony and set a house on fire. Knowing the situation. deteriorating, Local administration clamped curfew at 5-00 p.m., in the affected area and there have been no incidence after that.

The Police were handicapped in controlling the mob due to the different at itude taken by armed Naval personnel. The public are apprehensive by the armed naval personnel. A Joint Control Room has been set-up to enable the representative of the Police, Navy and local administration, to co-orainate operation to restore normalcy. Several Naval personnel in civilian colonies have been evacuated under protection to Naval headquarters. Civilan areas where large number of naval personnel are living are being patrolled by local police.' The situation is now under control. The D. I. G. of police, the Superintendent of Police, District, Revenue Officers were present at the spot reinforcing the armed police from Vizianagaram and Kakinada have been sent and the I. G. of Police has been asked to proceed to Visakhapatnam.

I am in constant touch with the Developments. The situation at about 11-45 is reported to be calm there. Sir, I am glad that Mr. Sundaraiah mentioned about the contact of the army now. The Chief Secretary and the Home Secretary have been in constant touch with the Defence Ministry, regarding this development and co-ordinated efforts are under constant way to restore the situation to normalcy. Out of the total 14 injured, 8 were treated as Out-patient and 6 as In-patient. All the 6 In-patients are reported out of danger, Out of this 6 also, one civilian was suspected to be having a bullet injury, though unconscious is out of danger.

I share the anxiety of the members and I appeal to all sections of the people to observe restraint and I am sure the Central Government would take necessary action to keep the Naval forces in control.

Sri Bhattam Sriramamurthy:—I am happy to hear from the Minister for Home, that there was reinforcement of police force with a view to control the situation and establish conditions of absolute Law

and Order. I congratulate him for that. I would like to ask you, how could you manage when the Police people were not in a position to make use of the force which was at their disposal. How does it ultimately help them in case there is voilent out-burst from the civilian side or naval workers. What action should they take in case there will still be violent tention of offence to do something or the other ?

Sri M. M. Hashim :—Sir, the Area Vice-Admiral has been informed by the Defence Ministry to keep the entire Naval Forces within the bounds and that they should not be allowed to go out of bounds.

(4) Law and Order situation in Sabzimandi and other areas of the old city.

Mr. Speaker :—Mr. Owaisi, request you also to be restraint since it is a very delicate matter concerning to community disturbances

شری سلطان صلاح الدین اویسی : اسپیکرصاحب اس سے قبل بھی اس مقام پر یعنی سبزی منڈی میں ایسا ہی واقعہ رونما ہوا تھا اس وقت وہاں امن قائم کرنے کے لئے چیف منسٹر اور دوسرے لوگ گئے تھے اور امن قائم ہوگیا تھا ۔ لیکن چند ہی دن بعد کل رات میں یہ واقعہ رونما ہوا اور دیکھتے ہی دیکھتے ایک بڑے حادثہ کی شکل اختیار کرگیا ۔ میں آپ سے دو تین چیزیں ہی کہنا چاہتا ہوں ۔ اس سے پہلے بھی وہاں پر جب فساد ہوا تھا تو سی آئی ڈی اور انٹلجنس نے ایک سیاسی آدمی کے تعلق سے کہا تھا کہ اصل فساد اس شخص نے کروایا ہے ۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ اسکے تعلق سے کیوں کوئی قدم نہیں اٹھایا گیا ۔ وہاں پر کانگریس کی آپس کی رقابت میں یہ لڑائی جھگڑے ہوتے رہتے ہیں ۔ اس سے پہلے انٹلجنس کی رپورٹ آئی تھی کہ وہاں کا جو سیاسی کرتا دھرتا ہے وہی اس طرح کے ہنگامے کرواتا ہے اگر اس رپورٹ کی بناء پر اس شخص کو گرفتار کیا جاتا اور اس پر سختی کی جاتی تو میں سمجھتا ہوں کہ یہ فساد نہ ہوتا ۔ کل رات میں نے ٹیلیفون پر ہاشم صاحب سے بات کی اور ان ہنگاموں کی طرف توجہ دلائیں ۔ واقعہ یہ ہے کہ کل صبح سے یہ اطلاعات مل رہی تھیں کہ وہاں پر کچھ لوگ فساد کی نیت سے گھوم پھر رہے ہیں ۔ مجھے یہ بھی معلوم ہے وہ شخص جسکا ذکر میں نے کیا ہو ایک گھنٹے تک راج ملاریڈی صاحب انسپکٹر سے تنہائی میں گفتگو کرتا رہا ۔ اس کے بعد سب سے پہلے پولیس کمشنر وہاں پہونچے اسکے بعد میں پہونچا ۔ میں نے دیکھا کہ پولیس کمشنر بے بس اور لاچار

نظر آرہے تھے - پولیس کمشنر کی بات کوئی بھی نہیں سن رہا تھا - جب پولیس کمشنر پولیس ناکہ پر گئے اور پوچھا کہ ابھی تک پولیس وہاں کیوں نہیں گئی تو وہاں کے پولیس والوں نے کوئی جواب نہیں دیا - واقعہ دراصل یہ ہے کہ یہ پورا گڑسبہ کا ایریا ہے ان لوگوں کو معلوم ہے کہ موجودہ پولیس کمشنر فرض شناس ہیں ان میں کمیونل فیلنگ نہیں ہے اس لئے ان کو بدنام کرنے کے لئے ان لوگوں نے یہ سازش کی اور فسادات مچائے گئے - جس وقت پولیس کمشنر وہاں آئے تو وہاں کے ناکہ پر پوچھا کہ پولیس کیوں موقع پر نہیں گئی اس وقت وہاں کے سب انسپکٹر نے اپنا منہہ دوسری طرف پھیرلیا - وہ پریشان حال نظر آرہے تھے - اس وقت میں راج ملا ریڈی صاحب اور پولیس کمشنر وہاں کھڑے تھے - راج ملا ریڈی صاحب کو مار لگا ہے کہہ کر پورے اسسٹنٹ کمشنرس انہیں دواخانہ لیکر چلے گئے - اور صرف پولیس کمشنر وہاں تنہا رہ گئے - اس وقت میں امان اللہ خان صاحب اور پریس کے کچھ لوگ بھی تھے - اس وقت پولیس کمشنر نے کہا کہ جب میں نے پوچھا کہ آپ کو مار لگا ہے تو انہوں نے کہا کہ مار نہیں لگا بلکہ یہاں کے حالات دیکھہ کر مجھے کمزوری محسوس ہو رہی ہے - اس سے معلوم ہوتا ہے کہ یہ ایک سوچی سمجھی سازش تھی دراصل ان کو بچانا چاہتے تھے - اس لئے وہ بیہوش ہو گئے اور انکو دواخانہ بھیجا گیا کچھ پولیس والے بھی مار کھائے لیکن عوام میں سے بھی (۲۰) آدمی مار کھائے لیکن ان کو دواخانہ کیوں نہیں بھیجا گیا - جس وقت میں اور پریس رپورٹر پولیس کے ناکہ میں ٹھیرے ہوئے تھے اس وقت دواخانہ سے ٹیلیفون آیا کہ زخمیوں کو دواخانے میں شریک کیا جائے یا نہیں - یہ کیسی سازش تھی - کیسا ھنگامہ تھا - اس کے پیچھے کون کون لوگ شریک ھیں - میں حکومت سے پوچھنا چاہتا ہوں کہ ان کے تعلق سے کیا ایکشن لیا گیا - گزشتہ (۵) برسوں سے اسٹیٹ میں نہ کوئی فرقہ ورانہ فسادات ہوئے اور نہ کوئی جھگڑے ہوئے لیکن حال ھی میں گزشتہ چند مہینوں سے اسٹیٹ میں کافی جھگڑے ہورہے ھیں - کہیں زنا بالجبر کا واقعہ پیش آتا ہے کہیں عنبر پیٹ میں عورت کی عصمت دری کا واقعہ پیش آتا ہے اور کبھی بودھن میں فسادات ہوتے ھیں - بودھن کے فسادات کا اندازہ آپ خود اسبات سے کرسکتے ھیں کہ ان فسادات کے سلسلہ میں خود کانگریس آئی کے ایک شری غلام صمدانی کے گھر کو لوٹ لیا گیا - آپ اندازہ کرسکتے ھیں کہ جو گورنمنٹ خود اپنی پارٹی کے یم یل اے کی حفاظت نہیں کرسکتی وہ ھماری حفاظت کیسے کرسکتی ہے جسوقت وہاں پر جلوس نکل رہا تھا تو جلوسیوں میں سے کسی کو گرفتار نہیں کیا گیا

یہ آخر کسطرح کے واقعات ہورہے ہیں سمجھہ میں نہیں آتا - دو برس کے بچے کو مارا جاتا ہے بوڑھی عورتوں کو مارا جاتا ہے - گھروں کو آگ لگادی جاتی ہے لیکن کوئی پوچھنے والا نہیں - الکشن کے وقت وعدے کئے جاتے ہیں کہ مائناریٹیز کو اتنے پرسنٹ سیٹس ملنا چاہئے - کیبنٹ میں اتنے پرسنٹ منسٹرس ہونا چاہئے - لیکن مسلمانوں پر مصیبت کے وقت نہ تو کوئی ہم یل اے آتے ہیں اور نہ کوئی منسٹر صاحب آتے - تو کیا یہ پرسنٹیج انکی بیروزگاری دور کرنے اور انکو روزگار سے لگانے کے لئے رکھا گیا - یہ سب باتیں ایک مکمل سازش کے تحت کی جارہی ہیں - آج (۳۵) برس سے فسادات کا سلسلہ چل رہا ہے جو رکنے ہی نہیں پاتا - کیا ہندوستان کمزور ہے - کیا یہاں کی فوج اور پولیس کمزور ہے - آپ (۲۴) گھنٹے میں گوآ فتح کر سکتے ہیں لیکن فسادات کو نہیں روک سکتے - صبح ہوتے ہوتے لاہور پہنچ جاتے ہیں لیکن یہاں کے فسادات نہیں روک سکتے - ڈھاکہ پر ایک ہی دن میں - قبضہ کر سکتے ہیں لیکن یہاں کے فسادات کو روک نہیں سکتے - ہر چیز کی برداشت کی بھی حد ہوتی ہے - آخر کب تک ہم لٹتے پٹتے رہیں - کب تک تباہ و برباد ہوتے رہیں - اب وقت آچکا ہے کہ ہم یو ین او کے انسانی حقوق کے کمیشن سے رجوع ہوں - اور انہیں یہ بتلائیں کہ یہاں پر انسانیت کے نام سے کیا کھیل کھیلا جارہا ہے اگر ہریجنوں کو کچھہ ہوتا ہے تو آپ کے دل کو دکھ پہنچتا ہے لیکن مسلمانوں کو کچھہ ہوتا تو اسکے لئے کچھہ نہیں کیا جاتا - مسلمانوں پر اس وقت ظلم و ستم ہورہا ہے لیکن آپ خاموش تماشائی بنے بیٹھے ہیں - میں چاہونگا کہ ان واقعات کا سختی سے تدارک کیاجائے چار مہنے پہلے سبزی منڈی میں فسادات ہوئے اور پھر چار مہنوں کے بعد اسی مقام پر یہ واقعات ہورہے ہیں - خود ایران میں وہ لوگ موجود ہیں جنھوں نے یہ واقعات کروائے ان کے چہرے خوشی سے تمتما رہے ہیں - میں چاہونگا کہ ان واقعات کے پیچھے کس شخص کا ہاتھہ کارفرما ہے -

(interruptions)

Mr. Speaker:—You should resume your seat. I am not going to allow.........I am now calling Mr. Janardhan Reddy to speak.... Mr. Amanullah this is not the way Please resume your seat.

شری سلطان صلاح الدین اویسی - جناب اسپیکر صاحب میری پارٹی کے ممبروں کو بھی جناردھن ریڈی صاحب کی تقریر کے بعد بات کرنے کا موقع دیجئے -

(At this stage several members were found to be on their legs)

1-10 p. m. Mr.Speaker:—you must resume your seats I appeal to the house.

شری جناردھن ریڈی: ادھیکشہ مہودے - ایک سیاسی مسئلہ بنا کر ان واقعات کو ایوان میں پیش کیا گیا ہے - میں یہ کہنا چاہتا ہوں کہ وہاں پر جو واقعات ہورہے ہیں ان پر پولیس کمشنر صاحب کا کنٹرول نہیں یہ بات غلط ہے اسکو غلط طریقہ سے ہاوز میں پیش کیا جارہا ہے یہ واقعات کچھ لوگوں کی سازش سے ہوئے ہیں یہ بات غلط ہے وہاں ہندوؤں کا بھی کافی نقصان ہوا ہے - وہاں جو گھٹنا ہوئی ہے اسکو روکنے کے لئے جنتا لیڈرس بھی وہاں پر آئے - دوسرے بہت سے لوگ بھی وہاں پر آے - لیکن ہمارے دوست نے اسکو ایک فرقہ وارانہ رنگ دیکر اس ہاوز کو غلط فہمی میں مبتلا کرنے کی کوشش کررہے ہیں - اس کے متعلق سخت سے سخت کارروائی کرنا چاہئے - جو لوگ بھی اس کے ذمہ دار ہیں ان کو ارسٹ کرنا چاہئے - اور سزا دینا چاہئے - خواہ ہندو ہوں یا مسلمان سب کی رکھشا کرنا چاہئے اور سب کے ساتھ انصاف کرنا چاہئے - لاہور پر پہنچ جاتے ہیں اور ڈھاکہ پہنچ جاتے ہیں ایسی باتیں نہیں کرنی چاہئے - ہم ہندستانی ہیں یہ ہمارا اسٹیٹ ہے اس لئے میں ہمارے دوست شری اویسی صاحب سے اپیل کرونگا...

(Interruptions)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అధ్యక్ష మహాశయా, ఈ విషయం చాలా సెన్సిటివ్ విషయమని తమకు తెలుసు. ఇందులో హిందూ, ముస్లిం అని ఎందుకు తెచ్చారో తెలియదు. ఈ విషయం తెలియగానే ప్రతిపక్షానికి చెందిన నాయకులు ఖాట్టం శ్రీరామమూర్తిగారు, రాజేశ్వరరావుగారు, మేమంతా కలిసి అవాడలు తిరిగిరావడం జరిగింది. ఇక్కడ హౌసులో ఎట్లా ఉందో అక్కడ కూడా కొంత ఇమోషనల్ టెన్షన్ ఉంది. ఏ మంచి హిందువుగాని, ఏ మంచి ముస్లింగాని ఇట్లా ఆలోచించడు. ఇది గుండాయిజమ్, అప్ సోషల్ ఎలిమెంట్సు చేస్తున్న దురదృష్టకరమైన సంఘటనే గానీ ఈ విషయంలో మనం అదుపులో పెట్టగలమనే నమ్మకం నాకు ఇప్పటికి ఉంది. నిన్న జరిగిన సంఘటన 9 గంటలకు జరిగింది. వర్షాకాలం అవటం మూలంగా చినుకులు పడుతున్నాయి. ఆ కాలనీలో లైట్సు ఫైలు అవడం జరిగింది. ఆ సంఘటన జరగగానే పోలీసువారు ఎలర్టుగా పోయి చేసినట్లు కనపడలేదు. నేను పోయి చూస్తే 10, 15, ఇళ్ళు కాలిపోయాయి కొన్ని దుకాణాలు కూడా లూటీ జరిగాయి. హైదరాబాదు సిటీ మధ్యలో ఈ సంఘటనలు జరిగాయంటే ఎక్కడో జరిగిన వాటికి పోల్చడం అంటే మంచిది కాదు పోలీసు ఫైలు అయిందని హోమ్ మంత్రిగారికి మనవిచేస్తున్నాను. దానిని దాచే అవసరం లేదు. ఓవైసీ గారి ప్రకారం 5 సంవత్సరముల నుంచి ఇక్కడ

కమ్యూనల్ గొడవలు జరగలేదు. ఈ సంవత్సరం జరుగుతున్నాయంటే మనం ఎలర్టుగా లేకుండబట్టే జరుగుతున్నాయని నా విశ్వాసం. ఇన్సిడెంట్ జరగగానే 10, 11 గంటలదాకా అక్కడికి పోలీసులు పోకపోవడం దురదృష్టకరము. వెళ్లిన వాళ్ళు కూడా నిర్లక్ష్యంగా కూర్చుండడం మంచి పనికాదు. ఒవైసీగారు చెప్పినట్లు ఆవేశాలు రాకూడదు ఇది కమ్యూనల్ టెన్షన్ అయినా గాని వారు ఆ బజారులో, వీరు ఈ బజారులో వేల సంవత్సరాలు గడిపాము. హరిజనుల టెన్షన్ అని నాన్ హరిజనుల టెన్షన్ అని వస్తుంటే ఎట్లా ? మనం ఈ దేశాన్ని విడిచిపెట్టి పోయేది లేదు. అన్ని కులాలు ఉండవలసిందే అందరూ కలిసిమెలిసి ఉండవలసిందే. గతసంవత్సరం గలాటాలు జరిగినపుడు కూడా ప్రభాకర రెడ్డిగారు ఆ సిట్యుయేషనులో జొరబడి టెన్షన్ తక్కువ చేయించి, అన్ని కమ్యునిటీస్ పెద్దలను కలిసి, అక్కడ ఎవరికైతే నష్టం కలిగిందో వారికి 50, 60 వేలు కంపెన్సేషన్ కూడా ఇప్పించడం జరిగింది అప్పటికి పీస్‌ఫుల్‌గా వుండడం జరిగింది. మనము ఇప్పుడు కూడా ప్రయత్నము చేస్తే శాంతియుత పరిస్థితిని తేగలుగుతాము. కాని ఇప్పటికి ఎవరు ప్రయత్నము చేయనందుకు మాకు విచారంగా ఉందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు అక్కడికి మాతో వచ్చిన నాయకులు కూడా అక్కడి పరిస్థితులు చూసి దిగ్భ్రాంతులయ్యారు. ఈ పరిస్థితి మంచిదికాదు. ఇప్పటికయినా అన్ని పార్టీల వారు, నాయకులు, అన్ని కులాల వారు కలిసి ప్రభుత్వముతో సహకరించి ఈ హైదరాబాదు పట్టణములో శాంతియుత పరిస్థితులు తీసుకురావాలి. ఇది చాలా విచారకరమైన పరిస్థితిగా మారిపోతున్నది. ఈ వేళ రాత్రికి పరిస్థితులు మారబోతున్నవన్న వదంతులు అక్కడ ఉన్నాయి. అందుకని హోమ్ మినిస్టరుగారు, వారి మంత్రివర్గం, ముఖ్యమంత్రిగారు యిక్కడ లేరనుకోండి, వారు చాలా ముఖ్యమైనటువంటి పని మీద పోయారు, మనకు అవసరం లేదు—అందరూ కలసి ఇప్పటికయినా టైము వేస్టు చేయకుండా పరిస్థితిని అదుపులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు మీరు హవుసులో చూశారు. ఎంత ఉద్రిక్తముతో మాట్లాడుతున్నారో చూశారు. ఆ ఎమ్.ఎల్.ఏ. గారిని కూర్చోబెట్టి యీ వేళే, ఈ గంటలోనే పరిష్కారం ఏర్పరచాలి. అక్కడి ఆడవారు ఆస్తులు అన్నీ పోగొట్టుకొని ఏడుస్తూ వుంటే అది చూస్తే హృదయవిదారకంగా ఉన్నది. వారికి కాంపెన్సేషన్ వెంటనే యిచ్చి అక్కడి ఉద్రిక్త పరిస్థితిని వెంటనే అదుపులో పెట్టడానికి హోమ్‌గారు వెంటనే చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ, ఒవైసీ గారికి నా మనవి ఏమిటంటే. మీ ఇద్దరు కోరితే میں اویسی صاحب سے درخواست کرونگا کہ آپ اور سٹی کے دوسرے ایم ایل ایز آپس میں بیٹھکر شہر میں شانتی قائم کرنے کی کوشش کریں -

شری سلطان صلاح الدین اویسی : میں آپ کی تجویز کی تائید کرتا ہوں -

శ్రీ ఖాట్గం శ్రీరామమూర్తి :— అధ్యక్షా, ఇప్పుడు జనార్ధనరెడ్డిగారితో పాటు నేను, రాజేశ్వరరావుగారు కూడా ఆ ప్రాంతాలకు వెళ్ళి చూసి వచ్చాము. ఇది ఉద్రేకపడి లేక ఉద్రేకము పెంచే సమస్యకాదు. ఇది ఒక రాజకీయ పార్టీ సమస్య కాదు. లేక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని చేయవలసిన కార్యక్రమం కాదు. దురదృష్టవశాత్తు కులాలు, మతాలు మధ్య తేడాలు వచ్చి, ఉద్రేకాలను పెంచే పరిస్థితి వుంటే దానిని అదుపులో పెట్టాలి, దానిని తగ్గించాలి, తొలగించాలి. అందుకోసం బాధ్యత కలిగిన శాసనసభ్యులైన మనము కొంత హుందాతో, చాలా నిగ్రహంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగించవలసి ఉంటుంది. దుస్సంఘటనలు జరిగాయి, దుర్ఘటనలు జరిగాయి. అనేకమంది ఇళ్ళు దోపిడీ జరిగాయి, ఎంతో మంది నష్టపడ్డారు. ఇంత నష్టము కలిగిన తరువాత మరల తిరిగి ఇటువంటివి జరుగుతాయో ఏమో, ఏమవుతుందో. రాత్రికి ఏమవుతుందో, రేపటికి ఏమవుతుందో ఏమి ప్రమాదము వస్తుందో అనే భయముతోటి జనము ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని కూర్చుంటూ ఉంటే యిది బాగుండదు, ఇది మంచిదికాదు. ఇది ప్రభుత్వం తాలూకు లోపము. ప్రభుత్వం యొక్క ఫెయిల్యూర్. ఎన్ని అయినా చెప్పవచ్చు. అది చాలవరకు నిజము. కాని అది కాదు నా ఉద్దేశము. రేపు దీనిని శక్తివంతముగా పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు మనము సంపూర్ణముగా ప్రభుత్వానికి చేయూత యివ్వాలి. మనము సహకరించాలి. లేకపోతే ఈ పరిస్థితి అదుపు తప్పితే మాత్రము మంచిదికాదు. అన్ని కమ్యూనిటీస్ కో ఎగ్జిస్టు కావాలి. అన్ని మతాల వారు సహజీవనము చేయాలి, ఒకచోట ఉండాలి. అందరిదీ ఈ దేశము. పై దేశము నుంచి వచ్చిన వారము కాదు. అది దృష్టిలో పెట్టుకొని పని చేయాలని నేను వారితో మనవిచేస్తున్నాను. నేను వెళ్ళి చూశాను. అక్కడ ఆస్తులు పోయాయి. కొంత లూటీ జరిగింది. కొంత మంది ప్రాణాలకు ప్రమాదము కలిగేటటువంటి దెబ్బలు తగిలాయి. ఇది ఏ రూపములోను మంచిదికాదని మనవిచేస్తున్నాను. ప్రజలకు సంబంధించినంత వరకు మనుష్యులుగా ఉన్న ప్రతీ ఒక్కరూ ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఏదో ఒక సమావేశములో. జనార్ధన రెడ్డిగారు చాలా చక్కని సూచన చేశారు. వారికి అభ్యంతరము లేకపోతే మేము అందరము మీ చాంబర్సులో కూర్చుంటాము, అన్ని పార్టీలు కలవాలి. ఎందుకు యిది జరగాలి, ఇది జరగడానికి వీలులేదు. ప్రభుత్వానికి, పార్టీలకు రాజకీయాలకు సంబంధించిన సమస్య యిది. ఈ రకమైన సౌభ్రాతృత్వము చెడిపోయిన తరువాత, విషబీజాలు నాటుకున్న తరువాత యిది ఎవరికీ లాభములేదు. అందుచేత యిది పోవాలని ఒక శపథము తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు ఎవరయినా మాట్లాడితే మాట్లాడిన ప్రకారం, ఇటుపైన యిటువంటివి జరక్కుండా యథాశక్తితో, ఉడుతాభక్తితో ప్రయత్నము చేస్తామని శపథము తీసుకుంటామని ఇక్కడ మాటచెప్పి తరువాత ఉపన్యాసము యిస్తే సరికాని వారి పొరపాటని వీరు, వీరి పొరపాటని వారు చెపుతూంటే ఏమిటి లాభము ? కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది, కోతి పుండు బ్రహ్మ రాకసి అని ఒక సామెత ఉంది, అది అవకూడదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు:—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా చాల దురదృష్టకరమైన సంఘటన మూడు నాలుగు నెలల తరువాత ఈనాడు సబ్జిమండిలో జరిగింది. అయితే నాలుగు మాసాల క్రింద జరిగిన దాని లోతుపాతులు తెలియలేదు. కాని ఇప్పుడు జరిగిన సంఘటన చూస్తే ఈ మతకలహాల పేరిట జరిగే తతంగము ఏమిటి, దీని వెనుక ఉన్నటువంటి అదృశ్య హస్తం ఎవరు అన్నది ఈవేళ స్పష్టముగా కనపడుతోందని నాకు తెలిసిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అక్కడ ఇళ్ళు కాల్చేశారు. హిందువులవనీ, ముస్లిములవని తేడా లేదు. మంగళసూత్రాలు తెంపబడిన స్త్రీలు ఏడుస్తూ చెప్పారు. బోళ్ళు, వంట సరుకులు, వంట సామానులు యెత్తుకుపోతూ వుంటే ఘోరున ఏడుస్తూ వాటిని చూసిన పసిపిల్లలు సాక్ష్యము చెపుతున్నారు. జరిగినది ఏమిటి? హిందువుల ఇళ్ళలో దొంగతనము, లూటీలు, దుర్మార్గము చేసినటువంటి కొంతమంది ముస్లిం గూండాలు, ముస్లిముల ఇళ్ళలో కూడా దోపిడీలు, దుర్మార్గము చేసినటువంటి హిందూ గూండాలు ఉభయులూ స్నేహితులే. ఉభయులూ కలిసి త్రాగుతారు. కలిసి తింటారు. ఉభయులూ ఎన్నికల కార్యక్రమాలలో పాల్గొంటారు ఒక నాయకుని దగ్గర డబ్బులు తీసుకుంటారు, లేక ఒక పార్టీ వారి దగ్గరే డబ్బు తీసుకుంటారు, లేక రెండు పార్టీల వారి దగ్గరా డబ్బు తీసుకొని పంచుకుంటారు అనే విషయం ఈనాడు స్పష్టముగా కనపడుతోంది. ఇది దురదృష్టకరమైన పరిస్థితి. అసలు ఏమి జరిగింది? ఒక కిళ్ళీ షాపు దగ్గరకు వెళ్ళి ఒక ముస్లిం కుర్రవాడు పిప్పర మెంట్లు ఇమ్మని అడిగితే, అక్కడకు వచ్చిన ఇద్దరు హిందూ కుర్రవాళ్ళు మాట్లాడుతూ ఇక్కడ పిప్పర మెంట్లు లేవు అంటే, ఇక్కడ కిళ్ళీ దొరుకుతుందని షాపు ఓనర్ అంటె, ఎలా దొరకదని ఈయన అంటె, ఎలా ఏమిటని వారు అంటె ఘర్షణ జరిగి కుర్రవాళ్ళ మధ్య జరిగిన చిన్న ఆల్టర్‌కేషను పోలీస్ స్టేషనులో రిపోర్టు చేసుకోవడం, కొట్టుకోవడం, తరువాత వీధులలోకి వెళ్ళి మైకుల ద్వారా ప్రచారం చేసుకొని, సమాయత్తం చేసుకొని, ఒక పెద్ద గలాభా, ఒక స్కేర్ సృష్టించుకొని ఉభయుల పైన కక్షలు సాధించుకోడానికి దొంగతనాలు, లూటీలు మొదలైన దుర్మార్గము జరిగింది. ఇ తకంటె ఎక్కువ లోతున నేను ఇక్కడ చెప్పడం సాధ్యం కాదు, అవసరం కూడా లేదు. స్పష్టముగా స్వార్థపరులు, దుర్మార్గులు రౌడీ ఎలిమెంట్సు స్వైరవిహారము చేసి రాత్రి అక్కడ 60, 70 ఇళ్ళ పైన దాడి చేశారు. కొంతమంది ఇళ్ళు ధ్వంసము చేశారు, కొంత మంది ఆస్తి నాశనం చేసారు. దొంగతనాలు, దోపిడీలు చేసారు. ఈ దుర్మార్గాలు చేసిన వారందరూ ఆ వీధిలో పేరు మోసిన గూండాలు. దయచేసి రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులు, అక్కడి ప్రాంతాలలో ఉన్నవారందరూ కూడా ఆ దుర్మార్గాలకు ప్రోత్సాహం ఇవ్వకుండా, వారిని దగ్గరకు రానివ్వకుండా ఉన్నట్లయితే— వారు ముస్లిమ్ నాయకులైనా, హిందూ నాయకులైనా అటువంటి వాటికి తావు ఇవ్వకుండా చేయాలే తప్ప దానిని రాజకీయాలకు ఉపయోగించి 1.20 p. m

మిత్రరాజ్యసమితి పేరుతీసుకొని అంతర్జాతీయసమస్యలు లేవనెత్తేవారు ఏ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నా అది చులకనగా ఉపయోగపడితే ప్రజలు అంత పిచ్చివారు కాదు. ఏ పార్టీవారయినా, ఏ నాయకులకైనా అలాంటి పద్ధతులు రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవడం వెంటనే వదులుకొని, వాస్తవంగా అక్కడి ప్రజలకు సహాయంచేసి పోలీసు బందోబస్తును ఇనుమడింపచేయాలి. మేము అక్కడికివెళ్లి చూశాము. కొన్నివందలమంది బయభ్రాంతులై ఉన్నారు. 10, 20 మంది పోలీసులు కూడా అక్కడ లేరు. ఎందుకు లేరో అన్నది మంత్రిగారికి తెలియాలి కనీసం నాలుగైదు వేనులు అక్కడ అన్ని వీధులలోను, మూలల్లోనూ ఉంచి పోలీసులు ఆయుధాలు పట్టుకొని తిరుగుతూ ఉంటే అక్కడ ఉండే గుండాలకు కొంచెము భయం ఉంటుంది అక్కడ సాయంకాలంవరకు మళ్ళీ ఏమవుతుందో, రాత్రి మేము పడుకోలేమని స్త్రీలు ముఖ్యంగా భయపడుతున్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం తన ఫోర్సును అక్కడ ప్రవేశింపజేసి అవసరమైన చర్యలు తీసుకోకపోతే ఇది ముందుకు సాగుతుంది. గుండాలు ఎవరయినా వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప దీనికి పరిష్కారం లేదని మాత్రం మనవిచేస్తున్నాను.

శ్రీ యమ్. ఓంకార్ :—అధ్యక్షా, మీరు ప్రారంభంలోనే ఈ సభకు విజ్ఞప్తి చేశారు. పరిస్థితి చాలా సున్నితంగా ఉంది కనుక ఉద్రేకాలు అటువంటివి లేకుండా ఉండే విధంగా సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించబడి ప్రశాంతత కలిగించే విధంగా మన ప్రసంగాలు ఉండాలని మీరు మొదటే సభకు విజ్ఞప్తి చేశారు. అది చాలా చక్కటి విజ్ఞప్తి. దాని ప్రకారంగా అందరూ మెలగవలసిన అవసరం ఉంది. ఈ సబ్జిమండి ఏరియాను టప్పాచెబూతరా ఏరియా అని కూడా అంటారు. అక్కడ జరిగినటువంటి సంఘటన గురించి ఇంతవరకు గౌరవసభ్యులు చెప్పారు. ఇప్పుడు నేను మూడు నాలుగు ప్రధాన విషయాలు సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. అందులో మొదటిది 1978, మార్చి, ఏప్రెల్ నెలల్లో హైదరాబాదులో పౌరులపైన కొంతమంది పోలీసులు సాగించినటువంటిది. ఆ తరువాత మొత్తం పోలీసు డిపార్టుమెంటు సాగించినటువంటి అక్రమానికి, అఘాయిత్యానికి వ్యతిరేకంగా హిందువులు, ముస్లిములు ఐక్యంగా నిలబడి వీరోచితమైన ప్రతిఘటన చేసి హైదరాబాదు చరిత్రలోని హిందూ ముస్లిముల ఐక్యతకు చాలా బలమైన సాక్ష్యాధారాలు ఆచరణలో ఋజువు చేశారు, ఆరోజులలోనే మాకు తగినంత సమాచారం ఉన్నది, ముఖ్యమంత్రిగారి దగ్గర ప్రతిపక్ష నాయకులు అందరు కలిసి ఆనాడు ఉన్న పరిస్థితిని చక్కపరచడంకోసం చేస్తున్నటువంటి ప్రయత్నాలలో చాల స్పష్టంగా చెప్పాము. హిందూ ముస్లిమ్ కొట్లాటగా మార్చడంకోసం పోలీసులలోనే ఒక వర్గం ప్రయత్నం చేస్తున్నది. నక్సలైట్స్ అనుకొనే వాళ్ళను మరొక పోలీసువర్గం ప్రోత్సహిస్తున్నారు. ఆరకంగా సమస్యను తప్పుదారిని పెట్టడానికి చేస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే పోలీసు డిపార్టుమెంటులో ముఖ్యంగా సి.ఐ.డి. శాఖలో ఏది కావాలంటే ఎక్కడ దేనిని ఎటు మార్చుకోవాలంటే అటు ఆరకంగా

మార్చుకోనేటటువంటి కుట్రలతో కుహకాలతో కూడినవంటి ఏర్పాట్లువున్నాయి. ఏదైనా తగాదా వచ్చినది అంటే దానిని చల్లార్చి శాంత పరచేటటువంటి స్థితి కాకుండా ఈ విధంగా చాలనష్టం అనే విషయం అనికూడ స్పష్టం చేశాము. హైదరాబాద్ సిటిలో ఎక్కడచూసినా మిలిటరి వున్నది. ఇంత దూరం పోయేదాకా ఎందుకు వచ్చినది? తప్పు ఎవరిది అనే విషయ వేరు, ఖచ్చితంగా ఒక్క విషయం చెప్పవచ్చు. ఇరు వర్గాలలో ఉన్నటువంటి సంఘ వ్యతిరేక శక్తులతోనే దుర్మార్గులతోనే ఆరంభం అవుతుంది. కాని యింత పెచ్చుపెరిగేదాకా ఎందుకు ఉండాలి? వ్యక్తులను బాధ్యులుగా చేయడం కాదు. ప్రభుత్వ వైఫల్యం చాల పెద్దగా ఉన్నది. ఏప్రిల్ నెలలో ఇదే సబ్జిమండిలో కొన్ని ఘటనలు జరిగినాయి ఆ ఘటనలు జరిగినప్పుడుకూడ కొన్ని ఆరోపణలు వచ్చినాయి. సమాచారం అంతా ఉన్నప్పటికినీ ప్రభుత్వం దీనిని చక్కపరుస్తుందని ఆశించాము నల్లకుంట ఘటనమీద వచ్చిన ఐక్యతా వెల్లువను దెబ్బ తీయడంకోసం చేసిన ప్రయత్నాలుగా జరిగినాయి. తెలిసిఉండి ఇంతవరకు ప్రభుత్వ పక్షంలో, ముఖ్యంగా హోం డిపార్టుమెంటులో స్పెషల్ బ్రాంచ్ వారు అసలు నేరస్థులు ఎవరోచెప్పి శిక్షవేయకపోగా వారికి తగినంత ప్రోత్సాహం యిచ్చారు. దాని దుష్ఫలితమేఇది. అక్కడ పోలీసు బందోబస్తు సరిగాలేదు అంటే ఈరోజు పోలీసు కమీషనర్ ఒక్కరేపోయి నిలబడవలసిన దుస్థితి ఏర్పడింది అంటే పోలీసు ఆఫీసర్లు ఏవిధమైన అభిప్రాయాలు గలిగిఉంటున్నారో, ఏరకంగా ఉంటున్నారో తెలుస్తున్నది. ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు తక్షణమే ప్రభుత్వం కదిలి ముఖ్యంగా మంత్రి చర్య తీసుకోకపోతే చాలదూరం పోతుంది. అనారోగ్యకరమైన సంఘటన, ప్రతి పక్షాలలో ఉన్నటువంటి వాళ్లు ఏ పార్టీగాని ఏ మతంగాని మామీద ఎంత బాధ్యత ఉంటుందో అంతకన్న అనేక రెట్లు పాలకపక్షంవారిమీద బాధ్యత ఉంటుందనేది మరచిపో కూడదు. అధికారం ప్రభుత్వాని చేతిలో వున్నది. బలం మీ చేతిలో వున్నది. మెజారిటీ జనం మీ చేతిలో వున్నది. మా అందరి సహకారం తీసుకోడానికి చొరవ చూపవలసిన నైతిక రాజకీయబాధ్యత మీమీద ఉంటుంది. ఆ రకంగా ఉండవలసిన పరిస్థితులలో ఈ విధంగా సహనాన్ని కోలుపోయి ఉద్రేకాలు రెచ్చగొట్టుకోవడం మంచిదికాదు. ఇది ఒక రాజకీయపోరాటం కాదు. ప్రజా ఉద్యమం కాదు. 1-30p.m.
పౌరులయొక్క ధన మాన ప్రాణాలకు హాని కలిగింది. ఒకచోట ఒక వర్గం దెబ్బ తినవచ్చు. యింకోచోట యింకొకవర్గం దెబ్బ తినవచ్చు. ఎవరు దెబ్బతిన్నా మన వ్రేళ్లు మన కాళ్లు నాశనం కావడంతప్ప వేరే ఏమీ లేదు. మొదలే అధ్యక్షుల వారు విజ్ఞప్తి చేసినట్లుగా యిప్పటికి సభ్యులం అంతా హుందాతనంగా ఓపికగా ఉండడంతోపాటు ఏ రకమైన ఉద్రేకాలు లేకుండా అన్ని పక్షాలవారు ఉన్నారు. ముఖ్యంగా అక్కడకు పలుకుబడి గలిగినటువంటి అన్ని రాజకీయ పక్షాలవారు, అన్ని మతాలవారు వెనువెంటనే వెళ్లాలి. పోలీసు చాల పెద్దఎత్తున బందోబస్తు చేయాలి. బందోబస్తు ఒక్క సబ్జిమండిలో అనుకుంటే తప్పు. అక్కడా చేయాలి. దానితోపాటు, పోలీసులకు తెలుసు, యెక్కడెక్కడ యిటువంటివి రేగడానికి అవ

కాశం ఉంటుందో, వల్‌నరబుల్ పాయింట్సు ఏమిటో తెలుసు. అక్కడ కూడ ప్రివెంట్ చేయడానికి ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బందోబస్తు చేయాలి. పెట్రోలింగ్ ఏర్పాట్లు కూడ నగరంలో ఉండాలి. ఉన్నాయి. ఈ స్పెషల్ యాక్షన్స్‌కు నిజాయితీకలిగిన ఆఫీసర్సును బాధ్యులుగా చేయాలితప్ప రొటీనులు జరుగుతుంది అనుకుంటే తప్పు. రొటీన్ కోర్సుతో ఉన్నవారు చేసే పాపపు పనులు, దుర్మార్గపుపనులతో, వారి నిర్లక్ష్యంమూలంగా ఈసమస్య యింకదూరం వస్తున్నది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లుద్వారా శాంతిభద్రతలను కాపాడవలసిన అవసరం ఉంటుంది. నష్టపడిన కుటుంబాలకు చేయవలసిన సహాయం అంతా తప్పనిసరిగా చేయాలి. ఫర్‌దర్‌గా ఒక్క సంఘటనకూడ సభ దృష్టికి, ప్రజలదృష్టికి పత్రికల దృష్టికి రాకుండా అంతా ప్రశాంత వాతావరణం కల్పించవలసిన పూర్తి బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదని మరొకసారి మనవిచేస్తున్నాను.

شری امان اللہ خان : جناب اسپیکر صاحب - کل رات سبزی منڈی میں جو واقعات پیش آئے وہ انتہائی افسوس ناک واقعات ہیں - مسلمانوں کے گھر جلائے گئے انکو بے خانمان برباد کردیا گیا - جنرل الکشن کے بعد سے یہ واقعات برابر ہورہے میں ایک منظم طریقہ پر مسلمانوں کو حیران پریشان کیا جارہا ہے - مقامی پولیس اور راج ملا ریڈی صاحب ان پر کنٹرول سے قاصر رہے - جب تک وہ وہاں ہیں ان سے امن قائم کرنے کی امید نہیں ہے کیونکہ وہ گڑسبہ کا علاقہ ہے - راج ملا ریڈی صاحب ان سے مراعات روا رکھتے ہیں کیونکہ انکو وہاں سے ہزاروں کی آمدنی ہے - یہی وجہ ہے کہ وہاں کے فرقہ پرست عناصر کی ہمتیں بڑھی ہوئی ہیں - چنانچہ اپریل میں بھی وہاں ایسے ہی واقعات ہوئے - جب چیف منسٹر صاحب نے اس وقت وہاں کا دورہ کیا میں اور میری پارٹی کے دوسرے ممبر ان کے ساتھ دورے میں موجود تھے - اس وقت ہم نے وزیر داخلہ شری یم یم ہاشم کے سامنے کہا کہ راج ملاریڈی وہ شخص ہے جو وہاں فسادات کروا رہا ہے - لیکن اسکے باوجود وزیر داخلہ انکا ٹرانسفر نہیں کرتے - معلوم نہیں کہ وزیر داخلہ اور ملاریڈی صاحب میں کیا گٹھ جوڑ ہے - رات میں ساڑھے نو بجے سے یہ سلسلہ شروع ہوا اور دس بجے تک منظم پیمانہ پر لوٹ مار شروع ہوگئی میں اورمیری پارٹی کے لیڈر فوراً وہاں پہنچ گئے - فسادات کرنے والوں کا کوئی مذہب نہیں ہوتا - دیکھتے ہی دیکھتے پانچ ہزار فسادی سبزی منڈی کے رہنے والوں پر ٹوٹ پڑے - جب خود آندھراپردیش کے دارالخلافہ شہر حیدرآباد میں ایسے واقعات ہورہے تھے اس وقت وزیر داخلہ اور پولیس کیا کررہی تھی - بعد میں مجھے معلوم ہوا کہ تین بجے دن سے ہی وہاں غیر سماجی عناصر اور فساد کروانے والے سیاسی عناصر ریشہ دوانی میں مصروف ہورہے تھے - لیکن

پولیس نے بر وقت اس کا تدارک نہیں کیا - وزیر داخلہ کو اس واقعہ کے بعد فوراً مستعفی ہو جانا چاہئے تھا - چار مہنے بعد پھر اسی مقام پر ایسے واقعات کا ہونا بڑی ہی افسوس ناک بات ہے سات مہنے کے اندر ہی اندر سبزی منڈی اور بودھن میں تین مرتبہ فسادات ہوچکے ہیں - وزیر داخلہ کو معلوم ہونا چاہئے کہ مسلمانوں کو منظم طریقہ پر برباد کیا جارہا ہے پھر کہا جانا ہے کہ آندھراپردیش کے وزیر داخلہ ایک مسلمان ہیں میں پوچھنا چاہتا ہوں کہ ایک مسلمان وزیر داخلہ کی حیثیت سے کیوں آپ سبزی منڈی نہیں آئے - معلم نہیں کہ آپ آرام فرمارہے تھے یا کس شغل میں مصروف تھے - میں یہ پوچھنا چاہتا ہوں کہ بحیثیت مسلم نمائندے کہ کیا آپ کا یہ فرض نہیں تھا کہ آپ وہاں جاتے جس مقام پر مسلمانوں کے گھر جلائے جارہے تھے وہاں مسلمانوں پر ظلم و ستم ہورہا تھا دو سالہ بچے کو زخمی کردیا گیا اور ایک ضعیف عورت کو بھی زخمی کیا گیا لیکن بحیثیت ایک مسلم نمائندے کے آپ نے کیا کیا - میں چاہتا ہوں کہ سبزی منڈی کے واقعات کی تحقیقات کے لئے ایک کیمیٹی قائم کی جائے - اور چیف منسٹر صاحب خود تحقیقات کریں - اور غنڈے خواہ ہندو ہوں یا مسلمان انکو سزا دیجائے - اگر اسمیں اسٹیٹ کی لا پرواہی اور غفلت ثابت ہو تو ان کو بھی سزا دیجائے - اور اگر وزیر داخلہ نا اہل ثابت ہوئے ہیں تو انکو بھی مستعفی ہو جانا چاہئے

Sri M. M. Hashim:—Sir, at about 9-00 p. m. on 27-8-78 one Sri Syed Hafeez Khan was assaulted by a Pan Shop keeper and four other associates due to a petty quarrel, resulting in a bleeding injury to Sri Hafeez Khan. He was taken to the Tappa Chabutra Police Station from where the Police sent him to the hospital and started a search for the assailants immediately.

Soon after this incident the electricity faild in the area and tension built up between the two groups in the locality. There was pelting of stones, brickbats in the area. The Police intervened and prevented a physical clash between the rival groups. As the Police were trying to hold back the stone pelting group, some of them started setting fire to some houses, shops and hotels. The Commissioner of Police rushed to the spot and the situation in that area was brought under control. He remained in the area throughout the night.

The rival group finding the Police engaged in controlling fire and the riots in the locality, mobilised and started setting fire to the shops on the main road. More reinforcements were rushed and the situation was brought under control by about 11-30 p. m.

In these incidents 18 buildings were set on fire, 16 members of public suffered injuries of whom one old lady Smt. Kulsum Bi was

admitted as an in-patient. On the Police side one Assistant Commissioner of Police, one Head Constable and five Constable suffered injuries of whom the Assistant Commissioner of Police and one Head Constable are admitted as in-patients. The condition of all these in-patients is reported to be out of danger.

The fire services rushed immediately and controlled the spread of fire. The Director of Fire Services personally supervised the operations. The Police have arrested 46 persons of both the groups so far and are making efforts to apprehend the remaining accused.

Patrolling by Police both by foot and vehicles has been arranged in the effected and sensitive areas of the city. The situation is still being watched by the police and whatever best we can do is being done. Further, I seek the help of my friend Mr. Sultan Salauddin Owaisi and Mr. Shiv Lal who is the Member of that Constituency and from my friend Mr. Janardhan who suggested that we can sit and chalk out. because it is a very sensitive thing. I share the views of the members and definitely we want to curb this very seriously.

**Mr. Speaker** :— I think the press has also heard the debate

ఇక్కడ వుండే శాసనసభ్యులు, మంత్రులు, శాసనసభా ప్రతిపక్ష నాయకులు, స్థానిక శాసన సభ్యులు. హోంశాఖా మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను-దీనిని ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా అదుపులోకి తీసుకురావలసి వుంది. దీనిని అదుపులోకి తెచ్చి, యిటువంటివి జరగకుండా చేయడానికి తగిన చర్యలు తీసుకోవడానికి మీరందరూ కలిసి కూర్చుని శాంతియుతంగా, దేశం యొక్క మంచిని మీరు మనసులో పెట్టుకొని, ఉద్రేకాలకు లోనుగాకుండా, పొరపాట్లు ఎవరివలన అయినా జరిగివుండవచ్చు. పొరపాటు చేసినవారిని సరియైన పంథాలో పెట్టుకుంటూ, ప్రభుత్వంతో అంతా సహకరించి, పరిస్థితి యింకా రెచ్చిపోకుండా, మన నగరం యొక్క గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడతారని నేను అనుకుంటున్నాను.

ఈ సందర్భంలో ప్రెస్ వారికి కూడా నేను మనవి చేస్తున్నాను-యిక్కడ ఎంత హీట్ జరిగినప్పటికీ, మీరు కూడా దేశం యొక్క బాగోగులు, మనసులో పెట్టుకొని, దీనికి తగిన విధంగా ప్రాముఖ్యతనిస్తూ, పత్రికలలో యిక్కడ వుండే సుహృద్భావ వాతావరణాన్ని మీరు కూడా గమనించి, ఒకవేళ ఉద్రేకాలు వున్నప్పటికీ, యీ వాతావరణానికి అనుగుణంగా వుండేటట్లుగా దీనిని గురించి ప్రకటించవలసిందిగా నేను మీకు అపీల్ చేస్తున్నాను. మీరు కూడా సావధానంగా ఆలోచించి చేస్తారని ఆశిస్తూ సభను రేపు ఉదయం 8-30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

1-35 p. m. Now the House stands adjourned till 8-30 A.M. to-morrow.

(The House then adjourned to meet again 8-30 a. m. on 29th August, 1978.